
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
కరీంనగర్
20
మంగళవారం 2 జనవరి 2018





హ్యాపీగా.. జాలీగా...

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

16లో

కేక్ కట్ చేస్తున్న కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్

ఎస్‌యూ ప్రొఫెసర్‌పై ‘సోషల్ మీడియా’ ద్వారా దాడి...

- సీపీకి ఫిర్యాదు చేసిన ప్రొఫెసర్ సుజాత

◆ కరీంనగర్ క్రైం 6లో

కాల్వ నీటి కోసం రోడ్డెక్కిన రైతులు

◆ చొప్పదండి 3లో

అభివృద్ధి కోసం ఐక్యంగా ముందుకు రావాలి..

- పోలీస్ కమిషనర్ వీబీ కమలాసన్ రెడ్డి

◆ కరీంనగర్ క్రైం

16లో

రద్దయ్యే జిల్లాలేవి..

- పెద్దపల్లిపై ప్రభుత్వం పునరాలోచన
- సిరిసిల్ల మాత్రం ఎందుకంటున్న పెద్దపల్లి ప్రజలు
- ఉండేవి ఏవి.. పోయేవి ఏవి..
- ప్రజల్లో చర్చ



రాష్ట్ర ప్రభుత్వం కొత్త జిల్లాలను కుదించనుందా.. ప్రస్తుతం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఈ విషయంపైనే చర్చ జరుగుతోంది.. కొత్త జిల్లాలను ఏర్పాటు చేసిన ప్రభుత్వం అందుకు తగ్గ వసతులు, అధికారులను ఏర్పాటు చేయలేకపోయింది.. కేంద్రం నుంచి కూడా ఈ జిల్లాలకు ఆమోదం లభించలేదు.. దీంతో కొన్ని జిల్లాలను రద్దు చేయాలనే నిర్ణయానికి వచ్చినట్లు ప్రచారం జరుగుతోంది. రద్దయ్యే జిల్లాల జాబితాలో పెద్దపల్లి ఉన్నట్లు వార్తలు రావడంతో అక్కడి ప్రజలు, ప్రజాప్రతినిధులు ఆందోళన చెందుతున్నారు. పాత కరీంనగర్ జిల్లా పరిధిలో ఏర్పడిన నాలుగు జిల్లాల్లో పెద్దపల్లి వ్యవసాయపరంగా, పరిశ్రమలకు కేంద్రంగా ఉందని అంటున్నారు.. దీనికి బదులు అతి తక్కువ విస్తీర్ణంతో ఏర్పాటు చేసిన రాజన్న సిరిసిల్లను రద్దు చేస్తే బాగుంటుందని పెద్దపల్లి ప్రజలు సూచిస్తున్నారు. మంత్రి కేటీఆర్ తన జిల్లాను ఎట్టి పరిస్థితుల్లోనూ వదులుకోరని, పెద్దపల్లి రద్దు జాబితాలో ఉందనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి.

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్

7లో

జంక్షన్లకు కొత్తరూపు

- త్వరలో తగ్గనున్న విస్తీర్ణం
- కొత్తగా మరికొన్ని ఏర్పాటు
- ట్రాఫిక్ సిగ్నల్ వ్యవస్థ పునరుద్ధరణ
- డిజైన్లు రూపొందించిన వరంగల్ ‘నిట్’ విద్యార్థులు

◆ కరీంనగర్ టౌన్ 16లో



మందుబాబులపై పోలీసుల కొరడా...

- డ్రంకెన్‌డ్రైవ్‌లో 280 మంది పట్టివేత, 244 బైక్‌లు, 7 కార్లు స్వాధీనం
- ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన మరో 67 బైక్‌లు స్వాధీనం
- వాహనాలు నడిపిన 27 మంది బాలురికి కౌన్సెలింగ్

◆ కరీంనగర్ క్రైం 3లో



డ్రంకెన్‌డ్రైవ్ నిర్వహిస్తున్న పోలీసులు

మొటిమలు పోవాలంటే

బ్యూటీ టిప్స్..

☛ మొటిమలతో ఇబ్బంది పడేవారు గోరు వెచ్చని నీటితో ఉదయం, సాయంత్రం ముఖం శుభ్రం చేసుకోవాలి.

☛ పల్లటి పెరుగు, కొంచెం పసుపు, టేబుల్ స్పూన్ కొబ్బరి నూనె కలిపి మొహానికి రాసుకుని మసాజ్ చేసి కాసేపయ్యాక కడగాలి.

☛ వేప, పుదీన ఆకులు కలిపి మెత్తగా నూరి ఆ మిశ్రమాన్ని మొటిమల మీద రాసి అరగంట తర్వాత చల్లటి నీటితో కడిగితే మొటిమలు రాకుండా కాపాడుతుంది.

- శ్రీవాణి, బ్యూటీషియన్
- జగిత్యాల టౌన్

ఆదర్శం



ఇంటి ఆవరణలో పెంచిన మొక్కల వద్ద జ్యోతిరాణి

వృత్తి బోధన..

ప్రవృత్తి సేవ

హుజూరాబాద్ టౌన్, జనవరి 1: తరగతి గదిలో విద్యార్థులకు విద్యనందిస్తూ మరోవైపు సామాజిక సేవలో తరిస్తోంది హుజూరాబాద్‌కు చెందిన అంగన్‌వాడీ టీచరు కోటోజు జ్యోతిరాణి. పీజీ పూర్తి చేసిన జ్యోతిరాణి అంగన్‌వాడీ టీచర్‌గా హుజూరాబాద్‌లో పనిచేస్తున్నారు. వినాయక మండపాల్లో, దసరా ఉత్సవాలలో, పుట్టిన రోజు వేడుకలలో ఉచితంగా ఆయుర్వేద మొక్కలను పంపిణీ చేస్తోంది. ప్రతి ఇంట్లో తులసీ మొక్క ఉండాలనే లక్ష్యంగా తులసీ మొక్కలను అందిస్తోంది. తన ఇంట్లో ఉన్న కొద్దిపాటి స్థలంలో ఆయుర్వేద మొక్కలైన తిప్పతీగ, కలబంద, ఆడసారం, తులసీ, ఉత్తరేణి, గోరింటా, మునగ, గుంటగలుగర వంటి చెట్లను పెంచుతోంది. ఆసక్తి చూపిన వారికి ఆ మొక్కలను పంపిణీ చేస్తోంది. తెలంగాణకు హరితహారం కార్యక్రమంలో చురుకుగా పాల్గొని మంత్రి ఈటల రాజేందర్‌చే అభినందనలు అందుకుంది. అవసరమైన వారికి ఆయుర్వేద సలహాలను అందజేస్తోంది. వీటితో పాటు సామాజిక చైతన్యం కోసం కవితలు, పాటలు రాస్తోంది. ప్రతి సందర్భంలో మొక్కలు పంపిణీ చేస్తుండంతో జ్యోతిరాణిని హుజూరాబాద్ ప్రాంతంలో మొక్కల రాణీగా పిలుస్తుంటారు.



మంత్రి ఈటల రాజేందర్‌కు మొక్క అందజేస్తున్న జ్యోతిరాణి

● తులసి మొక్క ఉండాలి

- జ్యోతిరాణి, అంగన్‌వాడీ కార్యకర్త, హుజూరాబాద్

ప్రతి ఇంట్లో తులసీ మొక్క ఉండాలి. తులసీ మొక్కతో ఆక్సిజన్ నిరంతరం వస్తుంది. ప్రతి వ్యవసాయదారుడి ఇంట్లో దేశీయ ఆవు ఉండాలి. తద్వారా ప్రకృతి వ్యవసాయం చేయవచ్చు. ముందు తరాల వాళ్లు పురుగుల మందులతో పండిన ఆహారాన్ని తింటే అనారోగ్యం బారిన పడుతారు.

స్ఫూర్తి



కార్లను వాష్ చేస్తాం..

● మహిళల ఆధ్వర్యంలో సర్వీసింగ్ సెంటర్

● కష్టపడితే సాధ్యం కానిది లేదంటూ ముందుకు..

మహిళలు ఇంటి పనికే పరిమితం అన్నది ఒకప్పటి మాట.. నేడు ప్రతి పనిలోనూ మేము సైతం అంటూ ముందుకు వస్తున్నారు.. నేడు కుటుంబ పోషణ కోసం ఉపాధి మార్గాలను అన్వేషిస్తున్నారు. శ్రమిస్తే ఏ పనిలోనైనా ఫలితం ఉంటుందని నిరూపిస్తున్నారు కరీంనగర్ కోతిరాంపూర్‌లోని తార కార్ వాషింగ్ సెంటర్‌లో పనిచేస్తున్న మహిళలు.. - గణేశ్‌నగర్

కరీంనగర్‌కు చెందిన ఆర్ మధు ఆరేళ్ల క్రితం జిల్లా కేంద్రంలోని కోతిరాంపూర్‌లో నలుగురు యువకులతో కార్‌వాషింగ్ సెంటర్ ప్రారంభించాడు. మొదట్లో బాగా చేసిన యువకులు తర్వాత తరచూ సెలవులు పెడుతూ చెప్పకుండా వెళ్లేవారు. పనిచేయడంలో నిర్లక్ష్యం చేసేవాళ్లు.. దీంతో గ్యారేజీ నడిపేందుకు మధు తీవ్ర ఇబ్బందులకు గురయ్యాడు. అనంతరం యువకులతో కాకుండా మహిళలతో సర్వీసింగ్ సెంటర్‌ను నడిపించాలని నిర్ణయించుకొని అవకాశం కల్పించాడు. కార్‌వాషింగ్, పాలిషింగ్ ఇంటీరియల్ కార్‌వాషింగ్ వాచరింగ్ ఎలా చేయాలనేది వారికి నేర్పాడు. అలా ఒకరిద్దరు మహిళతో మొదలుపెట్టిన సర్వీసింగ్ సెంటర్‌లో నేడు 16 మంది మహిళలు ఉపాధి పొందుతున్నారు. అంకిత భావంతో పనిచేస్తూ మగవారికి ఎందులోనూ తక్కువకాదని నిరూపిస్తున్నారు.. చదువుతో పని లేకుండా కృషి, పట్టుదల, ఆత్మవిశ్వాసం ఉంటే ఉంటే రాణించవచ్చని నిరూపిస్తున్నారు.



మహిళా ఉద్యోగులతో కలిసి విజయసంకేతం చూపుతున్న మధుచందన్‌రాజ్



● ఎనిమిది సంవత్సరాలుగా పని చేస్తున్నా...

- మంగ పద్మ, కార్ వాష్ సెంటర్‌లో ఎంప్లాయి

ఒకే చోట ఎనిమిది సంవత్సరాలుగా పని చేస్తున్నాను. దానికి కారణం తారా కార్ వాష్ సెంటర్ యజమాన్యం చూపిస్తున్న ఆదరణ.. పని చేయాలన్న ఉత్సాహం ఉంటుంది.

● మహిళలు అంకితభావంతో పనిచేస్తారు..

- ఆర్ మధుచందన్‌రాజు, సర్వీసింగ్ సెంటర్ యజమాని



మహిళల్లో సహనం ఎక్కువగా ఉంటుంది. కుటుంబాన్ని ఎలా చక్కదిద్దుతారో పనులు చేయడంలోనూ అదే ఓపికను ప్రదర్శిస్తారు. వారిలో పట్టుదలనే నా కారు వాష్ సెంటర్‌ను నడిపిస్తున్నాయి. 16 మందికి పైగా ఉపాధి పొందుతున్నారు. ఒక్కరికి 5 వేల నుంచి వేతనాలు అందిస్తున్నాను. .

● రోజంతా సరదాగా గడుస్తుంది..

- కె పావని, సర్వీసింగ్ సెంటర్ సూపర్‌వైజర్



కుటుంబ భారం ఒక్కరి మీదనే పడకుండా భార్యభర్తలు చేరోపని చేసుకుంటే బాగుంటుంది. ఇక్కడ పనిలో నిమగ్నమైతే రోజంతా సరదాగా గడిచిపోతుంది.

● వంటింటికే పరిమితం కాకూడదు..

- పుష్పమ్మ, సర్వీసింగ్ సెంటర్‌లో ఎంప్లాయి



వయస్సుతో సంబంధం లేకుండా నాలుగా సంవత్సరాలుగా అమ్మలా ఆదరించి పని కల్పించింది తారా కార్ వాషింగ్ సెంటర్.. 16 మందికి శిక్షణనిచ్చి ఉపాధి మార్గం చూపించారు. ఆప్యాయంగా పని చేసుకుంటున్నాం. మహిళలు వంటింటికే పరి మితం కాకూడదు.

● కుటుంబం గడుస్తుంది

- లక్ష్మి, హుస్నాబాద్, జనగాం ఎంప్లాయి



చుట్టు పక్కల మండలాల్లో ఉన్న మహిళలను సైతం సంస్థ ఆదరిస్తుంది. చేతినిండా పని కల్పిస్తూ ఉపాధి మార్గాన్ని చూపిస్తుంది. తారాకార్ వాష్ సెంటర్‌లో పని చేయడంతో కటుంబం గడుస్తోంది.



జగిత్యాలలో మహిళా హెల్ప్ డెస్క్‌ను ప్రారంభిస్తున్న ఎస్పీ(ఫైల్)

ఆకతాయిల ఛీ పనులకు

షీ జవాబు

జగిత్యాల టౌన్, జనవరి 1: బస్టాండ్‌లు, సినిమా థియేటర్లు, షాపింగ్ సెంటర్లు, కళాశాలలు, ప్రధాన కూడళ్లు.. ఇలా ఎక్కడ పడితే అక్కడ అమ్మాయిల వెంట పడి వేధించే ఆకతాయిలు. వీరి బారిన పడిన అమ్మాయిలు, మహిళలు ఎన్నో ఇబ్బం దులకు గురవుతున్న సందర్భాలు ఉన్నాయి. చాలా మంది అమ్మాయిల వేధింపుల గురించి తల్లి దండ్రులకు, గురువులకు చెప్పుకోలేక తమలో తామే మదనపడుతుంటారు. పోకిరీల ఆగడాలకు కల్లెం వేయడానికి రాష్ట్ర ప్రభుత్వం షీ టీంలను తీసుకువచ్చింది. షీ టీంలు వచ్చిన తర్వాత అమ్మాయిల్లో భద్రత పెరిగింది. జనావాస ప్రాంతాల్లో మఫ్టీలో ఉంటూ ఆకతాయిల ఆట లు కట్టిస్తున్నారు. జగిత్యాల జిల్లాలో షీటీంల ఆధ్వర్యంలో ఇప్పటివరకు 700లకు పైగా కేసులు నమోదు చేశారు. 60 మందిని రిమాండ్‌కు పంపగా, ఇద్దరికి శిక్ష పడింది. మిగతావారి ని ఎస్సై, సీఐ, ఎస్పీ స్థాయిలో కౌన్సెలింగ్ ఇచ్చి తల్లిదండ్రులకు వివరించేలా చర్యలు చేపట్టారు. జగిత్యాల జిల్లా ఎస్పీ అనంత శర్మ ఆధ్వర్యంలో మహిళల కోసం హెల్ప్ డెస్క్‌ను ప్రారంభించారు.

● జగిత్యాల జిల్లాలో షీ టీమ్‌కు కేరాఫ్‌గా మహిళా కానిస్టేబుల్ సరస్వతి మారింది. మఫ్టీలో విధులు నిర్వహిస్తూ పోకిరీల ఆటలు కటిస్తూ ఉన్నతాధికారుల మన్ననలు పొందుతోంది.

● షీ టీంలో పని చేయడం అదృష్టం

- సరస్వతి, మహిళా కానిస్టేబుల్, జగిత్యాల టౌన్ పోలీస్ స్టేషన్



షీ టీంలో పని చేయడం అదృష్టంగా భావిస్తున్నాను. మహిళలకు, విద్యార్థినులకు, బాలికలకు రక్షణ కల్పిస్తున్నాను. వారి వెంట పడే పోకిరీలకు బుద్ధి చెబుతూ విధులు నిర్వహిస్తున్నాను.

మందుబాబులపై పోలీసుల కొరడా

డ్రంకెన్‌డ్రైవ్‌లో 280 మంది పట్టివేత, 244 బైక్‌లు, 7 కార్లు స్వాధీనం

కరీంనగర్ క్రైం, జనవరి 1 : నూతన సంవత్సర వేడుకల సందర్భంగా మందుబాబులపై పోలీసులు కొరడాగులిపించారు. గతంలో జరిగిన ఘటనలు దృష్టిలో ఉంచుకుని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్టమైన బందోబస్తు చర్యలు చేపట్టారు. వారంరోజుల నుంచే నూ తన సంవత్సర వేడుకల సందర్భంగా శృతిమించిన వారిపై చర్యలు తీసుకుంటామని, డిజేలపై నిషేధం విధిస్తూ సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేశారు. విద్యాసంస్థలు, వసతిగృహాలు, ఫంక్షన్‌హాళ్లు నిర్వాహకులకు నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని నోటీసులు జారీ చేశారు. దీంతో ఆదివారం రాత్రి డిజేల గోల లేనప్పటికీ ఎక్కడికక్కడ యువకులు, ప్రజలు ఇళ్లల్లోనే విందులు చేసుకున్నారు. మద్యం అమ్మకాలు అర్ధరాత్రి వరకు కొనసాయి. కరీంనగర్ పోలీసు కమిషనరేట్ వ్యాప్తంగా పోలీసులు బృందాలుగా విడిపోయి రాత్రి 9 గంటల నుంచే డ్రంకెన్‌డ్రైవ్ తనిఖీలు, పెట్రోలింగ్ నిర్వహించారు. కమిషనరేట్ వ్యాప్తంగా నిర్వహించిన డ్రంకెన్‌డ్రైవ్ తనిఖీలలో 280 మంది వాహనదారులు పట్టుబడ్డారు. ఆదివారం రాత్రి 10 గంటల నుంచి సోమవారం ఉదయం 5 గంటల వరకు పోలీసులు బ్రీత్‌ఎనలైజర్ పరికరాలతో వాహనదారులను తనిఖీ చేయగా మోతాదుకు మించి అధికంగా మద్యం సేవించిన 280 మంది పట్టుబడ్డారు. తనిఖీలలో 273 ద్విచక్ర వాహనాలు, ఏడు కార్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన 280 మందిని మంగళవారం కోర్టులో హాజరుపరచనున్నారు. సైలెన్సర్లు లేకుండా శబ్ధకాలశ్యానికి పాల్పడిన, అతివేగం గా వాహనాలు నడిపిన, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన 67 ద్వియక్రవాహనాలను పోలీసులు పట్టుకున్నారు. ఇందులో లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపినవారు, బాలురు 27 మందికి వారి తల్లిదండ్రుల సమక్షంలో పోలీసులు సోమవారం కౌన్సెలింగ్ నిర్వహించారు. కమిషనరేట్ వ్యాప్తంగా ఇప్పటికే పోలీసులు ఏర్పాటు చేసిన 1605 సిసి కెమెరాలతో పాటు ఆదివారం మరో 100 సీసీకెమెరాలు, మరో 50 వీడియో బృందాలను బందోబస్తుకు ఉపయోగించారు.


తనిఖీ నిర్వహిస్తున్న గన్నేరువరం ఎస్ఐ వంశీకృష్ణ

మొత్తానికి నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా శాంతియుతంగా ముగియటంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు. పోలీసుల అంక్షలతో మందుబాబులు కొందరు నిరుత్సాహానికి గురైనప్పటికీ నగర ప్రజలు, తల్లిదండ్రులు పోలీసుల అంక్షలను స్వాగతిస్తూ అధికారులకు ఫోన్ చేసి అభినందించారు.

మలిదశ పోరాటాలకు రజకులు సిద్ధం కావాలి

కరీంనగర్ టౌన్, జనవరి 1: చాకిరేవు చైతన్య యాత్రను విజయవంతం చేయడం ద్వారా మలిదశ పోరాటాలకు రజకులు సిద్ధం కావాలని రజక సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పూసాల సంపత్, వనపర్తి శంకర్‌లు పిలుపునిచ్చారు. విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో రజకులు ఎదుర్కొంటున్న సమస్యలపై జీవన స్థితిగతులపై ఎస్సీ జాబితాలో చేర్చే అంశంపై అవగాహన కల్పిస్తామని అన్నారు. ముఖ్యమంత్రి వీరి స్థితిగతులపై ఎస్సీ జాబితాలో చేర్చే రాజ్యాంగ పరమైన అంశాలపైన 5వ తేదీన లేఖ కూడా రాయడం జరిగిందని, దీనిపై ఇప్పటి వరకు స్పందన లేదని, చదువుకోలేని చాకిరేవు వృత్తి మహిళలకు, దేశంలో 18 రాష్ట్రాల్లో, 3 కేంద్ర పాలిత ప్రాంతాల్లో రజకులు ఎస్సీ జాబితాలో కొనసాగుతున్నారని, 10 రాష్ట్రాలలో బీసీలుగా ఉన్నారని, దేశంలో ఒకే ఒక వృత్తి ఒకే సామాజిక ప్రతిపత్తి కలిగిన రజకులను రెండు రకాలుగా చూడడం సరియైంది కాదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి నివేదిక పంపించాలని కోరారు. సమావేశంలో సంఘం ప్రతినిధులు సట్టు కరుణాకర్, నగునూరి ఎల్లయ్య, బిజిగిరి నవీణ్, కంచర్ల శ్రీనివాస్, నిమ్మల రవీందర్, పాల్గొన్నారు.

మార్చిలో జాతీయ షార్ట్, డాక్యుమెంటరీ ఫెస్టివల్



కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్సీ నారదాసు

కరీంనగర్ కల్చరల్, జనవరి 1: జిల్లాలో మార్చిలో జాతీయ షార్ట్, డాక్యుమెంటరీ ఫిలిం ఫెస్టివల్ నిర్వహించాలని కరీంనగర్ ఫిలిం సొసైటీ కార్యవర్గం నిర్ణయించింది. సోమవారం గౌరవ సలహాదారు, ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మన్‌రావు అధ్యక్షతన జరిగిన కార్యవర్గ సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో ఔత్సాహిక కళాకారులు రూపొందిస్తున్న షార్ట్ డాక్యుమెంటరీల ప్రదర్శన కోసం కఫిసో ఆధ్వర్యంలో చిన్ని తెర పేరుతో అందరికి అవకాశం కల్పించాలన్నారు. ప్రతి రెండవ, నాల్గవ, శనివారం ఫిలింభవన్‌లో చిన్ని తెర పేరుతో ప్రదర్శనలు నిర్వహిస్తామన్నారు. యువత తాము తీసిన చిత్రాలను కఫిసోకు పంపాలన్నారు.

నూతన సంవత్సర వేడుకలు...

కఫిసో ఆధ్వర్యంలో సోమవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మన్‌రావు కేక్ కట్ చేసి అందరికి పంచారు. ఈ కార్యక్రమంలో సంస్థ సలహాదారులు ఎన్ శ్రీనివాస్, వారాల ఆనంద్, అధ్యక్ష, కార్యదర్శులు వరాల మహేశ్, పొన్నం రవిచంద్ర, కోశాదికారి వెంకటేశం, సభ్యులు పాల్గొన్నారు.

కాలువ నీటి కోసం రోడ్డెక్కిన రైతులు

చొప్పదండి, జనవరి1: శ్రీరాంసాగర్ నీటిని నిలిపివేసినందుకు నిరసగా చొపదండిలోని డి-87 కాలువ దగ్గర రైతులు రోడ్డెక్కి నిరసన చేపట్టారు. కాలువ నీటిని వదిలిపెట్టిన నాలుగు రోజులకే నిలిపివేయడం పట్ల నిరసన వ్యక్తం చేస్తూ రాయపట్నం రహదారిపై రాస్తారోకో చేశారు. నీరు విడుదల కాగానే తాము పొలాలను దున్ని నాటుకు సిద్ధం చేసుకున్నామని, దుక్కులు దున్ని మొక్కజొన్న పెట్టడానికి సిద్ధ పడగా నీటి సరఫరా నిలిచిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. వారబంది పద్ధతిలో నీటిని విడుదల చేస్తామని అధికారులు చెప్పారని, 8 రోజులు ఆన్, 7 రోజులు ఆఫ్ పద్ధతిలో నీటిని విడుదల చేస్తామనిప్రకటించారని, ఇప్పుడు నాలుగు రోజులకే నీటిని నిలిపివేయడం ఏమిటని రైతులు ప్రశ్నించారు. ప్రాజెక్టులో పంటలు సరిపడా నీరు ఉన్నప్పటికి నీటిని నిలిపివేయడం తగదన్నారు. మొదట్లోనే ఈ పరిస్థితి ఉంటే పంటల చివరల ఇంకా ఎలాగా ఉంటుందన్నారు. రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు బీజేపీ నాయకులు మద్ధతు పలకగా, రాస్తారోకోతో వాహనాలు భారీగా నిలిచిపోగా సమాచారం అందుకున్న ఎస్ఐ చంద్రశేఖర్ ఘటన స్థలానికి చేరుకొని రైతులతో మాట్లాడి సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకుపోనున్నట్లు ఆయన తెలుపగా రైతులు శాంతించి రాస్తారోకోను విరమించారు. కార్యక్రమంలో డీ-87 కాలువ పరిధిలోని కొలిమికుంట, చాకుంట, వెదురుగట్ట, చొప్పదండి గ్రామాలకు చెందిన రైతులతో పాటు బీజేపీ నాయకులు చేపూరి సత్యనారాయణ, చీకటి తిరుపతి, కాంగ్రెస్ నాయకులు పురం రాజేశం, నిజానపురం చందుతోపాటు రాజన్నల తిరుపతి, సిరిపురం శ్రీనివాస్, ముద్దం తిరుపతి, తాళ్లపల్లి శ్రీనివాస్, మావురం రాములు, గుర్రం రమేశ్, కచ్చు ప్రశాంత్, బొడిగె శేఖర్, రైతులు పాల్గొన్నారు.


చొప్పదండిలో రాస్తారోకో చేస్తున్న రైతులు

డీజీపీ వీడియో కాన్ఫరెన్స్


చెక్‌లను సీపీకి అందజేస్తున్న దాతలు

కరీంనగర్ క్రైం, జనవరి 1 : తెలంగాణ పోలీస్ యాప్ ప్రారభోత్సవం సందర్భంగా రాష్ట్ర డీజీపీ ఎం మహేందర్‌రెడ్డి సోమవారం పోలీస్ కమిషనర్లు, వివిధ జిల్లాల ఎస్పీలు, పలువురు పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. తెలంగాణ పోలీసు యాప్ వినియోగించే విధానంపై పలు సూచనలు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని స్థాయిలకు చెందిన పోలీసు అధికారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కరంనగర్ రేంజ్ డీఐజీ ప్రమోద్‌కుమార్, పోలీస్ కమిషనర్ విబి కమలాసన్‌రెడ్డి, అడిషనల్ డీసీపీలు ఎస్ శ్రీనివాస్, పి సంజీవ్‌కుమార్, ఏసీపీలు పి వెంకటరమణ, టి ఉషారాణి, శ్రీనివాస్, ఇన్స్‌పెక్టర్లు విజయ్‌కుమార్, సంతోష్‌కుమార్, ఆర్ ఐలు జానీమియా, చంద్రశేఖర్, ఐటి కోర్ టీం ఇన్‌చార్జి ఖురేషి, పీడీ సెల్ ఇన్‌చార్జి పండరి, పాల్గొన్నారు.

సీసీ కెమెరాలకు విరాళం

నేను సైత కార్యక్రమంలో భాగంగా సీసీ కెమెరాల ఏర్పాటు కోసం సోమవారం దాతలు పోలీసు కమిషనర్‌కు చెక్కులను అందజేశారు. శివ థియేటర్ యజమానులు తొవిటి శంకరయ్య, చైతన్య 75 వేల రూపాయలు, కెఎంఆర్ బేకరి యజమాని కృష్ణమోహన్‌రావు 30 వేల రూపాయల చెక్కులను అందజేశారు.

HIGH COURT OF JUDICATURE AT HYDERABAD FOR THE STATE OF TELANGANA AND THE STATE OF ANDHRA PRADESH

SAMP. No. 3020 of 2017
in
SA. No. 755 of 2012

Between :
1. Smt. Bethi Mallamma and another — Appellants

And

1. H. Mohan Reddy, Died(L.R.s) and others Respondents (Respondents in -do-)

To

6. Jangapalli Shankaraiah S/o. Anjaiah, R/o. Arepalli Village, Karimnagar District. (RESPONDENT No.6)
7. Bhagyanagaram Venkat Durgaiah S/o. Dharmaiah, R/o. Manakondur Village and Mandal, Karimnagar District. (RESPONDENT NO.7)

Please take notice respondent No.6 and 7 that the appellants herein has filed the above second Appeal No. 755/2012 against you and 5 others. The Hon'ble High Court was pleased to permitted the appellants in SAMP No. 3020/2017 on 22.12.2017 to take out notices on the respondents No. 6 and 7 through paper publication in Andhra Jyothi Daily news paper, District edition of Karimnagar and the appeal stands posted to 30-01-2018 at 10.30 A.M. for your appearance and in case of your default to appear in person or through your counsel, the same will be heard and determined in your absence.

(BY ORDER OF THE HON'BLE HIGH COURT AT HYDERABAD FOR THE STATE OF TELANGANA AND THE STATE OF ANDHRA PRADESH)

Sd/- **M/s PONNAM ASHOK GOUD**
G. MADHUSUDHAN REDDY
ADVOCATES
Flat No. 404, Balaji Residency,
Gokulnagar, Tarnaka, Secundrabad.

మంత్రికి ప్రసాదం అందజేత

కరీంనగర్ కల్చరల్, జనవరి 1: నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం బైపాస్ రోడ్డు వద్ద రాష్ట్ర ఆర్థిక పౌర సరఫరాల శాఖ మంత్రి ఈటల రాజేందర్‌ను స్థానిక నాయకులు కలిశారు. ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు, టీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి రూప్ సింగ్, గిద్దెపెరుమాళ్ల ఆలయ చైర్మన్ కలర్ సత్తన్నలు గిద్దెన్న ఆలయ ప్రసాదాన్ని అందించి శుభాకాంక్షలు తెలిపారు.


మంత్రికి ప్రసాదం ఇస్తున్న నాయకులు

సమస్యల వలయంలో హనుమాన్ నగర్

- బురదమయమవుతున్న రోడ్లు
- పందులు, దోమలతో కాలనీలో నరకయాతన
- పట్టించుకో ని అధికారులు
- ఇబ్బందుల్లో స్థానికులు


కాలనీలో పందుల స్వైరవిహారం
రోడ్డు మీద ప్రమాదకరంగా ఉన్న చాంబర్లు

గణేశ్‌నగర్, జనవరి 1: నగరంలోని హనుమాన్ నగర్ సమస్యలతో సతమతమవుతోంది.. నిరంతరం రోడ్ల మీద మురికి నీరు ప్రవహిస్తూనే ఉంటుంది. దీంతో నడవడం నరకంగా మారుతుందని హనుమాన్ నగర్ కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలనీలో మట్టిరోడ్లు కావడంతో మురికి నీరు చేరి చిత్తడిగా మారుతోందని వాపోతున్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీల కోసం ఏర్పాటు చేసిన చాంబర్లు రోడ్ల మీద ప్రమాదకరంగా ఉన్నాయి. రాత్రి సమయాల్లో చాంబర్లకు తగిలి ప్రమాదాలకు గురవుతున్నామంటున్నారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తే వినతి పత్రాలు చెత్త బుట్టదాఖలు చేస్తున్నారు తప్పా పట్టించుకోవడం లేదంటున్నారు. కాలనీలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు లేకపోవడంతో మురికినీరు రోడ్లపై ప్రవహిస్తోంది. బురద నీటిలో పందులు స్వైరవిహారం చేస్తున్నాయి. నీరు నిల్వ ఉండడంతో దోమల బెడద తీవ్రమైందని ఆవేదన చెందుతున్నారు. జిల్లా అధికారులు కాలనీల సమస్యలు దృష్టిలో ఉంచుకొని సీసీ రోడ్లు వేయించాలని వేడుకుంటున్నారు. కాలనీలో నెలకొన్న సమస్యలు, పందులు, దోమల నివారణకు చర్యలు చేపట్టాలని కాలనీవాసులు కోరుతున్నారు.


నడిరోడ్డులో బురదకుంట

● సీసీ రోడ్లు వేయించాలి..

- డి రవి, స్థానికుడు



హనుమాన్ నగర్‌లోని రోడ్లు అధ్వానంగా మారాయి. రోడ్ల మీద మురికి నీరు చేరడంతో పాదచారులు నడిచేందుకు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు వెంటనే కాలనీలో సమస్యలను పరిష్కరించి సీసీ రోడ్లు వేయించాలి.. పందుల , దోమల నివారణకు చర్యలు తీసుకొని సమస్యలు పరిష్కరించాలి.

● పందుల, దోమల నివారించాలి

- కమలచారి, స్థానికుడు



డ్రైనేజీలు లేకపోవడంతో మురికినీరు నిలిచిపోయి దోమలు అధికంగా వస్తున్నాయి. కాలనీలో పందులు అధికంగా ఉన్నాయి. వీటి వల్ల దోమలు బెడద తీవ్రమైంది. అధికారులు కాలనీలో మురికి కాలువలు, సీసీ రోడ్లు నిర్మించాలి.. కాలనీలో నెలకొన్న సమస్సలను వెంటనే పరిష్కరించాలి.

అమరులకు దళిత సంఘాల నివాళి

సుభాష్‌నగర్, జనవరి 1: మహారాష్ట్రలోని భీమ్‌గోరెగావ్ వద్ద 1818లో పీష్వాలు మెహర్‌లకు జరిగిన యుద్ధంలో అమరులైన వారికి సోమవారం దళిత సంఘాల నాయకులు నివాళులర్పించారు. స్థానిక కోర్టు చౌరస్తాలోగల అంబేద్కర్‌విగ్రహం వద్ద నిర్వహించిన ఈ కార్యక్రమంలో అమరుల స్థూపాన్ని ఏర్పాటు చేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ శివనాక్ అనే నాయకుని సారథ్యంలో 500 మంది మహర్ సైనికులు, 250 మంది అశ్వకదళం, 24 గన్నర్లతో కూడిన బెటాలియన్ పీష్వా సైన్యంతో యుద్ధం చేయడానికి సుమారు 150 కిలోమీటర్ల దూరం ప్రయాణించారని తెలిపారు. యుద్ధంలో అమరులైన వారికోసం 1821లో కోరెగావ్ గ్రామంలో యుద్ధం జరిగిన చోట స్థూపాన్ని ఏర్పాటు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు మేడి అంజయ్య, రాష్ట్ర అధ్యక్షుడు నల్లల కనకరాజు, మెండి చంద్రశేఖర్, గంట శ్రీనివాస్, మేడి రాజవీరు, జానపట్ల స్వామి, మేడి మహేశ్, బొగ్గుల మల్లేశం, అంబటి నర్సింగరావు, గోపాల భూషన్‌రావు, గంటల మహేందర్, బోలుమాల సదానందం, గంటల రేణుక, బండ అనిత, ఆశ విజయ, శీలం పుష్పలత, ఎన్నమల్ల మంజుల, మాల మాలతి, జక్కనపల్లి గణేశ్ పాల్గొన్నారు.


నివాళులర్పిస్తున్న దళిత నాయకులు

● తెలంగాణ మాల సంఘం ఆధ్వర్యంలో..

నగరంలోని అంబేద్కర్ భవన్‌లో తెలంగాణ మాల సంఘం ఆధ్వర్యంలో మహర్ అమరులకు నివాళులర్పించారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షుడు మాదవి శ్రీనివాస్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు దమెర సత్యం, దండి రవీందర్, మద్దెల రాజేందర్, జవ్వాజి మధు, శాతల్ల కృష్ణయ్య, కిషన్ నాయక్, సత్యనారాయణ, కిషన్, నల్లాల ప్రేమ్ కుమార్, గజ్జెల రవీందర్, తిరుపతి పాల్గొన్నారు.

బీఎస్ఎన్ఎల్ ఆఫర్ ప్లాన్-429

టవర్‌సర్కిల్,జనవరి1: దేశీయ టెలికాం దిగ్గజం భారత్ సంచార్ నిగమ్ లిమిటేడ్(బిఎస్ఎన్ఎల్) ప్రీపెయిడ్ మొబైల్ సర్వీస్‌ల్లో ప్రమోషనల్ ఆఫర్ కింద ప్లాన్-429 ను 84 రోజుల వరకు అపరిమిత వాయిస్, రోజుకు 1 జిబీ డేటాతో ప్రారంభించిందని జీఎం సుధాకర రావు ఒక ప్రకటనలో తెలిపారు. రోజుకు 1 జీబీ డేటాను పొందవచ్చునన్నారు.

ఉచిత సిమ్ ఆఫర్ మెగా మేళాలు..

కరీంనగర్ బిఎస్ఎన్ఎల్ వారు కొత్త మొబైల్ కనెక్షన్ వినియోగదారులకు మంగళవారం నుంచి శనివారం వరకు జిల్లాలో 50 చోట్ల నిర్వహించే మెగా మేళాలలో ఉచిత సిమ్ ఆఫర్ కింద సిమ్ కార్డలను ఉచితంగా ఆందజేస్తారని పేర్కోన్నారు. ప్రతి ఉచిత సిమ్ కార్డుతో 350 ఎంబీ డేటాను ఉచితంగా పొందవచ్చునని, వినియోగదారులందరూ ఉచిత ఆఫర్‌ను వినియోగించుకోగలరని కోరారు.

అనాథ వృద్ధులకు అన్నదానం

కరీంనగర్ కల్చరల్, జనవరి 1: నగరంలోని వీరబ్రహ్మేంద్ర అనాథ వృద్ధుల శరణాలయంలో తెలంగాణ బీసీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం నాగరాజు ప్రసాద్ మాట్లాడుతూ ఈ ఆశ్రమానికి ప్రభుత్వం పక్కా గృహం నిర్మించి ఇవ్వాలని కోరారు. బీసీ ఫౌండేషన్ సహాయ సహకారాలు ఆశ్రమానికి ఉంటాయన్నారు. కార్యక్రమంలో ఫౌండేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ర్యాకం శంకర్, ఉపాధ్యక్షులు బాయి నరేందర్, కార్యదర్శి బెక్కంటి మల్లయ్య, నాయకులు పి వెంకటేశ్, భూపతి పాల్గొన్నారు.

‘అనాథలకు అండగా శివశక్తి వేవింగ్ హ్యాండ్స్’

కరీంనగర్ కల్చరల్, జనవరి 1: అనాథ వృద్ధులు, పిల్లలకు అండగా ఉండేందుకు శివశక్తి వేవింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్‌ను ఏర్పాటు చేసినట్లు అధ్యక్షుడు పొన్నం శివసాయి గౌడ్ తెలిపారు. సంస్థ ఆవిర్భావం సందర్భంగా సోమవారం హౌసింగ్‌బోర్డు కాలనీలోని వీరబ్రహ్మేంద్ర వృద్ధాశ్రమంలో స్వీట్లు పంపిణీ చేసి అన్నదానం చేశారు. తమ ఫౌండేషన్ దృష్టికి వచ్చిన అనాథ పిల్లలు, వృద్ధులను ఆదుకునేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. ఎందరో అభాగ్యుల కోసం సేవ చేసేందుకు ఈ ఫౌండేషన్‌ను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు మాసం క్రాంతికిరణ్, కార్యదరిశ హరీష్‌రావు, రాకేష్‌రెడ్డి, సూర్యతేజ, మనీష, వైష్ణవి, చరిష్మా, సుస్మిత, సౌమ్య, సాత్విక్, సుప్రీత్, ప్రవీణ్, సాయికుమార్, సాయి, కల్పన, తదితరులు పాల్గొన్నారు.


అన్నదానం చేస్తున్న సంస్థ సభ్యులు

వార్తలు



వ్యవసాయాధికారుల సంఘం డైరీని ఆవిష్కరించిన కలెక్టర్

కరీంనగర్ టౌన్, జనవరి 1: తెలంగాణ వ్యవసాయ అధికారుల సంఘం జిల్లాశాఖ రూపొందించిన 2018 డైరీ, క్యాలెండర్‌ను కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్ సోమవారం ఆవిష్కరించారు. జిల్లా వ్యవసాయాధికారుల సంఘం ప్రతినిధులు ఉదయం కలెక్టర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అగ్రికల్చర్ అసోసియేషన్ చైర్మన్ పేరం కొమురయ్య, అసోసియేట్ అధ్యక్షుడు జక్కుల కాంతారావు, కరీంనగర్ యూనిట్ అధ్యక్షుడు చింతల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మామిడి కృష్ణ పాల్గొన్నారు.

‘టీపీఎస్‌హెచ్ఎం’ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

కరీంనగర్ టౌన్, జనవరి 1: తెలంగాణ ప్రైమరీ స్కూల్ హెడ్‌మాస్టర్స్ అసోసియేషన్ (టీపీఎస్‌హెచ్ఎంఎ) రాష్ట్రశాఖ రూపొందించిన 2018 డైరీ, క్యాలెండర్‌ను సోమవారం ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు చేతులు మీదుగా ఆవిష్కరించారు. స్థానిక జిల్లా సంఘం కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు కర్ర శ్యాంసుందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కొండ్ల సుభాష్, ఉపాధ్యక్షులు దామెర మల్లయ్య, సిహెచ్ . రమేశ్ రెడ్డి, రత్నాకర్ రెడ్డి, ప్రతినిధులు దేవేందర్‌రెడ్డి, మోహన్ రెడ్డి, ఎం.వెంకటేశ్వర్‌రావు, ఎ.శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యావ్యవస్థను బలోపేతం చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు.

సీఎంకు కృతజ్ఞతలు తెలిపిన విద్యుత్ కార్మిక సంఘం

గణేశ్‌నగర్, జనవరి 1: వ్యవసాయానికి 24 గంటల విద్యుత్‌ను రాష్ట్ర వ్యాప్తంగా కొత్త సంవత్సర కానుకను అందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌కు తెలంగాణ విద్యుత్ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోడూరి ప్రకాశ్ సోమవారం కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన నూతన సంవత్సరంద సందర్భంగా విద్యుత్ సంస్థలో పని చేస్తున్న వాచ్‌మన్ నుంచి సీఈ వరకు ఒక ఇంక్రిమెంట్ ప్రకటించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ మునిందర్, ఎస్ మోహన్‌రెడ్డి, బి శ్రీనివాస్, ఎస్ రాజలింగం, ఎస్‌కె మీర్జాన్, ఎస్ లక్ష్మినారాయణ, జి సంతోష్‌కుమార్, కె తిరుపతి, బి మారుతి, జి సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన వీణవంక తహసీల్దార్ రవీందర్




కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న తహసీల్దార్

వీణవంక, జనవరి 1: జిల్లా కేంద్రంలో సోమవారం వీణవంక మండల తహసీల్దార్ తూము రవీందర్ జిల్లా కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

24గంటల కరెంట్‌పై రైతుల హర్షం

● డివిజన్‌లో 55,600 వ్యవసాయ కనెక్షన్లు ● ఆటోమెటిక్ స్టాటర్లను తొలగిస్తున్న అధికారులు

హుజూరాబాద్, జనవరి 1: వ్యవసాయ రంగానికి 24గంటల కరెంట్ సరఫరాపై సర్వత్రా రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే జిల్లాలో ట్రయల్ రన్ చేశారు. 1నుంచి నిరంతరం వ్యవసాయానికి కరెంట్‌ను ఇస్తున్నారు. దీంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గతంలో కరెంట్ కొరత ఉండడంతో వ్యవసాయ రంగానికి పగటి పుట నాలుగు గంటలు, రాత్రి వేళల్లో మరో మూడు గంటలు ఇచ్చేవారు. దీంతో రైతులు నానా ఇబ్బందులు పడేవారు. కొంత మంది రైతులు రాత్రి వేళల్లో వ్యవసాయ బావి వద్దకు వెళ్లి అందులో పడి చనిపోయారు. మరి కొంత మంది కరెంట్ షాక్‌తో చనిపోగా, కొంత మంది రైతులపై ఎలుగుబంట్లు దాడి చేసిన సంఘటనలు ఉన్నాయి. దీనిని దృష్టిలో పెట్టుకొని తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ రంగానికి 24గంటల కరెంట్ సరఫరా చేస్తుండడంతో ఎస్సారెస్పీ ఆయకట్టు రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఎప్పుడైనా వెళ్లి నీళ్లు పెట్టవచ్చనే భావన రైతుల్లో కలిగింది. ఇప్పటికే హుజూరాబాద్ డివిజన్‌లో రైతులు 24గంటల కరెంట్ ఇవ్వడంపై సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్నారు. హుజూరాబాద్ డివిజన్‌లో 43 33/11కేవీ సబ్‌స్టేషన్లు ఉండగా 11,963 ట్రాన్స్‌ఫార్మర్లు ఉన్నాయి. ఇందులో 55,600 వ్యవసాయ కనెక్షన్లు ఉన్నాయి. ఆటోమెటిక్ స్టార్టర్లను ట్రాన్స్‌కో అధికారులు తొలగిస్తున్నారు. ఇప్పటికే కేసీ క్యాంపులో 220/132కేవీ సబ్‌స్టేషన్‌ను నిర్మాణం పూర్తయింది. త్వరలో సబ్‌స్టేషన్‌ను ప్రారంభించనున్నారు.



పొలానికి నీళ్లు పోస్తున్న మోటార్‌పంపు

● రైతుల కష్టాలు తీరినట్లే

- పత్తి రాజిరెడ్డి, రైతు, వెంకట్రావ్‌పల్లె



గతంలో వ్యవసాయానికి షరతులతో కూడిన కరెంట్‌ను సరఫరా చేయడంతో ఇబ్బందులు పడ్డాం. వ్యవసాయ రంగానికి 24గంటల కరెంట్ ఇవ్వడంతో రైతుల కష్టాలు తీరినట్లే.

● రైతాంగానికి సంతోషం

- వంగల లింగారెడ్డి, రైతు, సిర్సపల్లి



వ్యవసాయ రంగానికి 24గంటల కరెంట్ ఇవ్వడం రైతాంగానికి సంతోషంగా ఉంది. ప్రతి ఏడాది 24గంటల కరెంట్‌తో రెండు పంటలు పండించుకోవచ్చు. గతంలో టైం ప్రకారం వెళ్లేవాళ్లం.

● ఆటోమేటిక్ స్టార్టర్లు తొలగించాలి..

- తిరుపతి, ట్రాన్స్‌కో డీఈ, హుజూరాబాద్



ఇప్పటికే ఆయా సబ్‌స్టేషన్లలో ట్రాన్స్‌ఫార్మర్లలో కెపాసిటీని పెంచాం. రైతులు స్వచ్ఛందంగా ఆటోమెటిక్ స్టాటర్లను తొలగించుకోవాలి. కరెంట్ అంతరాయం ఇకనుంచి ఉండకుండా చర్యలు తీసుకున్నాం.

పింఛన్ ఇచ్చి ఆదుకోండి సారూ..

● వృద్ధ దంపతుల ఆవేదన



పింఛన్ ఇప్పించాలని వేడుకుంటున్న వృద్ధ దంపతులు

హుజూరాబాద్ రూరల్, జనవరి 1: మండలంలోని కాట్రపల్లి దళిత కాలనీకి చెందిన వృద్ధ దంపతులు మైస రాజయ్య, మైస ఐలమ్మలు పింఛన్ అందింది ఆదుకోవాలని కోరుతున్నారు. ఈ దంపతులు ఇద్దరు వికలాంగులే. రాజయ్య పుట్టుకతోనే మూగ, ఐలమ్మ కాళ్లు వంకర్లు తిరిగి వికలాంగురాలిగా మారింది. నా అన్న వారు లేని ఈ నిరుపేదలకు ప్రభుత్వం ఇచ్చే పింఛన్ కేవలం రాజయ్యకు మాత్రమే వస్తోంది. ప్రభుత్వ నిబంధనలతో ఐల మ్మకు పింఛన్ రావడం లేదు. రాజయ్యకు వచ్చే రూ. వెయ్యితోనే బతికేదెట్లా? తమను ఆదుకోవాలని వారు వేడుకుంటున్నారు. ప్రభుత్వం అందజేసిన సదరం సర్టిఫికెట్‌లో పూర్తి వికలాంగురాలిగా మారినా ఐల మ్మకు కూడా పింఛన్ ఇచ్చి ఆదుకోవాలని గ్రామస్థులు కోరారు.

జిల్లా కాంగ్రెస్ కమిటీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్

హుజూరాబాద్ టౌన్, జనవరి 1: జిల్లా కాంగ్రెస్ కమిటీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ ప్రధాన కార్యదర్శిగా మండలంలోని జూపాక గ్రామానికి చెందిన ఇల్లందుల శ్రీనివాస్‌ను నియమిస్తూ ఆ కమిటీ జిల్లా అధ్యక్షుడు ఉప్పరి రవి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు ఆ ఉత్తర్వులను హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పాడి కౌశిక్‌రెడ్డి, పీఏసీసీఎస్ చైర్మన్ గూడూరి స్వామిరెడ్డి, మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నేరేళ్ల మహేందర్ గౌడ్, కాజీపేట శ్రీనివాస్‌లు స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం శ్రీనివాస్‌కు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు కొండ్ర నరేష్, చందమల్ల బాబు, నర్సింగారావు, కొలిపాక సమ్మయ్య, కొలిపాక శంకర్, కేతిరి రాజిరెడ్డి, వెంకటస్వామి, మోహన్‌రెడ్డి, నిరంజన్‌రెడ్డి, పంజాల రాజయ్య, ప్రభాకర్, కొండాల్‌రెడ్డి, బుచ్చయ్య, క్రాంతికుమార్, సదయ్య, రాజేందర్, ఎల్లారెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



శ్రీనివాస్‌కు ఉత్తర్వు అందజేస్తున్న కౌశిక్‌రెడ్డి

డివిజన్‌లో న్యూ ఇయర్ వేడుకలు

హుజూరాబాద్ టౌన్, జనవరి 1: హుజూరాబాద్ డివిజన్‌లో నూతన సంవత్సర వేడుకలు సోమవారం మిన్నంటాయి. యువకులు రోడ్లపైకి వచ్చి నృత్యాలు చేస్తూ 2018 సంవత్సరానికి స్వాగతం పలుకుతూ నూతన సంవత్సర శుభాకాంక్షలు ఒకరికొకరూ తెలుపుకున్నారు. ఇళ్ల ముందు రంగురంగుల ముగ్గులతో 2018కు స్వాగతం పలికారు. హుజూరాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో నగరపంచాయతీ చైర్మన్ వడ్లూరి విజయ్‌కుమార్ కేక్ కట్ చేసి కార్మికులకు స్వీట్లు పంపిణీ చేశారు. అంబేద్కర్ చౌరస్తాలో ఏసీపీ కృపాకర్ ఆధ్వర్యంలో పోలీసులు డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. 14మందిపై కేసు నమోదు చేశారు.

హుజూరాబాద్ టౌన్, జనవరి 1: హుజూరాబాద్ కాంగ్రెస్ నాయకులు టీపీసీసీ ఉపాధ్యక్షుడు పొన్నం ప్రభాకర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాడి కౌశిక్‌రెడ్డి, పీఏసీసీఎస్ చైర్మన్ గూడూరి స్వామిరెడ్డి, మండలాధ్యక్షుడు నేరేళ్ల మహేందర్‌గౌడ్, పట్టణాధ్యక్షుడు కాజీపేట శ్రీనివాస్, నాయకులు చందమల్ల బాబు, కొండ్ర నరేష్, కొలిపాక సమ్మయ్య, కొలిపాక శంకర్ పాల్గొన్నారు.

హుజూరాబాద్ రూరల్: మండలంలోని అన్ని గ్రామాల్లో ఘనంగా జరుపుకున్నారు. రంగురంగుల ముగ్గులు వేశారు. ఉదయం నుంచే గ్రామాల్లోని దేవాలయాలకు వెళ్లి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.



వీణవంకలో కేక్ కట్ చేస్తున్న యువకులు

జమ్మికుంట రూరల్: పట్టణం, గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. పెద్దఎత్తున కేక్‌లు కట్ చేసి నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

ఇల్లందకుంట: మండలకేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో నిర్వహించారు. మండలంలోని ప్రజాప్రతినిధులకు, ప్రజలకు ఎస్ఐ నరేష్‌కుమార్, టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఎక్కటి సంజీవరెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

సైదాపూర్: మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో 2017 సంవత్సరం ముగింపు, న్యూఇయర్ వేడుకలను యువత ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, యువత, విద్యార్థులు పాల్గొన్నారు.

వీణవంక: మండలంలోని అన్ని గ్రామాల్లో ఘనంగా జరుపుకున్నారు. చల్లూరు గ్రామంలోని చైతన్య విద్యానికేతన్ పాఠశాలలో ప్రిన్సిపాల్ సంపత్‌రెడ్డి, తిరుపతిరెడ్డిల ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు, యువతి, యువకులు, మహిళలు, గ్రామస్థులు పాల్గొన్నారు.



పొన్నంకు శుభాకాంక్షలు తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు

వార్తలు

సీఎస్ఐ చర్చిలో స్వీట్ల పంపిణీ

హుజూరాబాద్, జనవరి 1: హుజూరాబాద్ పట్టణంలోని సీఎస్ఐ ప్రార్థన మందిరంలో సోమవారం న్యూ ఇయర్ సందర్భంగా టీపీసీసీ అధికార ప్రతినిధి తుమ్మేటి సమ్మిరెడ్డి కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా క్రైస్తవులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సొల్లు దశరథం, సొల్లు బాబు, దిడ్డి రాము, పూదరి, శివగౌడ్, శ్రీకాంత్, బొల్లి వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

'డ్రైనేజీకి నిధులు మంజూరు చేయాలి'

సైదాపూర్, జనవరి 1: సైదాపూర్ నుంచి ములంగూర్ వరకు డబుల్ రోడ్డు నిర్మాణంలో భాగంగా వెన్కేపల్లి గ్రామంలో డ్రైనేజీని పూర్తిగా తీసివేశారని నూతనంగా డ్రైనేజీ నిర్మించేందుకు నిధులు మంజూరు చేయాలని స్థానిక ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్‌ను వెన్కేపల్లి సర్పంచ్ దొంత సుధాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. డ్రైనేజీ లేకపోవడంతో వర్షాకాలంలో వర్షపు నీరు రోడ్డుపై నుంచి ఇళ్లలోకి చేరుతుందని దీంతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారన్నారని పేర్కొన్నారు.

డ్రంకెన్ డ్రైవ్‌లో 34మంది అరెస్టు

జమ్మికుంట రూరల్, జనవరి 1: అతిగా మద్యం తాగి వాహనాలు నడిపిన 34మందిని అదుపులోకి తీసుకున్నట్లు సీఐ పింగిళి ప్రశాంత్‌రెడ్డి తెలిపారు. నూతన సంవత్సర వేడుకల్లో ఎలాంటి అపశ్రుతి జరగకుండా జమ్మికుంట పోలీసుల ఆధ్వర్యంలో సాయంత్రం నుంచి నిర్వహించిన డ్రంకెన్ డ్రైవ్ స్పెషల్ డ్రైవ్‌లో స్థానిక మోత్కులగూడెం చౌరస్తాలో అధిక మద్యం తాగి వాహనాలు నడుపుతున్న 34మందిని అదుపులోకి తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో అధిక మద్యం సేవించి వాహనాలు పట్టుబడిన వాటిలో జమ్మికుంట పట్టణం రెండో స్థానంలో ఉండడం గమన్హారం.

'ఆదర్శ పాఠశాలలో నూతన పథకాల అమలుపై హర్షం'

వీణవంక, జనవరి 1: మండలంలోని ఆదర్శ పాఠశాలలో చదువుతున్న బాలికలకు విద్యతో పాటు పోషక విలువలు, నూతన మెనూ ప్రకటించడంపై తెలంగాణ ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్స్ రాష్ట్ర అధ్యక్షుడు ఏ వేణుగోపాల్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. బాలికలకు వ్యక్తిగత కిట్స్ అందించడంతో ఆరోగ్యంతో పాటు ఆహ్లాదాన్ని వెదజల్లుతాయని వారు తెలిపారు. సీఎం కేసీఆర్, కడియం శ్రీహరి, ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

రజక సంఘం జిల్లా అధ్యక్షుడుగా కొమురయ్య

టవర్‌సర్కిల్: తెలంగాణ రజక సంఘం జిల్లా అధ్యక్షుడిగా కరీంనగర్ మండలం ఎలబోతారంకు చెందిన పైడి కొమురయ్య ఎన్నికయ్యారు. సోమవారం రజక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పూసాల సంపత్ కుమార్ ఉత్తర్వులు జారీచేశారు.

విశ్వనాథ రావు మృతికి సంతాపం

సుభాష్‌నగర్, జనవరి 1: రాజ్యసభ సభ్యుడు కెప్టెన్ లక్ష్మీకాంతారావు సోదరుడు వైద్యుడు డాక్టర్ విశ్వనాథరావు ఈ నెల 1న అమెరికాలో మరణించారు. ఆయన మృతి పట్ల సంతాపం తెలియజేస్తున్నట్లు ఓసీ సంఘాల జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తెలుగు రాష్ట్రాల ఇంచార్జి పోలాడి రామారావు, రాష్ట్ర సలహాదారుడు పీ. కేశవ్‌రెడ్డి, సీహెచ్. పురుషోత్తంరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఘనంగా న్యూఇయర్ వేడుకలు

నగరంలో నూతన సంవత్సర వేడుకలు సోమవారం ఘనంగా జరుపుకున్నారు.. ఆయా పార్టీలు, సంఘాలు, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు.. పలు చోట్ల కేక్‌లు కట్‌చేసి స్వీట్లు పంపిణీ చేశారు.. అనాథ వృద్ధాశ్రమాల్లో పండ్లు పంపిణీ చేశారు..

● టీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో



కేక్ కట్ చేస్తున్న ఫహాద్

గణేశ్‌నగర్, జనవరి 1: టీఆర్ఎస్వీ అసెంబ్లీ ఇన్‌చార్జి ఫహాద్ ఆధ్వర్యంలో విద్యార్థినీవిద్యార్థుల సమక్షంలో సోమవారం కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఫహాద్ మాట్లాడుతూ ఈ కొత్త సంవత్సరంలో విద్యార్థులు బాగా చదివి మంచి ర్యాంకులు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్వీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్కె యూసుఫ్, ఎస్వీజేసీ విద్యా సంస్థల కరస్పాండెంట్ ఉట్కూరి మహిపాల్‌రెడ్డి, ప్రిన్సిపల్ రాంరెడ్డి, వరప్రసాద్, సింహాచలం హరికృష్ణ, సంతోష్‌రెడ్డి, నాయకులు తేజ, తబ్రెజ్, సిద్దు, విద్యార్థిని విద్యార్థులు, పాల్గొన్నారు.

● ఏసియన్ సంస్థ ఆధ్వర్యంలో

ఏసియన్ సంస్థ సిబ్బంది అభిమాన సంఘాల ఆధ్వర్యంలో తిరుమల థియేటర్‌లో కేక్ కట్ చేసి న్యూఇయర్ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఏసియన్ సంస్థ సిబ్బంది మాట్లాడుతూ ఉపాధి మార్గం చూపిస్తున్న ఈ సంస్థ ఈ కొత్త సంవత్సర ఉన్నత స్థాయికి ఎదగాలని కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కిమ్‌ఫహద్, అంజి యాదవ్, కొత్తపల్లి రాజు, రాజిరెడ్డి, తేజ, రేండ్ల శ్రీనివాస్, కళ్యాణ్, తబ్రేజ్, సిద్దు పాల్గొన్నారు.



బాలసదనంలో కేక్ కట్‌చేస్తున్న చిన్నారి

● బాలసదనంలో

టవర్‌సర్కిల్: నగరంలోని బాలసదనంలో హమ్ స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో సోమవారం న్యూఇయర్ వేడుకలు నిర్వహించారు. హమ్ స్వచ్ఛంధ సంస్థ అధ్యక్షుడు ధనపురి సాగర్ మాట్లాడుతూ ఆనాథ పిల్లల మధ్య వేడుకలు నిర్వహించడం ఆనందకరంగా ఉంటుంది. కార్యక్రమంలో సభ్యులు కుంట శ్రీనివాస్, అమిరిశెట్టి అనిల్, మాధవి, శ్రీనయన్ పటేల్, శ్రీముఖిపటేల్, శిశు సంక్షేమ డిసిపిఓ పర్వీన్, శ్రీనివాస్ పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్సీ నారదాసు

● అందరూ సుఖ సంతోషాలతో ఉండాలి

సుభాష్‌నగర్, జనవరి 1: నూతన సంవత్సరంలో ప్రజలందరు సుఖఃసంతోషాలతో ఉండాలని ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు అన్నారు. సోమవారం తెలంగాణ ఎరుకల విద్యార్థి, యువజన రాష్ట్ర అధ్యక్షుడు కెమసారం తిరుపతి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన న్యూఇయర్ కేక్‌ను ఆయన నివాసంలో కట్ చేశారు. ఆయన ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు తిరుపతి ప్రసాద్, జిల్లా అధ్యక్షుడు మొగిలి శేఖర్, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి, సంపత్, రేవెల్లి సతీష్, ఉండాడి దేవరాజు, బిజిలి రమేశ్, నాయకులు కొలిపాక మల్లికార్జున్, కట్ల సతీష్ పాల్గొన్నారు.

సకల జనుల సంతోషమే సీపీఐ ధ్యేయం

టవర్‌సర్కిల్,జనవరి1: సకలజనుల సంతోషమే సీపీఐ ధ్యేయమని సీపీఐ జిల్లా కార్యదర్శి కోమటిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం నగరంలోని బద్దంఎల్లారెడ్డి భవన్‌లో నూతన సంవత్సర వేడుకలను ఆయన కేక్ కట్‌చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కూన శోభారాణి, కాల్వ నర్సయ్య యాదవ్, రాజు, టి సమ్మయ్య, ఎన్‌రాజు, బుచ్చన్న పాల్గొన్నారు.



సీపీఐ కార్యాలయంలో..

వార్తలు



చిరుధాన్యాలపై కరపత్రం ఆవిష్కరణ

కరీంనగర్ కల్చరల్, జనవరి 1: స్థానిక బొమ్మకల్ రోడ్‌లోని సిద్దార్థ హైస్కూల్‌లో సోమవారం చామనపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న వైరాగ్యం ప్రభాకర్ చిరుధాన్యాలపై రూపొందించిన కరపత్రాన్ని మానేరు పర్యావరణ సమితి అధ్యక్షుడు తోట లక్ష్మణ్ రావు ఆవిష్కరించారు. అనంతరం చిరుధాన్యాల్లో ఉన్న పోషక విలువల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల నిర్వాహకులు గంజి సుజాత, స్వరాజ్‌బాబు, పాత వెంకటనరసయ్య, పెద్ది లక్ష్మినారాయణ, సామ నారాయణ, పవన్, డాక్టర్ రవీందర్, తదితరులు పాల్గొన్నారు.



కుమ్మరులను బీసీ ఏలో చేర్చాలి

సుభాష్‌నగర్, జనవరి 1: కుమ్మర కులస్థులను బీసీఏలో చేర్చాలని తెలంగాణ కుమ్మర సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రాజమల్లయ్య కోరారు. సోమవారం నగరంలో జిల్లా అధ్యక్షుడు ఉప్పునూటి ఇస్తారి అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుమ్మరులు అన్ని రంగాల్లో వెనకబడిపోయారని అన్నారు. వారిని ప్రభుత్వం ఆదుకోవలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్‌లో కుమ్మరులకు 10 ఎకరాల స్థలం కేటాయించి అందులో కుమ్మరుల శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలన్నారు. 50 సంవత్సరాలు నిండిన కుమ్మరులకు 5 వేల పింఛన్ ఇవ్వాలని, గ్రామదేవత లయాల్లో పూజారులుగా ఉన్న కుమ్మరులకు 5 వేల గౌరవ వేతనం ఇవ్వాలన్నారు. ఫెడరేషన్‌కు త్వరితగతిన నిధులు విడుదల చేయాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి నార్లపురం చంద్రమౌళి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఛత్రపతి శ్రీనివాస్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు టీకే శ్రీనివాస్, అయోధ్యం, రాజేశం పాల్గొన్నారు.

మేయర్‌కు ఉద్యోగుల శుభాకాంక్షలు

కరీంనగర్ టౌన్, జనవరి 1: మేయర్ రవీందర్‌సింగ్‌ను మున్సిపల్ ఉద్యోగుల సంక్షేమ సంఘం ప్రతినిధులు సోమవారం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నగర అభివృద్ధికి సహకరించాలని మేయర్ ఉద్యోగులకు సూచించారు. కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు బాల్‌రెడ్డి, రాములు, సత్యనారాయణ, తిరుపతి పాల్గొన్నారు.



మేయర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న ఉద్యోగులు

● జీకే యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్‌ను డిప్యూటీ మేయర్ గుగ్గిళ్లపు రమేశ్ కట్‌చేసి పంపిణీ చేశారు. యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు మొగిలోజు వెంకట్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అనంతుల రమేశ్, మహేందర్‌తోపాటు పలువురు యూత్ సభ్యులు పాల్గొన్నారు.

కోరెగావ్ విజయోత్సవాలు

సుభాష్‌నగర్, జనవరి 1: కోరెగావ్ విజయోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం దళిత్, ముస్లిం ఫెడరేషన్ ఆధ్వర్యంలో స్వీట్లు పంపిణీ చేశారు. స్థానిక అంబేద్కర్ భవన్‌లో ఏర్పాటు చేసిన కేక్ కట్‌చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మెండి చంద్రశేఖర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎడ్ల రాధకిషన్, మేడపు నర్సయ్య, గొర్రె లక్ష్మయ్య, కన్నమల్ల నర్సయ్య, కొర్వి గోపాల్, సంబోజి జగన్‌మోహన్ పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న చంద్రశేఖర్

కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం



కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న దివ్యాంగులు

గణేశ్‌నగర్, జనవరి 1: దివ్యాంగుల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి 2018ని పురస్కరించుకుని వికలాంగుల హక్కుల పోరాట సమితి (వీహెచ్‌పీఎస్) ఆధ్వర్యంలో సోమవారం తెలంగాణ చౌక్‌లో క్షీరాభిషేకం చేశారు. జాగృతి దివ్యాంగుల విభాగం రాష్ట్ర కన్వీనర్ వన్నెల అంజిరెడ్డి, జిల్లా అధ్యక్షుడు జక్కని సంపత్‌లు మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరం అయినా దివ్యాంగుల సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయాలని కోరారు. ప్రభుత్వం పథకాలు అర్హులైన వారందరికి అందేలా చూడాలని ప్రార్థించారు. చట్ట పరంగా వికలాంగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు సహకరించాలని కోరుతూ సీపీ, జిల్లా కలెక్టర్‌లకు కలిసి పుష్ప గుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. దివ్యాంగుల ప్రోత్సాహాన్ని వేల నుంచి రూ. లక్షకు పెంచినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జక్కం సంపత్, కైరి అంజయ్య గౌడ్, అనిల్, శ్రీనివాస్, కొత్తూరి స్వామి, రాజేందర్, గంటి స్వరూప, ఎస్ పద్మ, మాదాసు శ్రీనివాస్, జంపాల బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి 5★
మానకొండూర్
మానకొండూర్ - తిమ్మాపూర్ - శంకరపట్నం - గన్నేరువరం - చిగురుమామిడి
కరీంనగర్ • మంగళవారం 2 జనవరి 2018
www.andhrajyothy.com

మానకొండూర్‌లో డ్రంకెన్‌డ్రైవ్

మానకొండూర్, జనవరి 1: నూతన సంవత్సర వేడుకలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా మానకొండూర్ సీఐ బిల్లా కోటేశ్వర్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో డ్రంకెన్‌డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఐదు కేసులు నమోదు చేయడంతో పాటు గ్రామాలలో పోలీసులు పెట్రోలింగ్ నిర్వహించారు.


డ్రంకెన్ డ్రైవ్‌ను నిర్వహిస్తున్న సీఐ కోటేశ్వర్

శిథిలావస్థలో ఎస్సారెస్పీ క్వార్టర్స్

▸▸ మాయమైపోతున్న కిటికీలు, దర్వాజలు

శంకరపట్నం, జనవరి 1: మండలంలోని తాడికల్ గ్రామ శివారులో ఉన్న ఎస్సారెస్పీ క్వార్టర్స్ పూర్తిగా శిథిలావస్థలో ఉన్నాయి. ఈ క్వార్టర్స్‌కు సంబంధించిన దర్వాజలు, కిటికీలు గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లినా అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. పరిస్థితులకు అనుగుణంగా అధికారులు వ్యవహరించకపోవడంతో లక్షలాది రూపాయలు విలువ చేసే భవనాలు కూలిపోతున్నాయి. ఎస్సారెస్పీ ప్రధాన కాకతీయ కాలువ నిర్మాణ దశలో ఈ క్వార్టర్స్‌ను అప్పటి ప్రభుత్వం సిబ్బందికి విశాలమైన మైదానంతో, అన్ని హంగులతో నిర్మాణం చేపట్టింది. క్వార్టర్స్‌ను పట్టించుకోకపోవడంతో శిథిలావస్థలో చేరుకున్నాయి.

అంతే కాకుండా పలు క్వార్టర్స్‌కు పైకప్పుగా బిగించినా నాణ్యత గల రేకులు మాయమైపోతున్నాయి. అంతే కాకుండా భవనాల చుట్టూ ఎత్తైనా మొక్కలు పెరగడంతో అంధ వికారంగా కనబడుతున్నాయి. ఉన్నతస్థాయి అధికారులు క్వార్టర్స్‌ను పర్యవేక్షణ చేసి ఏదైనా ప్రభుత్వ కార్యాలయాలకు కేటాయించి ఉపయోగించుకుంటే ఎంతైనా ప్రయోజనం ఉంటుంది.


శిథిలావస్థలో ఉన్న క్వార్టరు

డ్రంక్‌నX డ్రైవ్‌లో ఆరుగురిపై కేసు నమోదు

చిగురుమామిడి, జనవరి 1: మండలంలోని సుందరగిరి గ్రామంలో నిర్వహించిన డ్రంకెనX డ్రైవ్ తనిఖీల్లో ఆరుగురు అధిక మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న ఆరుగురిపై కేసులు నమోదు చేసినట్లు ఎస్సై సత్యనారాయణ సోమవారం తెలిపారు.

సీసీ కెమెరాల ఏర్పాటుకు గ్రామస్థుల విరాళం

చిగురుమామిడి, జనవరి 1: మండలంలోని రేకొండ గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు ఆగ్రామ ట్రాక్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూ.25వేల విరాళాన్ని స్థానిక ఎస్సైకి హుస్నాబాద్‌లో అందచేసినట్లు ఉపసర్పంచ్ తమ్మిశెట్టి ప్రవీన్‌కుమార్ తెలిపారు.ఈకార్యక్రమంలో ట్రాక్టర్ ఓనర్లు గ్రామస్థులున్నారు

ఇండియనX బ్యాంక్ క్యాలెండర్ ఆవిష్కరణ

గన్నేరువరం, జనవరి 1: మండల కేంద్రంలోని ఇండియనX బ్యాంక్ ఆవరణలో సోమవారం బ్యాంక్ మేనేజర్ సాయికిరణ్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈఆవిష్కరణలో బ్యాంక్ మేనేజర్ సాయికిరణ్, క్యాషియర్ రంగారెడ్డి, ఏబీఎంమదనX మోహనX ,బూర రామకృష్ణ, తేల్ల సంతోష్, గంటగౌతమ్, రవీందర్, నాగార్జునాచారి, తదితరులు పాల్గొన్నారు.

నియామకం

గన్నేరువరం, జనవరి 1: మండల కేంద్రంలోని ఆదర్శ యూతX క్లబ్ సభ్యులు సమావేశమై సంఘం అధ్యక్షుడిగా న్యాత పవనX కుమార్, ఉపాధ్యక్షుడుగా మీసాల దేవేందర్, ప్రధాన కార్యదర్శిగా న్యాత పవనX కళ్యాణ్, సెక్రటరీగా న్యాత అంజనేయులు,కోశాధికారిగా మీసాల జీవనX లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

కానిస్టేబుల్‌పై దాడి సంఘటనపై విచారణ జరిపించాలి

చిగురుమామిడి, జనవరి 1: మండలంలోని సుందరగిరిలోని వెంకటేశ్వరస్వామి దేవాలయం ముందు ముక్కోటి ఏకాదశి సందర్భంగా విధులు నిర్వర్తించిన కానిస్టేబుల్‌పై ఓ పత్రికకు సంబంధించిన రిపోర్టర్ దాడికి పాల్పడిన సంఘటనపై పూర్తిస్థాయిలో విచారణ జరిపించాలని ఎంపీపీ తాడూరి కిష్టయ్య పోలీసు అధికారులను కోరారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

శంకరపట్నం, జనవరి 1: మండలంలోని అన్నిగ్రామాల్లో సోమవారం నూతన సంవత్సరం వేడుకలు ఎంతో ఘనంగా జరిగాయి. కేశవపట్నం,తాడికల్, మొలంగూర్, మెట్‌పల్లి, గద్దపాక, కన్నాపూర్, ముత్తారం, కొత్తగట్టు తదితర గ్రామాల్లో ఇళ్ల ఎదుట మహిళలు కొత్త సంవత్సరానికి సంబంధించిన ముగ్గులను వేశారు. ఆలయాల్లో తెల్లవారుజాము నుంచే ప్రత్యేక పూజలు నిర్వహించారు.

మానకొండూర్‌లో...

మండలంలోని గ్రామాల్లో సోమవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. అర్ధరాత్రి నుంచి గ్రామస్థులు నృత్యాలు చేస్తూ కేరింతల మధ్య వేడుకలను జరుపుకున్నారు. కేక్‌కట్ చేసి స్వీట్ల పంపిణీ చేసి ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

తిమ్మాపూర్‌లో...

మండలంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. నూతన సంవత్సర వేడుకల్లో ముఖ్యంగా యువకులు అర్ధరాత్రి వరకు ఉల్లాసంగా గడిపారు. క్రైస్తవులు చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. దీనిలో భాగంగా ఎల్ఎండీ కాలనీలోనిసీఎస్ఐ ఆల్ సెంట్స్ చర్చిలో పాస్టరేట్ చైర్మన్ రెవ ఆర్ జీవరత్నం ఆధ్వర్యంలో క్రైస్తవులు ప్రార్థనలు చేశారు. ఈసందర్భంగా పాస్టర్ జీవరత్నం తమ సందేశాన్ని అందించారు. ఈ చర్చికి కెడీసీసీబీ డైరెక్టర్ కేతిరెడ్డి దేవేందర్‌రెడ్డి అందించిన కేక్‌ను కట్‌చేసి అందరికి పంపిణీ చేశారు.


వెల్దిలో ముగ్గులు వేస్తున్న చిన్నారులు

చిగురుమామిడిలో:

మండంలోని రేకొండ గ్రామంలో ఆదివారంనూతన సంవత్సర వేడుకలను ఘనంగానిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా కేకు కట్ చేసి స్వీట్లు పంచుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. నృత్యాలు చేశారు.

గన్నేరువరంలో...

మండల కేంద్రంలోని ఆలయాల్లో నూతన సంవత్సరం పురస్కరించుకొని నాయకులు, భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచX బద్దంతిరుతపిరెడ్డి, ఎంపీటీసీ అలువాల జ్యోతి, కోటి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గంప వెంకన్న, పురంశెట్టి బాలయ్య, గుర్రం వాస్‌గౌడ్, కటుకం తిరుపతి, దొగ్గలి ప్రదీప్, గూడూరి సురేశX , లింగంపెల్లి శ్రీనివాస్, పోచయ్య, మల్లయ్య, పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

మానకొండూర్, జనవరి 1 : రాష్ట్రంలో 24 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరాకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టడడంతో మండల టీఆర్ఎస్ ఆధ్వ ర్యంలో సోమవారం సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలఅధ్యక్షుడు తాళ్లపల్లి శేఖర్‌గౌడ్ మాట్లాడారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ఎడ్లసుగుణాకర్, మండల ఆరెస్సెస్ మండల అధ్యక్షులు రామంచ గోపాల్‌రెడ్డి, ఎ ఏంసి చైర్మన్ మల్లగల్ల నగేష్, మానకొండూర్ ఉపసర్పంచ్ బొల్లం వెంకటస్వామి, సింగిల్ విండో డైరెక్టర్ ముద్దసాని శ్రీనివాస్‌రెడ్డి, రాచర్ల రామస్వామి, నామాల శ్రీనివాస్, గోపు ఈశ్వర్‌రెడ్డి, శాతరాజ్ యాదగిరిలు ఉన్నారు.

తిమ్మాపూర్‌లో...

మండలంలోని అల్గునూర్‌లో టీఆర్ఎస్ శ్రేణులు సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు.ఈకార్యక్రమంలో సర్పంచ్ చిందంకిష్టయ్య, ఎంపీటీసీ స్వామిరెడ్డి, నాయకులు ఎడ్ల జోగిరెడ్డి, మాతంగి లక్ష్మ ణ్ ఉల్లెంగుల ఏకానందం, జాప శ్రీనివాస్‌రెడ్డి, బుచ్చిరెడ్డి, అశోక్, మల్లయ్య, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శంకరపట్నంలో....

శంకరపట్నంలో సోమవారం టీఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు లింగంపల్లి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు, ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సంజీవరెడ్డి, కొత్తగట్టు మత్స్యగిరీంద్ర స్వామి చైర్మన్ మోకిరాల కిషన్‌రావు, హుజూరాబాద్ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ కల్లూరి పోచయ్య, టీఆర్ఎస్ నాయకులు గాజుల మల్లేశం,మ్యాకలకుమార్, మో త్కూరి సమ్మయ్య పాల్గొన్నారు.


కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న టీఆర్ఎస్ నాయకులు

గన్నేరువరంలో...

మండల కేంద్రంలో రైతులు సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం మండల రైతు సమితి కన్వీనర్ బోడ మాధవరెడ్డ ఆధ్వర్యంలో చేశారు. రైతులకు వ్యవసాయానకి 24 గంటల విద్యుతX ను ఇవ్వటాన్ని రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచX జువ్వాడి మనX మోహనX రావు, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు న్యాత సుధాకర్, గ్రామ రైతు కమిటీ అధ్యక్షుడు కాంతాల కిషనX రెడ్డి, డైరెక్టర్ గొల్లపల్లి రవి, పీచు చంద్రారెడ్డి, బుర్ర తిరుపతిగౌడ్, అన్నాడి భగవానX రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డిలు పాల్గొన్నారు.

సంక్షిప్తం...

న్యాయం జరిగేలా చూస్తాం

- ఎల్ఎండీ ఎస్ఐ వెంకటేశ్వర్లు

తిమ్మాపూర్, జనవరి 1: న్యాయంకోసం పోలీస్‌స్టేషన్‌కువచ్చే దరఖాస్తుదారునికి న్యాయం జరిగేలా చూస్తామని ఎల్ఎండీ ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు. ఆదివారం ఎల్ఎండీ ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన వెంకటేశ్వర్లు సోమవారం స్థానిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. గ్రామాల్లో ఎటువంటి నేరాలు జరుగకుండా బ్లూకోట్స్ సిబ్బందిని అందుబాటులో ఉంచుతామన్నారు. దరఖాస్తుదారు నేరుగా పోలీస్‌స్టేషన్‌కు వచ్చి దరఖాస్తు ఇవ్వవచ్చని తెలిపారు.

అల్గునూర్ గౌడ సంఘం అధ్యక్షుడిగా సురేందర్‌గౌడ్


నియామకపత్రం అందజేస్తున్న నాయకులు

తిమ్మాపూర్, జనవరి 1: మండలంలోని అల్గునూర్ గ్రామానికి చెందిన బుర్ర సురేందర్ గౌడ్‌ను గౌడ సంఘం అల్గునూర్ గ్రామశాఖ అధ్యక్షుడిగా నియమించినట్లు జిల్లా అధ్యక్షుడు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, తెలిపారు. తన నియమకానికి సహకరించిన జిల్లా అధ్యక్షుడు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మాచర్ల అంజయ్య గౌడ్, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్, మంత్రి పద్మారావు, ఎమ్మెల్యే శ్రీనివాస్ గౌడ్, శాసన మండలి చైర్మన్‌స్వామి గౌడ్, కోడూరి సత్య నారాయణ గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

శాంతి భద్రతల పరిరక్షణకే ప్రాధాన్యం

గన్నేరువరం: గన్నేరువరం ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన వంశీకృష్ణను సోమవారం మండలంలోని బీజేపీ, కాంగ్రెస్, యువజన సంఘాలు, వివిధ సంఘాల నాయకులు మర్యాద పూర్వకంగా కలసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ వంశీకృష్ణ మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రత పరిరక్షణకే ప్రాధాన్యత మిస్తామన్నారు. మండలంలోని అన్ని గ్రామాలకు సీసీ కెమెరాల ఏర్పాటును ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు, నాయకులతో కలసి ఏర్పాటు చేస్తామన్నారు. ఎస్ఐకి యువజన సంఘాలు, కాంగ్రెస్, బిజేపీ పార్టీల నాయకులు పుష్ప గుచ్ఛాలతో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గంప వెంకన్న, డీసీసీ జిల్లా ఉపాధ్యక్షుడు కటుకం తిరుపతి, అనంతరెడ్డి, సంగు దేవయ్య, పురంశెట్టి బాలయ్య, యూతX కాంగ్రెస్ అధ్యక్షుడు గూడూరి సురేశX , తెలంగాణ ఆటో యూనియనX రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బుర్ర కోటేశX గౌడ్, నక్క దామోదర్, బిజేపీ కిసానX మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నగునూరి శంకర్, గ్రామశాఖ అధ్యక్షుడు జాలి శ్రీనివాస్‌రెడ్డి, గడ్డం సుమితX రెడ్డి, బుర్ర సత్య నారాయణగౌడ్, యువజన సంఘాలు, తదితరులు కలిశారు.

బ్యాట్‌తో యువకుడిపై దాడి

కోల్‌సిటీ, జనవరి 1: గోదావరిఖని హనుమాన్‌నగర్‌లో నూతన సంవత్సర వేడుకల్లో వివాదం చెలరేగి ఇరుగురాళ్ల సతీష్(27) అనే యువకుడిపై బొమ్మక సందీప్, నీలం రాజేంద ర్‌లు క్రికెట్ బ్యాట్‌తో దాడి చేసి గాయపర్చినట్టు వన్‌టౌన్ పోలీసులు పేర్కొన్నారు. ఓ ఇంటి ఎదుట మద్యం సేవిస్తున్న విషయమై ఆ ఇంటి యజమాని అభ్యంతరం చెప్పడంతో గొడవ జరిగినట్టు తెలుస్తున్నది. ఇంటి కుటుంబ సభ్యులు యువకులపై క్రికెట్ బ్యాట్‌తో దాడి చేయగా సతీష్ తలకు తీవ్రగాయమైంది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మందుబాబుల పై కేసు నమోదు

కరీంనగర్ క్రైం, జనవరి 1: మానేరు జలాశయం పరిసరాలలో బహిరంగ ప్రదేశంలో మద్యం సేవిస్తున్న 12 మందిని పట్టుకొని కేసు నమోదు చేశామని లేక్ ఠాణా ఎస్ఐ వి రవి తెలిపారు. మంచిర్యాలకు చెందిన ఇంతియాజ్, ఆసిఫ్, అలీంషేక్, సిద్దిపేట జిల్లా బెజ్జంకికి చెందిన బి శ్రీను, కె సాయికుమార్, జి కళ్యాణ్, కోనరావుపేటకు చెందిన కె శ్రీకాంత్, సప్తగిరి కాలనీకి చెందిన చిటుకూరి కిరణ్, రాంనగర్‌కు చెందిన ఎం వంశీ, బంగుటూరుకు చెందిన కె రాంబాబు, హౌజింగ్‌బోర్డు కాలనీకి చెందిన నాగార్జున, ప్రసాదలున్నారని తెలిపారు.

హెడ్‌కానిస్టేబుళ్లకు ఏఎస్‌ఐగా పదోన్నతులు

కరీంనగర్ క్రైం, జనవరి 1: కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో పనిచేస్తున్న 47 మంది హెడ్ కానిస్టేబుళ్లకు ఏఎస్ఐగా పదోన్నతి కల్పించారు. ఈ మేరకు కరీంనగర్ పోలీసు కమిషనర్ వీబీ కమలాసన్‌రెడ్డి సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. కరీంనగర్ పోలీసు కమిషనరేట్ పరిధిలో పని చేస్తున్న 18 మంది హెడ్‌కానిస్టేబుళ్లకు ఏఎస్ఐలుగా పదోన్నతి కల్పించారు.

సందెబోయిన శ్రీనివాస్ (శంకరపట్నం)ను వీణవంకకు, ఎస్ విజయకుమార్ (కరీంనగర్, పీసీఆర్ బదిలీ)ను జయశంకర్‌భూపాలపల్లికి, ర్యాకం రవీందర్ (పెద్దపల్లి)ను పెద్దపల్లికి, ఎం్రదతుక్కయ్య (రాజన్న సిరిసిల్ల) రాజన్న సిరిసిల్లకు, ఎండీ అఫ్జల్‌ఖాన్ (పెద్దపల్లి)ను జగిత్యాలకు, ఆర్ వీరస్వామి (పెద్దపల్లి)ని జయశంకర్‌భూపాలపల్లి జిల్లాలో ఏఎస్ఐగా నియమిం చారు. ఖాజాజైనుల్లాబుద్దీన్ (రాజన్నసిరిసిల్ల) ను సిద్దిపేటకు, ఖాజా మొయినుద్దీన్ (రాజన్న సిరిసిల్ల)ను రాజన్న సిరిసిల్లకు, ఎల్ మణెమ్మ (సిద్దిపేట)ను సిద్దిపేటకు, రామలబట్ల సదాశివ (ఏసీబీ ఆన్ డ్యూటీ)ని పెద్దపల్లికి పదోన్నతిపై బదిలీ చేశారు.

టి సత్యనారాయణ (జగిత్యాల)ను జగిత్యాలకు, బొల్గం మల్లయ్య (కరీంనగర్ మహిళా ఠాణా) జయశంకర్‌భూపాలపల్లి జిల్లాకు, ఎం ప్రభాకర్‌రెడ్డి (జగిత్యాల)ను జగిత్యాలకు, బురికి కొమురయ్య (జమ్మికుంట) వరంగల్ సిటీకి, గడ్డం వీరయ్య (రాజన్న సిరిసిల్ల) రాజన్న సిరిసిల్లకు, మారుకొండ కిషన్ (పెద్దపల్లి) పెద్దపల్లికి, పి లక్ష్మీనారాయణ (ట్రాన్స్‌కో ఆన్‌డ్యూటీ)ని జగిత్యాలకు, మొహమ్మద్ జహేద్‌ను (కరీంనగ ర్ 2టౌన్) కరీంనగర్ మహిళా ఠాణాకు, కొట్టె దామోదర్‌రావు (కరీంనగర్)ను త్రీటౌన్ జయశంకర్‌భూపాలపల్లికి, ఖాజామహమూద్దీన్ (కరీంనగర్ మహిళా ఠాణా)ను జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు, ఎండీ అబ్దుల్ బాక్యూ (సిద్దిపేట)ను సిద్దిపేటకు, ఎన్ సత్యనారాయణ రా వు (పెద్దపల్లి) బదిలీ (పెద్దపల్లి) ఎస్ నర్సింగరావు (జగిత్యాల)ను జగిత్యాలకు, మురహరి యాదగిరి (కరీంనగర్ మహిళా ఠాణా కరీంనగర్)ను ఇల్లందకుంటకు, వీర తిరుపతి (కరీంనగర్, కొత్తపల్లి ఠాణా)ని కరీంనగర్ రూరల్ ఠాణాకు పదోన్నతిపై బదిలీ చేశారు.

ఎండీ నజీముద్దీన్ (రాజన్నసిరిసిల్ల)ను రాజన్న సిరిసిల్లకు, సయ్యద్ అబ్దుల్‌రజాక్ (కరీంనగర్ టూటౌన్) జయశంకర్‌భూపాలపల్లి జిల్లాలో, ఏటూరి రమేష్ (పెద్దపల్లి)ని పెద్దపల్లికి, దర్శనాల స్వామి (పెద్దపల్లి) జగిత్యాలకు, మేకల లక్ష్మయ్య (కరీంనగర్ రూరల్)ను కరీంనగర్ వన్‌టౌన్‌కు, అట అంజయ్య (పెద్దపల్లి) ని పెద్దపల్లికి, మాలోతు రాందాసు (కరీంనగర్ టూటౌన్)ను జయశంకర్ భూపాలపల్లికి, పి సదానందం (పెద్దపల్లి)ను జయశంకర్‌భూపాలపల్లి జిల్లాలో ఏఎస్ఐగా నియమించారు.

మొగిలి మల్లేశం (మానకొండూర్)ను మానకొండూర్‌కు, సయ్యద్ పాషా (రాజన్నసిరిసిల్ల)ని రాజన్నసిరిసిల్లకు, ఎండీ అబ్దుల్‌కరీం (జగిత్యాల)ని జగిత్యాలకు, బడ్డిగం మధురిమ (కరీంనగర్ ఎస్‌బీ)ను కరీంనగర్ వన్‌టౌన్‌కు పల్లి ఉమారాణి (కరీంనగర్ మహిళా ఠాణా)ని జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు, వి రమాదేవి (పెద్దపల్లి) పెద్దపల్లికి, సంటి ప్రమీల (రాజన్నసిరిసిల్ల)ను రాజన్నసిరిసిల్లకు, ఖాజాపయాజుద్దీన్ (శంకరపట్నం)కు సైదాపూర్‌కు, వేదుల రా జయ్య (పెద్దపల్లి)ను పెద్దపల్లికి, పి మనోహర్ (కరీంనగర్ రూరల్)ని సిద్దిపేట, ఎం రాంచం ద్రం (రాజన్న సిరిసిల్ల)ను రాజన్నసిరిసిల్ల, మ హ్మద్ అజీజ్ (కరీంనగర్ ట్రాఫిక్) సిద్దిపేట కు, పి రవీందర్ రెడ్డి (జగిత్యాల)ను జగిత్యాలకు, కాసర్ల హన్మంతు (కరీంనగర్ సీసీ ఆర్‌బీ)ని సిద్దిపేటకు పదోన్నతిపై బదిలీ చేశారు.

నేర వార్తలు

రైతు ఆత్మహత్య

ఓదెల, జనవరి 1: పెద్దపల్లి జిల్లా ఓదెల మండలంలోని రూపునారాయణ పేటలో దుబాసి రమేష్(41)అనే రైతు ఆదివారం రాత్రి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. రమేష్‌కు ఉన్న ఎకరంతో పాటు మరో ఎకరం కౌలుకు తీసుకొని పంట సాగుచేశాడు. ఖరీఫ్‌లో వేసిన పంట దిగుబడి రాకపోవడంతో తీవ్రనష్టం వాటిల్లింది. ఈ నేపథ్యంలో రబీ సాగు చేసుకుందామంటే ఆర్థిక పరిస్థితులు వెంటాడాయి. దీంతో మనస్థాపం చెంది ఆదివారం రాత్రి పురుగుల మందు తాగడంతో తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. కుటుంబసభ్యులు ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. మృతుడి భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు సోమవారం కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఓంకార్ తెలిపారు.

వివాహిత ఆత్మహత్య

కరీంనగర్ క్రైం, జనవరి1 : కరీంనగర్‌లోని ప్రగతినగర్‌కు చెందిన బత్తిని నవ్య అలియాస్ జమున(23) అనే వివాహిత మహిళ అనారోగ్యంతో ఆదివారం రాత్రి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలం దాచారం గ్రామానికి చెందిన నవ్య బోయినిపల్లి మండలం దేశాయిపల్లికి చెందిన బత్తిని హరీష్‌తో ఆరు నెలల కిందటే వివాహం జరగగా ప్రస్తుతం మృతురాలు 4 నెలల గర్భవతి. భర్త కరీంనగర్‌లో ఒక షాపు నిర్వహిస్తున్నాడు. రక్తహీనతతో బాధపడుతున్న నవ్య ఆదివారం రాత్రి ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుందని కరీంనగర్ రెండో ఠాణా పోలీసులు తెలిపారు. మృతురాలి తల్లి పి ర్యాదుతో కేసు నమోదు చేశామని పోలీసులు తెలిపారు.

ఉరివేసుకొని ...

మల్లాపూర్, జనవరి 1: మనస్థాపంతో సంకోజి మంగ(27) ఉరివేసుకొని ఆత్మహత్య చెసుకుందని ఎస్ఐ సతీశ్ కుమార్ తెలిపారు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో దూలానికి ఉరివే సుకొని మృతిచెందిందనిమృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు తెలిపారు

మతిస్థిమితం లేక..

మల్యాల, జనవరి 1 : మతిస్థిమితం సరిగా లేని ఓ వృద్ధుడు సోమవారం ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మండలంలోని మానాలకు చెందిన పోచంపెల్లి గంగయ్య(65) కొంత కాలంగా మతిస్థిమితం సరిగా లేదు. దీంతో ఇంటి సమీపంలో చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో మల్యాల ఎస్ఐ రవి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

పెగడపల్లి మండలంలో....

పెగడపల్లి మండలంలోని మద్దులపల్లి గ్రామంలో సోమవారం అనారోగ్యంతోపాటు వృద్ధాప్యం భారంగా మారిందని మనస్థాపంతో అంకమాల నర్సయ్య (80) అనే వృద్ధుడు గ్రామ శివారులోని చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి కుమారుడు శంకర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ జీవన్ కేసు నమోదు చేసుకున్నట్లు పేర్కొన్నారు.

వీఆర్ఏ ఇంటి ఎదుట

మృత దేహంతో బైఠాయింపు...



దేవయ్య

గంభీరావుపేట, జనవరి 1 : గంభీరావుపేట మండలం సముద్రలింగాపూర్ గ్రామంలో వీఆర్ఏ జంగం శ్రీనివాస్ ఇంటి ఎదుట మృతదేహంతో బైఠాయించారు. ఇదే గ్రామానికి చెందిన గూటం దేవయ్య అనే వ్యక్తి సోమవారం అనారోగ్యంతో మృతి చెందాడు. దేవయ్య మృతికి వీఆర్ఏ శ్రీనివాస్ కారణమని ఆరోపిస్తు వీఆర్ఏ ఇంటి ఎదుట బంధువులు, గ్రామస్థులు బైఠాయించి, ఆందోళనకు దిగారు. వంతుల వారీగా గ్రామ సేవకుల నియామకంలో వివాదం ఏర్పడి ఘటనకు దారి తీసిందని గ్రామస్థులు తెలిపారు. గ్రామంలో గూటం దేవయ్య, గూటం రవి, జంగం శ్రీనివాస్‌లు కొన్నేళ్లుగా వంతుల వారీగా వీఆర్‌ఏగా విధులు నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది నుంచే వీఆర్ఏగా పూర్తి బాధ్యతలు తనకే అప్పగించారని జంగం శ్రీనివాస్ గ్రామ సేవకుడిగా పని చేస్తున్నాడు. ఈ ఏడాది వీఆర్ఏగా వంతు నాకే ఉందంటూ గూటం దేవయ్య కూడ పనులు చేస్తు వచ్చాడు. ఒకే ఉద్యోగానికి ఇద్దరు పనులు చేయడంతో ఈ పంచాయితీపై చాలసార్లు ఇరువర్గాలతో గ్రామ పెద్దలు చర్చించారు. వీఆర్‌ఏగా పట్టా నాకే ఉందంటూ ప్రతి నెల వచ్చే జీతం మాత్రం జంగం శ్రీనివాస్ తీసుకుంటు వచ్చాడు. పనులు చేస్తున్నా జీతం రాకపోవడంతో దేవయ్య మనస్థాపంతో మృతి చెందాడని గ్రామస్థులు అంటున్నారు. మృతుడి దేవయ్య కుటుంబానికి న్యాయం జరిగేవరకు ఆందోళన చేస్తామని గ్రామస్థులు అంటున్నారు.

చలి తీవ్రతతో వృద్ధురాలి మృతి

హుజూరాబాద్ రూరల్, జనవరి 1: మండలంలోని కాట్రపల్లి గ్రామానికి చెందిన సబ్బని కనుకమ్మ (70) అనే వృద్ధురాలు చలి తీవ్రతతో సోమవారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు, గ్రామస్థులు తెలిపారు. నాలుగైదు రోజులుగా చలి తీవ్రత ఎక్కువగా ఉండడంతో తట్టుకోలేక మృతి చెందినట్లు వారు తెలిపారు. వృద్ధురాలికి ఇద్దరు కుమారులు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు.

ఎస్‌యూ ప్రొఫెసర్‌పై 'సోషల్ మీడియా' ద్వారా దాడి

కరీంనగర్ క్రైం, జనవరి 1: శాతవాహన విశ్వవిద్యాలయంలో ఇటీవల తలెత్తిన ఘర్షణలకు ఎస్‌యూ ప్రొఫెసర్ డాక్టర్ సూరపల్లి సుజాతనే కారణమంటూ బీజేపీ, ఆ పార్టీ అనుబంధసంస్థలు సోషల్‌మీడియా ద్వారా విమర్శల దాడి గుప్పించడం చర్చనీయాంశమవుతోంది. కరీంనగర్ శాతవాహన విశ్వవిద్యాలయానికి చెందిన వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు డిసెంబర్ 25న మనుధర్మశాస్త్ర ప్రతులను యూనివర్సిటీ సమీపంలోని జ్యోతిబాపూలే విగ్రహం వద్ద తగలబెట్టారు. దీనిని అడ్డుకునేందుకు ఏబీవీపీ, బీజేపీ నాయకులు ప్రయత్నించారు. ఈ సందర్భంగా ఇరువర్గాలు ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నాయి. ఈ ఘటనతో వామపక్ష విద్యార్థి సంఘాలు, ఏబీవీపీ, బీజేపీ దాని అనుబంధ సంఘాల మధ్య తీవ్ర స్థాయిలో విమర్శలు, ప్రతివిమర్శలు కొనసాగుతున్నాయి. బీజేపీ అనుబంధ సంఘాలు మరింత ముందుకు వెళ్లి డాక్టర్ సుజాత పై సోషల్‌మీడియా ద్వారా పోస్టింగ్‌లతో దాడి చేస్తున్నారు. భరతమాత చిత్రపటాన్ని తగులబెట్టారని బీజేపీ, ఏబీవీపీలు ఆరోపిస్తుండగా, తాము మనుధర్మశాస్త్ర ప్రతులను మాత్రమే తగులబెట్టామని ఎస్‌యూ వామపక్ష విద్యార్థి సంఘాలు అంటున్నాయి. ఘటన జరిగిన రోజున శాతవాహన విశ్వవిద్యాలయానికి సెలవు ఉండడంతో ప్రొఫెసర్ డాక్టర్ సూరెపల్లి సుజాత కూడా అక్కడ లేకపోయినా బీజేపీ, ఏబీవీపీ ఆమెపై చేస్తున్న వ్యాఖ్యలు, విమర్శలను వామపక్ష ప్రజాసంఘాలు తీవ్రంగా తప్పుబడుతున్నాయి. ప్రొఫెసర్ సుజాతపై చేసిన తప్పుడు ఆరోపణలను ఉపసంహరించుకోవాలని ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ఐ, డిఎస్ఎఫ్ఐ, మరికొన్ని విద్యార్థి సంఘాలు, వామపక్ష ప్రజాసంఘాలు డిమాండ్ చేశాయి. బీజేపీ, ఏబీవీపీ నాయకులు స్పందించక పోవడంతో డాక్టర్ సూజాత పోలీసు కమిషనర్‌కు ఫిర్యాదుచేశారు. మరో వైపు ప్రొఫెసర్ డాక్టర్ సుజాతపై ఆరోపణలు చేస్తూ సోషల్‌మీడియాలో పోస్టింగ్‌ల దాడి కొనసాగుతున్నది. 1927లో భారతరాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ డిసెంబర్ 25న మనుస్మృతిని దహనం చేశారని, ఆ రోజున ప్రతి సంవత్సరం మనుధర్మశాస్త్ర ప్రతులను దహనం చేస్తున్నారని డాక్టర్ సుజాత పేర్కొన్నారు. ఆ ఆనవాయితీతోనే ఎస్‌యూ విద్యార్థి సంఘాల నాయకులు ఆ కార్యక్రమాన్ని నిర్వహించారన్నారు. ఈ సంఘటనతో తనకు సంబంధం లేకున్నా తనపై బీజేపీ, అనుబంధ సంఘాలు సోషల్‌మీడియాలో దుష్ప్రచారం చేస్తున్నాయని ఆరోపిస్తున్నారు. దేశాన్ని ఎవరు అవమానించినా అలాంటివారు దోషులేనని, సాక్ష్యాలు ఉన్నట్లయితే చట్టప్రకారం చర్యలు తీసుకోవచ్చన్నారు. దేశాన్ని అమ్మగా కొలిచే సంస్కృతి మనదని చెప్పుకునే బీజేపీ, దాని అనుబంధ సంఘాలవారు సంఘటనతో ప్రత్యక్షంగా, పరోక్షంగా సంబంధం లేని తనపై ఒక దళిత మహిళ అని కూడా చూడకుండా అసభ్యకరమైన, అభ్యంతరకరమైన, రాయడానికి వీలు లేని భాషలో తిట్టారని ఆరోపించారు. తనకు మావోయిస్టులతో సంబంధం ఉన్నట్లు, ఒక వర్గానికి చెందిన వారికి మద్దతు ఇస్తున్నట్టు ఏబీవీపీ నాయకులు దుష్ప్రచారం చేస్తూ వు తీస్తున్నారని పోలీస్ కమిషనర్‌కు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి బండి సంజయ్‌తోపాటు తన ఫూర్, ఫొటోలతో సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తున్నవారిపై చర్యలు తీసుకోవాలని, వారితో తనకు ప్రాణభయం ఉందని పేర్కొన్నారు. ప్రొఫెసర్ డాక్టర్ సుజాత ఇచ్చిన ఫిర్యాదుపై న్యాయసలహా తీసుకుంటున్నామని, ఆ మేరకు చర్యలు తీసుకుంటామని పోలీస్ కమిషనర్ వీబీ కమలాసన్‌రెడ్డి తెలిపారు.

లారీ-ప్యాసింజర్ ఆటో ఢీ

» ఒకరికి తీవ్ర, ఇరువురికి స్వల్ప గాయాలు

మెట్‌పల్లి టౌన్, జనవరి 1: పట్టణంలోని భారత్ పెట్రోలు బంక్ సమీపంలో జాతీయ రహదారిపై సోమ వారం రాత్రి లారీ - ప్యాసింజర్ ఆటో ఢీకొన్న ఘటనలో ఒకరికి తీవ్ర, మరో ఇరువురికి స్వల్ప గాయాలయ్యాయి. మల్లాపూర్ మండలం మొగిలిపేట వాసులు మెట్‌పల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తమ బంధువు మృతదేహాన్ని చూడడానికి వచ్చారు. తిరుగు ప్రయాణంలో మెట్‌పల్లి నుంచి మొగిలిపేటకు వెళుతుండగా పెట్రోలు బంక్ సమీపంలో రోడ్డును దాటుతున్న ఆటో ప్రమాదవశాత్తు లారీని ఢీకొంది. ఘటనలో ఆటో ముందు భాగం పూర్తిగా నుజ్జు నుజ్జయింది. డ్రైవర్ అబిద్‌తో పాటు పిట్ల తిరుపతి, పిట్ల లక్ష్మీలకు గాయాలయ్యాయి. ఇందులో పిట్ల తిరుపతికి తీవ్రగాయాలు కాగా చికిత్స నిమిత్తం ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ఘటనపై మెట్‌పల్లి పోలీసులు పరిశీలన జరిపారు. ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.



నుజ్జునుజ్జయిన ఆటో

ఘనంగా లక్ష పుష్పార్చన...

కోరుట్ల, జనవరి 1: పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో సోమవారం లక్షపుష్పార్చనను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయంలో పలు ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలను జరిపారు. అయ్యప్ప స్వామిని ప్రత్యేక పూలతోఅలంకరించారు. కన్నులపండువగా లక్ష పుష్పార్చనను జరిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై మొక్కులు చెల్లించుకున్నారు. వేదపండితులు పాలెపు రాంశర్మ ఆధ్వర్యంలో అధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించారు. కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, మున్సిపల్ చైర్మన్ శీలం వేణుగోపాల్‌లు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు అల్లె సంగయ్యతో పాటు కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.


లక్ష పుష్పార్చనలో పాల్గొన్న ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు

రద్దయ్యే జిల్లాలేవీ.?

- పెద్దపల్లిపై ప్రభుత్వం పునరాలోచన
- సిరిసిల్ల మాత్రం ఎందుకంటున్న పెద్దపల్లి ప్రజలు
- ఉండేవి ఏవీ.. పోయేవి ఏవీ.. ప్రజల్లో చర్చ

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్)

కొత్త సంవత్సరంలో కొత్త జిల్లాల కుదింపు జరుగుతుందా.. కొత్తజిల్లాలపై పునరాలోచనలో పడ్డ ప్రభుత్వం పెద్దపల్లి జిల్లాను రద్దు చేయాలనే ఆలోచనలోఉందా.. పెద్దపల్లి మాత్రమే ఏంచేసింది..అంతకంటే చిన్నజిల్లా సిరిసిల్ల ఎందుకూ అనేవి నేడు ఉమ్మడి క రీంనగర్‌జిల్లా పరిధిలో చర్చనీయాంశాలుగా మారి ప్రజలు అన్నిచోట్ల వాటి గురించే మాట్లాడుకుంటున్నారు. తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని పది జిల్లాలను 31 జిల్లాలుగా విభజించి పాలనను ప్రజల చేరువకు తీసుకవెళ్లి వేగవంతంగా అభివృద్ధిని సాధించాలని భావించింది. కొత్తగా జిల్లాలనైతే ఏర్పాటు చేయగలిగారు కానీ కార్యాలయాలకు సరైన వసతుల కల్పనలో అవసరమైనంత మంది అధికారులను, సిబ్బందిని నియమించడంలో విజయం సాధించలేకపోయారు. దీంతో అనుకున్న విధంగా పనులు జరగకపోవడంతోపాటు కేంద్రంనుంచి కూడా కొత్త జిల్లాలకు ఇంకా ఆమోదముద్ర పడలేదు. కొన్ని జిల్లాలను కుదించాలనే ఆలోచనకు ప్రభుత్వం వచ్చినట్లు ప్రచారం జరుగుతున్నది. కనీసం ఐదు నుంచి ఏడు జిల్లాల వరకు తగ్గించాలని భావిస్తున్నట్లు సమాచారం.



● రద్దు జాబితాలో పెద్దపల్లి..?

కరీంనగర్ జిల్లాలోని నాలుగు మండలాలు భూపాలపల్లి జిల్లాలోకి, మూడు మండలాలు వరంగల్ అర్బన్ జిల్లాలోకి, హుస్నాబాద్, కోహెడ, బెజ్జంకి సిద్ధిపేట జిల్లాలోకి వెళ్లగా 47 మండలాలతోపాటు మరికొన్ని కొత్త మండలాలు ఏర్పాటు చేసి కరీంనగర్, జగిత్యాల, సిరిసిల్ల, పెద్దపల్లి జిల్లాలుగా విభజించారు. ఇప్పుడు ఈనాలుగు జిల్లాల్లో రెండు లేదా ఒక జిల్లాను తగ్గించే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. ప్రధానంగా పెద్దపల్లి జిల్లాను రద్దుచేసి ఆ జిల్లా పరిధిలోని మండలాలను జగిత్యాల, కరీంనగర్ జిల్లాల్లో విలీనంచేసే ఆలోచనలో ఉన్నట్లు చెబుతున్నారు.

● ఒప్పుకోమంటున్న ప్రజలు, ప్రజాప్రతినిధులు

జిల్లాల కుదింపును పలువురు స్వాగతిస్తున్నారు. ఆయా ప్రాం తాలకు చెందిన ప్రజలు మాత్రం తమకు కొత్త జిల్లా ఏర్పాటు చేసి ఒకవైపు కార్యాలయాల నిర్మాణ పనులు కొనసాగుతుంటే మరోవైపు జిల్లాలను రద్దు చేయాలనుకోవడం సమంజసం కాదని అభిప్రాయపడుతున్నారు. పెద్దపల్లి జిల్లా రద్దుల పద్దులో ఉన్నదని తెలియగానే ఎట్టి పరిస్థితుల్లోనూ జిల్లా రద్దును అంగీకరించవద్దని ప్రజాప్రతినిధులు చర్చించుకుంటున్నారు. ప్రస్తుతం పాత కరీంనగర్ జిల్లా పరిధిలో ఏర్పడిన నాలుగు జిల్లాల్లో అటు వ్యవసాయపరం గా, ఇటు పరిశ్రమలకు కేంద్రంగా పెద్దపల్లి జిల్లా ఉందని, ఈజిల్లాకు ఆదాయ వనరులు కూడా విస్తృతంగా ఉన్నందున దీనిని రద్దు చేయాలనే ప్రతిపాదన సరైంది కాదని ప్రజలు భావిస్తున్నారు. అంతగా జిల్లాలను తగ్గించాలనుకుంటే అతిచిన్న విస్తీర్ణంతో తక్కువ జనాభాతో ఏర్పాటు చేసిన సిరిసిల్లను తగ్గిస్తే బాగుంటుందని పెద్దపల్లి ప్రాంత ప్రజలు సూచిస్తున్నారు. నిజానికి జిల్లాల ఏర్పాటు ప్రతిపాదన వచ్చినప్పుడు కరీంనగర్, జగిత్యాల జిల్లాల ఏర్పాటుకు మాత్రమే ఆలోచన ఉండగా ఆ తర్వాత పెద్దపల్లిని, సిరిసిల్లను తెరపైకి తెచ్చి జిల్లాను ఏడు ముక్కలుగా విడగొట్టారు. దీంతో ప్రజల్లో తీవ్ర నిరసన వ్యక్తమైనా ఇప్పుడిప్పుడే సర్దుకుపోతున్నారు. రామగుండం కేంద్రంగా జిల్లా ఏర్పాటు చేయాలని వీలుకాని పక్షంలో తమ నియోజకవర్గాన్ని మంచిర్యాల జిల్లాలో కలపాలని అక్కడి శాసనసభ్యుడు సోమారపు సత్యనారాయణ జిల్లాల ఏర్పాటుకు ముందు ముఖ్యమంత్రికి విన్నవించారు.రామగుండం కేంద్రంగా జిల్లాను ఏర్పాటు చేస్తే పారిశ్రామిక జిల్లాగా ప్రగతిని సాధిస్తుందని కూడా ఆయన అప్పుడు సూచించారు.ఈప్రతిపాదనపై ఆలోచించిన సీఎం కేసీఆర్ రామగుండం కేంద్రంగా కాకుండా పెద్దపల్లి కేంద్రంగా ఏర్పాటు చేస్తే బాగుంటదనే అభిప్రాయానికి వచ్చారు.

● సిరిసిల్లపై అనుమానాలు..

ముఖ్యమంత్రి తనయుడు కేటీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న సిరిసిల్ల నియోజకవర్గ కేంద్రంగా కొత్త జిల్లాను ఏర్పాటు చేయాలనే డిమాండ్ తెరపైకి వచ్చింది. జగిత్యాల రెవెన్యూ డివిజన్‌లోని కొన్ని మండలాలను సిరిసిల్ల రెవెన్యూ డివిజన్ మండలాలను అలాగే కరీంనగర్ రెవెన్యూ డివిజన్ మండలాలను ఈ జిల్లాలో కలపాలని ప్రతిపాదించారు. కరీంనగర్, జగిత్యాల రెవెన్యూ డివిజన్ ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత రావడంతోపాటు ముఖ్యమంత్రి కుమారుడి కోసమే జిల్లాను ఏర్పాటు చేస్తున్నారని వివిధ రాజకీయపక్షాలు ఆరోపించాయి. టీఆర్‌ఎస్‌లోని కొందరు నేతలు కూడా ఈప్రతిపాదనను వ్యతిరేకిస్తూ బహిరంగ ప్రకటనలు చేశారు. దీంతో ముఖ్యమంత్రి సిరిసిల్ల జిల్లా ఏర్పాటు విషయంలో వెనక్కి తగ్గారని ప్రచారం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న సిరిసిల్ల డివిజన్ ప్రజలు ఉద్యమాలు చేపట్టారు. దీంతో చివరకు కరీంనగర్, జగిత్యాలతోపాటు పెద్దపల్లి, సిరిసిల్లను కూడా జిల్లాలుగా ఏర్పాటు చేశారు. అనూహ్యంగా మళ్లీ జిల్లాల కుదింపు వ్యవహారం తెరపైకి రావడంతో అత్యధికులు జగిత్యాల, కరీంనగర్ జిల్లాలను కొనసాగించి పెద్దపల్లి, సిరిసిల్ల జిల్లాలను రద్దుచేసి వాటిలో విలీనం చేయాలని భావిస్తుండగా ఆయా ప్రాంతాల ప్రజలు మాత్రం తమ జిల్లాలను రద్దు చేయవద్దని కోరుతున్నారు. మంత్రి కేటీఆర్ తన జిల్లాను ఎట్టి పరిస్థితుల్లోనూ వదులుకునే అవకాశం లేదని, అందుకే పెద్దపల్లి మాత్రం రద్దుల పద్దులో ఉన్నదని ప్రచారం జరుగుతున్నది.

మీకోసం

చలికి చెక్ పెట్టండిలా..

హుజూరాబాద్, డిసెంబర్ 26: పదిహేనురోజులుగా చలి వణికిస్తోంది. చిన్నా పెద్దా అన్నతేడా లేకుండా ప్రతి ఒక్కరూ గజగజ వణుకుతున్నారు. ఈ చలిలో వేడివేడిగా ఒక టీ లేదా కాఫీ.. వీలైతే నాలుగు మిర్చి బజ్జీలు ఎక్కువ మంది ఇష్టపడుతారు.ఏది పడితే అదితీసుకుంటే అనారోగ్యానికి గురికాక తప్పదు. అందుకే చలికాలంలో ఎలాంటి ఆహా ర పదార్థాలు తీసుకోవడంలో జాగ్రత్తలు వహించాలని హుజూరాబాద్ హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్ సూచిస్తున్నారు.

● పాల కూరతో సమృద్ధిగా కాల్షియం...

పాల కూర, ఆకు కూరలు చలికాలంలో ఎంతో మేలు చేస్తాయి. వీటిలో ఉండే యాంటి ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఈ కూరల్లో ఇనుము, కాల్షియం సమృద్ధిగా ఉంటాయి. రోజూ పాలకూర ఉడికించి, సూప్ ద్వారా గానీ తీసుకోవాలి.

● నువ్వులతో వేడి పుడుతుంది...

నువ్వులు తగిన మోతాదులో తీసుకుంటే శరీరానికి అవసరమైన వేడి లభిస్తుంది. వీటిల్లో కాల్షియం, ఖనిజ లవణాలు, మాంగనీసు, ఇనుము, రాగి సమృద్ధిగా ఉంటాయి. నువ్వులతో తయారు చేసినా పదార్థాలు భోజనం చేసిన తరువాత తీసుకుంటే ఆరుగుదల బాగుంటుంది. చర్మానికి తేమను అందిస్తాయ.ఇ

● వేరుశనగల్లో మిటమిటన్లు...

వేరుశనగ గింజల్లో మిటమిన్ ఇ, బీ3 ఉంటాయి. గుండెకు మేలు చేసే మోనోశాచ్యురేటెడ్ ప్యాట్లు సమృద్ధిగా ఉంటాయి. గుండెకు మేలు చేస్తాయి. ఈ గింజల్లో నూనె శాతం ఎక్కువగా ఉంటుంది. చర్మంలో తేమ శాతాన్ని పెంచుతాయన్నారు.

● దానిమ్మతో రక్త కణాలవృద్ధి...

ఇందులో ఖనిజ లవణాలు, యాంటి ఆక్సిడెంట్లు, ఫాస్పరస్ సమృద్ధిగా ఉంటాయి. ఇవి రోగ నిరోధశక్తిని పెంచుతాయి. అనారోగ్య సమస్యలను దూరం చేస్తాయి.

● జొన్నలతో కండరాల కదలిక...

చలికాలంలో ఆరోగ్యాన్ని జాగ్రత్తగా పరిరక్షించుకోవాలి. ఈ కాలంలో అనేక రుగ్మతలు దరిచేరే అవకాశం ఉంటుంది. వారంలో కనీసం ఒక్కసారైన జొన్నలను తీసుకోవాలి. ఇందులో ఉండే కాల్షియంతో కండరాల కదలికలు చక్కగా ఉంటాయి. ఒళ్లు నొప్పులు దూరమవుతాయి. జొన్నతో చేసే ఆహార పదార్థాలు అల్లం చట్నితో కలిపి తీసుకుంటే రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. సీజనల్ వ్యాధులు దూరంగా ఉంటాయి.


హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్

రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్రగాయాలు

చందుర్తి, జనవరి 1: మండలంలోని మూడపల్లి గ్రామ శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో బీహార్‌కు చెందిన వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. గ్రామస్థుల కథనం ప్రకారం బీహార్‌కు చెందిన సంతోష్ అనే వ్యక్తి ద్విచక్ర వాహనంపై వేములవాడ వైపుకు వస్తుండగా అదుపుతప్పి కిందపడ్డాడు. దీంతో ముఖానికి తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు 108కు సమాచారం అందించగా చికిత్స నిమిత్తం సిరిసిల్ల ఏరియా ఆస్పత్రికి తరలించారు.ఈసంఘటనపైవిచారణ జరుపుతున్నట్లు ఎస్‌ఐ మల్లేశం గౌడ్ తెలిపారు.


గాయపడ్డ ద్విచక్ర వాహనదారుడు

'రైతుబంధు' అమలులో ప్రభుత్వం విఫలం

- రబీ నుంచే రైతులకు రూ.4 వేలు చెల్లించాలి... సీఎల్పీ ఉపనేత జీవన్‌రెడ్డి

జగిత్యాల, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): రైతుబంధు పథకం కింద వడ్డీ లేకుండా 75 శాతం మేరకు రుణాలు పొందే అవకాశం ఉన్నప్పటికీ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ఆ పథకం రైతులకు ఉపయోగపడటం లేదని సీఎల్పీ ఉపనేత, జగిత్యాల ఎమ్మెల్యే టి.జీవన్ రెడ్డి ఆరోపించారు. సోమవారం జగిత్యాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి మండల కేంద్రాల్లో గోదాములు నిర్మిస్తున్నామని ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటుందని, ఏ గోదాంలోనైనా ఒక క్వింటాల్ ధాన్యాన్ని రైతులు నిల్వ చేసుకున్నారా అని ప్రశ్నించారు. సన్నరకంవరిధాన్యానికి క్వింటాల్‌కు రూ.1700 నుంచి రూ.1800లకే రైతులు విక్రయించుకున్నారని, ఇప్పుడు రూ.2400లకు పెరిగిందని, రైతుబంధు పథకం అమలు జరిగితే ఒక్కో క్వింటాల్‌కు రైతుకు రూ.600 లాభం జరిగేదన్నారు. పత్తి పంట మద్ధతు ధర రూ.4350 ఉన్నప్పటికీ, ప్రభుత్వ పర్యవేక్షణ లేకపోవడంతో రూ.3 వేల నుంచి రూ.3500లకే రైతులు అమ్ముకున్నారని, ఇప్పుడు ధర రూ.5500లకు పెరిగిందని, దళారుల వ్యవస్థ రైతులను దెబ్బ తీస్తుందన్నారు. 24 గంటలు కరెంట్ ఇస్తున్నామని గొప్పలు చెబుతున్నారని, నిజానికి భూగర్భ జలాలు పడిపోయి 7 గంటలు కూడా మోటార్ నడిచే పరిస్థితి లేదని, ప్రభుత్వ నిర్ణయం వల్ల రైతులకు ఒరిగేదేమీ లేదన్నారు. దోమపోటుతో నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.4 వేలు అందించాలని డిమాండ్ చేసిన ఆయన ఈరబీ నుంచే ఎకరాకు రూ.4 వేలు అందించాలన్నారు. విద్యుత్ మోటార్ల సర్వీస్ ఛార్జ్ ఆరు మాసాలకుగాను రూ.180 చెల్లించాల్సి ఉండగా, ఏకమొత్తంలో రూ.360 చెల్లించాలనిఅధికారులు ఒత్తిడి పెం చుతున్నారని, చెల్లించని చోట్ల ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నారని అన్నారు. ఆటోమేటిక్ స్టార్టర్లను తొలగించాలని పేర్కొంటున్నారని, నిజానికి 24 గంటలు కరెంట్ ఇస్తే స్టార్టర్లు, మోటార్లు కాలిపోతాయని, రైతే స్వచ్ఛందంగా తొలగించుకుంటాడని తెలిపారు. జగిత్యాల జిల్లాలో రబీలో రూ.523 కోట్ల రుణాలు రైతులకు అందాల్సి ఉండగా, డిసెంబర్ 31నాటికి రూ.124 కోట్లు మాత్రమే ఇచ్చారని, రుణాలు అందకపోవడంతో పంటల బీమా పథకానికి రైతు నోచుకోలేకపోతున్నాడన్నారు.పెట్టుబడి కోసం రుణాలు కావాలని, ఇవేమీ పట్టించుకోకుండా ప్రభుత్వం 24 గంటల కరెంట్ ఇవ్వడం వల్ల రైతుకు ఒరిగేదేమీ లేదని అన్నారు. ఈ సమావేశంలో బల్దియా చైర్ పర్సన్ విజయలక్ష్మి, మాజీ చైర్మన్ గిరి నాగభూషణం, నేహాల్, రియాజ్, పూర్ణచందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న జీవన్‌రెడ్డి

కోరుట్లలో నిత్య జనగణమన

- రెపరెపలాడిన 101 జాతీయ జెండాలు
- హాజరైన పుర ప్రజలు, వ్యాపార, వర్తక వర్గాలు
- తెలుగు బుక్ ఆఫ్ రికార్డుల్లో చోటు

కోరుట్ల, జనవరి 1: కోరుట్ల పట్టణంలో నిత్యం ఆలపిం చడానికి పట్టణ కిరాణ వర్తక సంఘం శ్రీకారం చుట్టింది. సోమవారం జనవరి ఒకటో తేదీన పట్టణంలోని జాతీయ రహదారి వెంట 101 త్రివర్ణ పతాకాలను ఎగురవేసి నిత్య జనగణమన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, పుర ప్రముఖులు, వర్తక, వాణిజ్య, వ్యాపార వర్గాలు ప్రారంభించారు. పటణంలోని జాతీయ రహదారిపై వేలాదిగా తరలివచ్చిన ప్రజలు, ప్రముఖులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, నాయకుల హర్షధ్వనాల మధ్య 101 జాతీయ జెండాలను ఆవిష్కరించారు. స్వాతంత్ర్య పోరాటంలో అమరులైన వారికి నివాళులర్పించారు. పట్టణంలోని ప్రధాన వీధుల్లో ఏర్పాటు చేసిన మైకులతో ఉదయం 9 గంటలకు మొదటగా 20సెకన్ల పాటు మిలటరీ బ్యాండ్ సంగీతం వినిపిస్తుంది. అనంతరం 50సెకన్ల పాటు జాతీయ గీతాలాపన ఆరంభం కానుంది. దీంతో ఎక్కడి ప్రజలు అక్కడే రోడ్డు పక్కలనిల్చుని జాతీయగీతం ఆల పించనున్నారు. కాగా జాతీయ పండుగలా జరిగిన నిత్య జనగణమన కార్యక్రమానికి జాతీయ సమరస వేదిక అధ్యక్షుడు అప్పాల ప్రసాద్ హాజరై ప్రజలకు దేశభక్తిపై వివరించారు. ఇదిలా ఉండగా జాతీయ గీతంతో పాటు కోరుట్ల పట్టణంపై ప్రత్యేకంగా రూపొందించిన సీడీని ఎమ్మెల్యేతో పాటు పలువురు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రజల్లో అవగాహన కల్పించడానికి వాసవి గ్రేటర్ కోరుట్ల ఆధ్వర్యంలో కిరాణ వర్తక సంఘం అధ్యక్షుడు చిద్రాల అశోక్‌కు హెల్మెట్‌ను బహుకరించి ప్రజలకు హెల్మెట్ వినియోగంపై అవగాహన కల్పించారు.



జనగనమణ సీడీలను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావ

- తెలుగు బుక్ ఆఫ్ రికార్డులో చోటు

ప్రపంచంలో ఇది వరకు ఎక్కడా ఒకే చోట 101 జాతీయ జెండాలను ఆవిష్క రించిన రికార్డు లేదు. దీంతో కోరుట్ల పట్టణం ప్రతిష్టాత్మకమైన తెలుగు బుక్ ఆఫ్ రికార్డుల్లో చోటు సంపాదించుకొని రికార్డు కైవసం చేసుకుంది. తెలుగు బుక్ ఆఫ్ రికార్డు ప్రతినిధులు సోమవారం కిరాణవర్తక సంఘ నాయకులకు మెమోంటోను అందించి అభినందించారు. దీంతో పాటు లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్‌కు కూడా సిఫార్సు చేసినట్లు ప్రకటించారు.


కోరుట్లలో రెపరెపలాడుతున్న జాతీయ జెండాలు

పురాతన చరిత్ర కలిగిన ఏకైక దేశం భారతదేశం...

- జాతీయ సమరస వేదిక అధ్యక్షుడు అప్పాల ప్రసాద్

ప్రపంచంలోనే అతిపురాతన చరిత్ర కలిగిన ఏకైక దేశంగా భారతదేశం విరాజిల్లుతోందని జాతీయ సమరస వేదిక అధ్యక్షుడు అప్పాల ప్రసాద్ వ్యాఖ్యానించారు. నిత్య జనగణమన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రస్తుత కాలంలో ప్రపంచంలో సుమారు 80 నుంచి 83 దేశాలు భారతదేశంతో స్నేహం చేయడానికి సిద్ధంగాఉన్నాయని పేర్కొన్నారు. విదేశీయులు మనదేశానికి వస్తే ఇది ఒక దేశం కాదని, భారతదేశంలో ఎన్నో దేశాలు ఉన్నాయని ఆశ్చర్యానికి గురవుతారని తెలిపారు. భారతదేశంలో మాత్రం వేల కులాలు, మతాలు కలిగిన వ్యక్తులు ఉంటారని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు మా ట్లాడుతూ కోరుట్ల పట్టణంలో జాతీయ సమైఖ్యతకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ చైర్మన్ లోక బాపురెడ్డి, కోరుట్ల మున్సిపల్ చైర్మన్ శీలం వేణుగోపాల్, వైస్ చైర్మన్ ఎండీ రఫియోద్దీన్, మెట్‌పల్లి డీఎస్పీ మల్లారెడ్డి, ఎస్‌ఐ రవికుమార్, తహసీల్దార్ సత్యనారాయణ, మున్సి పల్ కమిషనర్ వాణిరెడ్డి, ఏఎంసీ చైర్మన్ సింగిరెడ్డి నా రాయణరెడ్డి, కిరాణ వర్తక సంఘం అధ్యక్షుడు చిద్రాల అశోక్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు బాజోజి భాస్కర్, ప్రధాన కార్యదర్శి ఇందూరి సత్యం తదితరులు పాల్గొన్నారు.

కొలనూరులో శ్రీకారం...

- ప్రజల సంస్కారం గొప్పది.. కలెక్టర్ కృష్ణభాస్కర్

ఆంధ్రజ్యోతి-సిరిసిల్ల/కోనరావుపేట జనవరి 1: జాతీయ గీతాన్ని పాడుతుంటే మదిలో జాతీయత పొంగి పోర్లుతుంది. అంగ్ల సంవత్సరం తొలిరోజున సోమవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం కొలనూర్ గ్రామ ప్రజలు జిల్లాలోనే సరికొత్త సంప్రాదాయానికి నాంది పలికారు. నిత్యం జనగణమనను అలపించే ఏర్పాట్లను చేశారు. స్వాంతంత్ర్య సమరయోధుల త్యాగాలు, ప్రజల్లో దేశభక్తిని పెంపొందించే దిశగా చేపట్టిన నిత్య జనగణమనకు జిల్లా కలెక్టర్ కృష్ణభాస్కర్ ప్రారంభించారు. సోమవారం కొలనూర్ గ్రామ పంచాయితీ అవరణలో జాతీయ పతాకాన్ని కలెక్టర్ కృష్ణభాస్కర్ ఆవిష్కరించి జనగణమన అలాపన చేశారు. ఈసందర్భంగా కలెక్టర్ కృష్ణ భాస్కర్ మాట్లాడుతూ నిత్య జనగణమన అలాపనకు జిల్లాలోని తొలిగ్రామంగా కొలనూర్ నిలవడం అభినంద నీయమని అన్నారు. జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్X అకునూరి శంకరయ్య, డీపీఆర్వో ధశరథం తదితరులు మాట్లాడారు. అన్నారు. స్ఫూర్తిగా తీసుకోని మరో రెండు గ్రామాల సర్పంచX లు ముందుకు వచ్చారు. కార్యక్రమాన్ని తమ గ్రామాలో ప్రారంభిస్తామన్నారు.


జెండాను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ కృష్ణభాస్కర్

పల్లెపల్లెకూ తెదేపా పరిశీలకుల నియామకం

హైదరాబాద్,జనవరి1 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 18 నుంచి నిర్వహించే పల్లెపల్లెకు తెలుగుదేశం కార్యక్రమాన్ని పర్యవేక్షించేందుకుగాను 17 పార్లమెంటు నియోజకవర్గాలకు పరిశీలకులను టీడీపీ- టీఎస్ అధ్యక్షుడు ఎల్.రమణ నియమించారని పార్టీ కార్యక్రమాల కమిటీ కన్వీనర్ జి.బుచ్చిలింగం సోమవారం తెలిపారు. ప్రతీ రెండు పార్లమెంటు నియోజకవర్గాలకు ఒక నాయకుడిని సమన్వయకర్తగా నియమించారని పేర్కొన్నారు.పెద్దపల్లి నియోజకవర్గానికి బీఎX రెడ్డి, కరీంనగర్‌కు వంగాల స్వామిగౌడ్, నిజామాబాద్‌కు బొల్లంమల్లయ్యయాదవ్‌ను పరిశీలకులుగా నియమించారు. సమన్వయకర్తలుగా ఆదిలాబాద్, పెద్దపల్లి- ఎండీతాజుద్దీన్, కరీంనగర్, నిజామాబాద్- బొట్ల శ్రీనివాస్‌ను నియమించారు.

అమరుల త్యాగఫలమే తెలంగాణ

- నాగరాజు ఉద్యమ స్ఫూర్తే ఆదర్శం
- మంత్రి ఈటల రాజేందర్

మంథని, జనవరి 1: ఎందరో అమరవీరుల త్యాగ ఫలమే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగిందని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. స్థానిక బస్టాండ్ ముందు ప్రధాన రహదారిపై ఎమ్మెల్యే పుట్ట మధు ప్రత్యేక శ్రద్ధతో ఏర్పాటు దివంగత టీఆర్‌ఎస్ నేత గుండానాగరాజు విగ్రహాన్ని ఎమ్మెల్యే మధుతో కలిసి మంత్రి ఈటల రాజేందర్ సోమవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఉద్యమ సమయంలో గుండా నాగరాజు మంథనిలో చేసిన అనేక పోరాటాలు అందరికి ఆదర్శమన్నారు. అనుకొని పరిస్థితితుల్లో అమరుడైన గుండా నాగరాజు కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఇప్పటికే ఆదుకున్నామని, ప్రభుత్వం పరంగా భవిష్యత్‌తో కూడ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే పుట్ట మధు మాట్లాడుతూ.. అతని కుటుంబానికి ఇచ్చిన మాట మేరకు నాగరాజు విగ్రహాన్ని ఏర్పాటు చేయించామన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ పుట్ట శైలజ, ఎంపీపీ ఏగోళపు కమల, జెడ్పీటీసీ మూల సరోజన, పీఏసీఎస్, ఏఎంసీ చైర్మన్లు అక్కేటి అనంతరెడ్డి, ఆకుల కిరణ్, టీఆర్‌ఎస్ నేతలు ఏగోళపు శంకర్ గౌడ్, తగరం శంకర్‌లాల్, ఆకుల శ్రీనివాస్, కొండ శంకర్, బిట్టు శ్రీను, సురేష్, గట్టయ్య, సమ్మయ్య, ఆర్యవైశ్య సంఘం నేతలు, నాగరాజు కుటంబ సభ్యులు పాల్గొన్నారు.


నాగరాజు విగ్రహాన్ని అవిష్కరించిన మంత్రి ఈటల రాజేందర్

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 2, 4, 9

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): రియల్ ఎస్టేట్, గృహనిర్మాణ రంగాల వారు పెద్దల సహకారంతో సత్ఫలితాలు సాధిస్తారు. కుటుంబ పెద్దల విషయంలో శుభపరిణామాలు సంభవం. బదిలీలు, మార్పులకు ప్రోత్సాహకరం.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): విద్యార్థులు పట్టుదలతో వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లు, ఏజెన్సీలు, రవాణా రంగాల వారికి శుభప్రదం. కొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి. చర్యలు, మెయిల్స్ ఉల్లాసం కలిగిస్తాయి.

మిథునరాశి: (మే21-జూన్21): వడ్డీలు, అడ్వాన్సులు, పారితోషికాలు అందుకుంటారు. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. అవసరానికి డబ్బు సర్దుబాటవుతుంది. పెట్టుబడులు లాభిస్తాయి. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): కొత్త పరిచయాలు ఏర్పడతాయి. జనసంబంధాలు విస్తరించుకునేందుకు ప్రయత్నిస్తారు. సంకల్పం నెరవేరుతుంది. భాగస్వామ్యాలపై కీలక నిర్ణయాలు తీసుకుంటారు. శ్రీవారు, శ్రీమతి గురించి ఆలోచిస్తారు.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): ఆరోగ్యంపై దృష్టి సారిస్తారు. ఆస్పత్రులు సందర్శిస్తారు. విందు వినోదాల్లో పాల్గొంటారు. రాజకీయ, సినీ, ఆధ్యాత్మిక, సేవా రంగాల వారు కొత్త ప్రాజెక్టులు చేపడతారు. గతం నెమరు వేసుకుంటారు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): షాపింగ్, సమావేశాలు, బృందకార్యక్రమాలు ఉల్లాసం కలిగిస్తాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం. పెట్టుబడులు లాభిస్తాయి. ప్రేమానుబంధాలు బలపతాయి. మ్యూచువల్ ఫండ్స్, బ్యాంకు లావాదేవీలకు అనుకూలం.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): వృత్తి, వ్యాపారాల్లో మార్పులు ఉల్లాసం కలిగిస్తాయి. లక్ష్య సాధనలో పైఅధికారులు, ప్రముఖులు సహకరిస్తారు. గౌరవ పదవులు అందుకుంటారు. కుటుంబ వ్యవహారాలు ఉల్లాసం కలిగిస్తాయి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): టీచర్లు, రిప్రజెంటేటివ్‌లు, రవాణా రంగాలకు చెందిన వారికి ప్రోత్సాహకరం. దూరంలో ఉన్న వ్యక్తుల నుంచి కీలక సమాచారం లభిస్తుంది. సోదరీ సోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): పెట్టుబడులు లాభిస్తాయి. రుణాలు, అడ్వాన్సుల కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. వాయిదాలపై విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. ఆర్థిక విషయాల్లో గత అనుభవం తోడ్పడుతుంది. దాన ధర్మాలకు వెచ్చిస్తారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు సంభవం. ప్రత్యర్థులపై విజయం సాధిస్తారు. స్పెక్యులేషన్లు లాభిస్తాయి. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. సంకల్పం నెరవేరుతుంది.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): వైద్యం, పరిశ్రమలు, వ్యవసాయం, హోటల్ రంగాల వారు గత అనుభవంతో లక్ష్యాలు సాధిస్తారు. విందు వినోదాలు, పర్యటనలు సాంత్వన కలిగిస్తాయి. యోగ ధ్యానాలపై దృష్టి సారిస్తారు.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): చిన్నారులు, ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. విద్యా సంస్థలతో పనులు పూర్తవుతాయి. ప్రేమానుబంధాలు బలపడతాయి.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ


తేట తెలుగు

కనికరం = దయ
జిత్తు = మాయ
అర్కుడు = సూర్యుడు
మదం = గర్వం

పదవృత్తం

పదాల ఆధారంగా వృత్తాన్ని తెలుగులో పూరించండి

1.మురళి
2. నివాసం
3. అప్పు
4. క్షామం
5. తటాకం
6. భారం



పద్యం

తప్పులెన్నువారు తండోప తండంబు
లుర్వీజనులకెల్ల నుండు తప్పు
తప్పులెన్నువారు తమతప్పు లెరుగరు
విశ్వదాభిరామ వినుర వేమ

భావం: ఎదుటివారిలో తప్పులు వెతికేవారు కోకొల్లలు. కానీ వారు తమ తప్పును మాత్రం గ్రహించలేరు.

చుక్కలు కలపండి





అది అంతు చిక్కని రహస్యం. ఆ బావిలో నుంచి నీరు ఊటలా వస్తూనే ఉంటుంది. ఆ నీటిని కొలిస్తే సెకనుకు 640 లీటర్ల నీరు ఉబికి వస్తున్నట్లుగా తేలింది. జాకబ్స్ వెల్‌గా పిలిచే ఈ బావి టెక్సాస్‌లో ఉంది.

ఆ బావి... ఓ రహస్యం

ఆ బావి ఉండేది నాలుగు మీటర్ల వ్యాసార్ధమే. అయితే ఏం? అందులో నుంచి నిమిషానికి కొన్ని వేల గ్యాలన్ల నీరు బయటకు వస్తూనే ఉంటుంది. ఇందులో నీరు స్వచ్ఛంగా, చల్లగా ఉంటుంది. థ్రిల్‌ను కోరుకునే వారు ఇక్కడికి వచ్చి డైవింగ్ చేస్తుంటారు. సూర్యకిరణాలు పడుతున్నప్పుడు బావిలో నీరు స్వచ్ఛంగా మెరిసిపోతూ ఉంటుంది. ఈ బావిని 1850లో గుర్తించారు. ఇప్పుడిది ప్రముఖ పర్యాటక ప్రదేశంగా పేరొందింది. చిన్నా పెద్దా తేడా లేకుండా అందరూ ఇక్కడ ఈత కొట్టడానికి వస్తుంటారు.



గుహల్లో మర్మం

బావి లోతెంత? నీళ్లు ఎక్కడి నుంచి వస్తున్నాయి? ఈ రహస్యాలను ఛేధించాలని కొంత మంది గజ ఈతగాళ్లు(డైవర్లు) ప్రయత్నించారు. కానీ ఆ ప్రయత్నంలో వాళ్ల ప్రాణాలు కోల్పోయారు. రహస్యం మాత్రం వీడలేదు. ఇప్పటి వరకు ఆ రహస్యం ఛేధించే క్రమంలో ఎనిమిది మంది డైవర్లు చనిపోయారు. కొంత మంది డైవర్లు ఈ బావి అడుగు భాగంలో నాలుగు గుహలున్నట్లు గుర్తించారు. మూడు గుహల్లోకి డైవర్లు వెళ్లి రాగలిగారు. నాలుగో గుహ మాత్రం చాలా ఇరుకుగా ఉన్నట్లు గుర్తించారు. సున్నపురాళ్లతో ఈ గుహ చాలా అందంగా ఉంటుందట. అందుకే ఈ ఛాంబర్‌ను 'వర్జిన్ కేవ్'గా పిలుస్తున్నారు. ఈ బావిలో దూకితే ఏదో స్ప్రింగ్ నెట్టినట్టుగా పైకి నెట్టబడుతారట. బావిలో దూకినా రెండు అడుగులకు మించి లోపలకు వెళ్లలేరట. నీటి ఒత్తిడి అలా ఉంటుందట.



నీళ్లు ఆగిపోయాయి!

జాకబ్స్ వెల్‌లో నుంచి నీటి ప్రవాహం ఒకసారి ఆగిపోయిందట. మొదటిసారి 2000 సంవత్సరంలో నీళ్లు రావడం నిలిచిపోయిందట. దీన్ని వేకప్ కాల్‌గా పర్యావరణ వేత్తలు అభివర్ణించారు. పర్యావరణ పరిరక్షణకు నడుం బిగించకపోతే నీటి కొరత ఏర్పడుతుందనే దానికి ఇది సూచనగా భావించారు. మళ్లీ 2008లో ఒకసారి వాటర్ ఫ్లో ఆగిపోయింది. జాకబ్స్ వెల్ వంటి సున్నితమైన పర్యావరణ హితమైన ప్రదేశాలను భావితరాల కోసం సంరక్షించాలని పర్యావరణ ప్రేమికులు కోరుకుంటున్నారు.

జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి


1. sent ▶ ....
2. stew ▶ ....
3. seat ▶ ....
4. ster ▶ ....
5. tvse ▶ ....

సామెతలు

అత్తమీద కోపం దుత్త మీద చూపినట్లు!

విత్తు ఒకటేస్తే చెట్టు ఒకటి మొలుస్తుందా!

దారి కనుక్కోండి



చెప్పగలరా?

నేను ఆరక్షరాల ఆంగ్ల పదాన్ని. నాలో మొదటి మూడు అక్షరాలు కలిపితే కళ అని అర్థం, అలా 2,1,3- ఎలుక, 5,3,1,2- నక్షత్రం, 5,4,6- కూర్చోండి అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

సూక్తి

మీరెలా ఆలోచిస్తే అలాగే తయారవుతారు. బలహీనులని భావిస్తే బలహీనులే అవుతారు. శక్తిని స్మరిస్తే శక్తిమంతులే అవుతారు.

- స్వామి వివేకానంద



పొడుపు కథలు


తోకలేని పిట్ట తొంబై ఆమడలు తిరిగింది.

ఇల్లంతా తిరిగి మూలన కూర్చుంటుంది. ఏమిటది?

నోరు తిరుగుతోందా?

Larry Hurley, a burly squirrel hurler, hurled a furry squirrel through a curly grill.

కింది బొమ్మలోని ఐదు తేడాలను గుర్తించండి



జవాబులు

జంతర్‌మంతర్ : 1. nest 2. west 3. east 4. rest 5. vest
పదవృత్తం : 1.వేణువు 2. నెలవు 3. అరువు 4. కరువు 5. చెరువు 6. బరువు
చెప్పగలరా? : ARTIST
పొడుపు కథలు : ఉత్తరం, చీపురు



జగిత్యాల రూరల్/సిరిసిల్ల రూరల్, జనవరి 1: కల్లుగీత వృత్తినే నమ్ముకొని వాటిపైనే ఆధారపడి జీవిస్తూ కుటుంబాలను పోషించుకుంటున్న గీత కార్మికులు తాటి చెట్లు ఎక్కేటప్పుడు ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పో తున్నారు. మరి కొందరు తీవ్ర గాయాలకు గురై వికలాం గులుగా మారుతున్నారు. ఈ విషయాన్ని గమనించి ఆ యు వకులు చలించిపోయారు. ప్రమాదాలను నివారించే విధంగా యంత్రాన్ని రూపొందిం చాలనుకున్నారు. దీని కోసం మూడు సంవత్సరాలు నిర్విరా మంగా కృషి చేశారు. హైదరాబాద్‌లోని సర్వాయి పాపన్న ఆర్గనై జేషన్ టీమ్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌కు చెందిన యువ శాస్త్ర వేత్త శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో 10 మంది కలిసి ట్రీ క్లైంబర్ (తాటి చెట్టు ఎక్కే పరికరం)ను రూపొందించారు. యంత్రాన్ని తయారు చేసే ముందు కొబ్బరి చెట్లను ఎక్కి కాయలు కోసేందుకు తమిళనాడు, కేరళ రాష్ట్రాలలో కార్మికులు వినియోగిస్తున్న యంత్రాలను పరిశీలించారు. వాటిని తాటిచెట్లు అనుగుణంగా తయారు చేశారు. ఈ యంత్రాన్ని తొలిసారిగా రంగారెడ్డి జిల్లాలో వినియోగించారు. అక్కడి గీత కార్మికులు సంతృప్తి వ్యక్తం చేశారు. దీంతో ఇతర జిల్లాల్లో యంత్రాలపై అవగాహన కల్పిస్తూ అందిస్తున్నారు. ఈ యంత్రాన్ని త్వరలోనే మార్కెట్‌లోకి తీసుకురానున్నారు.



తాటిచెట్టు ఎక్కడం

ఇక సులువు...

- గీత కార్మికుల కోసం ట్రీ క్లైంబింగ్ యంత్రం
- ప్రమాదాల నివారణకు తయారు చేసిన యువకులు
- వినియోగంపై శిక్షణ



ట్రీ క్లైంబర్‌తో తాటి చెట్టు ఎక్కుతున్న జగిత్యాల జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు చంద్రశేఖర్ గౌడ్ (ఫైల్)

పని చేసే విధానం...

ట్రీ క్లైంబర్ పరికరం 4.5 కిలోల బరువు ఉంటుంది. ట్రీ క్లైంబర్ కూర్చోవడానికి ఒక సీట్ కలిగి ఉండి వెనుక వైపు ఒక బెల్టును అమర్చారు. తాటి చెట్టు ఎక్కడానికి రూపొందించిన ట్రీ క్లైంబర్ కింద ముకుతాడు, పైన ముకుతాడు అల్యూమీనియం మెటల్ బాడీతో తయారు చేశారు. గాలి వీస్తున్నప్పుడు, వర్షం పడుతున్నపుడు కూడా గీత కార్మికునికి పూర్తి రక్షణగా ఉంటుంది. దీనికి మూడు రకాల రక్షణ కవచాలు ఏర్పాటు చేశారు. తాటి చెట్టు ఎక్కే సమయంలో పైన ముకుతాడు, కింది ముకుతాడు అల్యూమీనియంతో ఏర్పాటు చేశారు. ఒకవేళ కింది ముకుతాడు తెగితే పైన ముకుతాడు రక్షణగా నిలుస్తుంది. మూడో రక్షణ కవచంలాగా సీలు బెల్టు రూపొందించారు. దీని ధర 6,500 రూపాయలు ఉంటుంది.

త్వరలోనే మార్కెట్‌లోకి..


ట్రీ క్లైంబర్ యంత్రంతో పలు జిల్లాలో ట్రయల్ రన్ నిర్వహించారు. సుమారు రెండు వేల మంది గీత కార్మికులు ఈ యంత్రాన్ని పరీక్షించి సంతృప్తి వ్యక్తం చేశారు. 2018 జనవరి లేదా ఫిబ్రవరిలో ఎక్సైజ్ శాఖ మంత్రి పద్మారావు గౌడ్ చేతులమీదుగా ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తున్నారు.



ప్రమాదాల నివారణకు దోహదం...

జి నరేష్ గౌడ్, లక్ష్మీపూర్

తాటి చెట్టు ఎక్కే పరికరం యువ శాస్త్రవేత్తలు అధునాతన హంగులతో రూపొందించడం హర్షించదగ్గ విషయం. ట్రీ క్లైంబర్ పరికరంతో తాటి చెట్టు ఎక్కి, దిగే సమయంలో ప్రమాదాలు జరుగకుండా ట్రీ క్లైంబర్ పరికరం దోహదపడుతుంది.



ప్రభుత్వం ఉచితంగా అందించాలి..

ఆదిపెల్లి శ్రీనివాస్‌గౌడ్, సిరిసిల్ల

తాటిచెట్లపైనే ఆధారపడి కల్లుగీసుకొని కుటుంబాలను పోషించుకుంటున్న గీత కార్మికులు ప్రమాదాలకు గురికాకుండా తయారు చేసిన యంత్రాలను ప్రభుత్వమే కొనుగోలు చేసి గీత కార్మికులకు ఉచితంగా అందించాలి. పూర్వ కాలం నుంచి సైకిల్ టైర్లతో తయారు చేసిన మోకుల తోనే తాటిచెట్లు ఎక్కుతుండగా ప్రమా దాలు జరుగుతున్నాయి. నివారణ కోసం యువకులు తయారు చేసిన వాటిని గీత కార్మికులకు అందించాలి.



రూ.6,500లకే ...: వెంకటేశ్‌గౌడ్, తయారీ దారుడు

తాటిచెట్లు ఎక్కుతూ నిత్యం ప్రమాదాలకు గురవుతున్న గీత కార్మికులు ప్రమాదాలకు గురికాకుండా ఉండేందుకు కొబ్బరి చెట్లు ఎక్కే యంత్రాల మాదిరిగానే తాటిచెట్టు ఎక్కి కల్లు గీసే యంత్రాన్ని మరో ముగ్గురు స్నేహితులతో కలిసి తయారు చేశాం. పురాతన పద్ధతిలోనే గీత కార్మికులు మోకుల సహాయంతో తాళ్లు ఎక్కు తుండగా నేటి యువతరం తాటి చెట్లు ఎక్కి కల్లు గీసేందుకు వీలుగా వీటిని తయారు చేస్తున్నాం. ముందుగా ఇనుముతో తయారు చేయగా అధిక బరువు వల్ల ఎక్కడం ఇబ్బందిగా ఉండడంతో అల్యూమీనియంతోయంత్రాన్ని తయారు చేసి 6,500 రూపాయలకే అందిస్తూ ఎక్కి దిగే విధానంపై అవగాహన కల్పిస్తున్నాం.

కుల వృత్తిని అభివృద్ధి చేసే దిశగా...: శ్రీనివాస్ గౌడ్, తయారీదారుడు

గీత కార్మికులు తాటి చెట్టు ఎక్కి, దిగే సమయంలో యేటా 1400 మందికి ప్రమాదాలు జరిగి క్షతగాత్రులు అవుతున్నారు. గీత కార్మికులకు జరుగుతున్న ప్రమాదాలు నివారించేందుకు భావితరాలకు భరోసా కల్పించడానికి ట్రీ క్లైంబర్‌ను తయారు చేశాం. ఇది పూర్తిగా రక్షణ కవచంలా పని చేస్తుంది. త్వరలోనే మార్కెట్‌లో అందుబాటులోకి వస్తుంది.



విద్యార్థినులకు నోట్‌బుక్స్ అందజేస్తున్న రాజన్న సిరిసిల్ల కలెక్టర్ కృష్ణభాస్కర్





కరీంనగర్ కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్‌కు శుభాకాంక్షలుతెలుపుతున్న మేయర్ రవీందర్‌సింగ్, జేసీ బద్రి శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ శశాంక



కేక్ కట్ చేస్తున్న జగిత్యాల కలెక్టర్ శరత్



కేక్ కట్ చేస్తున్న కరీంనగర్ సీపీ కమలాసన్‌రెడ్డి

నూతన సంవత్సర సంబురాలు..

నూతన సంవత్సర వేడుకలు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరిగాయి.. ఈ సందర్భంగా కరీంనగర్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్లు క్యాంపు కార్యాలయాల్లో కేకులు కట్ చేయగా ఆయా అధికారులు, ప్రజా ప్రతినిధులు వారిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కరీంనగర్‌లో సీపీ కమలాసన్‌రెడ్డి, రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ విశ్వజిత్ నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్నారు. గ్రామాల్లోని యువత నృత్యాలు చేస్తూ ఆనందోత్సాహాల మధ్య నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు.



ధర్మపురిలో చీఫ్ విప్ కొప్పుల ఈశ్వర్ పూజలు



జగిత్యాల ఎమ్మెల్యే జీవన్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న తహసీల్దార్లు



దుబ్బ రాజన్న ఆలయం వద్ద దర్శనానికి భక్తుల క్యూ



పెద్దపల్లిలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి,



సిరిసిల్ల ఎస్పీ విశ్వజిత్ కంపాటికి శుభాకాంక్షలు తెలుపుతున్న పోలీసు అధికారులు



పైవింక్లయిన్ కాలనీలో కేక్‌కట్ చేస్తున్న జీఎం విజయపాల్‌రెడ్డి, సీఐ కృష్ణ

విజయవంతమైన 2వ వారం



శాంతి 70 ఎ/సి - నారాయణగూడ 11.15,2.15,6.00,9.15

అర్జున్ - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30

ప్రశాంత్ - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15

PRASADS	10.00,3.30,8.40,11.15	Cinemas AMEERPET	11.15,8.00,10.40	T	ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ - 2.00,9.00	Cinetown	మియాపూర్ - 2.30,6.00,9.15
PVR INORBIT MALL	10.40,5.25,8.10,10.50	Cinemas SHAMEERPET	శామీర్‌పేట్ - 1.30,7.30	ASIAN CINE SQUARE UPPAL	10.45,1.50,4.50,7.40,10.40	TIVOLI	సికింద్రాబాద్ - 2.00,4.45,10.40
PVR RK COMPLEX	బంజారాహిల్స్ - 1.50,10.50	Cinépolis KUKATPALLY	ఎ/సి - 11.10,4.50,10.30	CINEPRIDE	11.30,2.45,6.30,9.45	HVK MULTIPLEX	11.00,1.45,7.45,10.00
PVR CENTRAL MALL	పంజాగుట్ట - 11.00,7.40,10.30	Cinépolis	ఎ/సి - 11.10,4.50,10.30	ASIAN MULTIPLEX KUKATPALLY	- 11.00,1.50,4.50,7.40	ASIAN SHAH SHAHENSHAH	చింతల్ ఎ/సి - 6.30PM
PVR FROUM MALL	10.15,1.35,4.25,8.00,10.50	Cinépolis ATTAPUR	10.30,1.20,3.40,7.15	ASIAN	అత్తాపూర్ - 1.50,7.45,10.40	ASIAN	10.45,1.50,4.35,7.40,10.20
INOX	ఎ/సి - 2.00,5.20,10.30	Cine Planet	- 10.40,1.50,4.50,7.40,10.30	ASIAN RADHIKA	కాప్రా - 1.50,4.45,7.45	GEETHA ASIAN	10.50,1.45,4.40,7.30,10.20
INOX	కాచిగూడ - 1.15,7.20	MIRAJ	ఎ/సి - 10.45,4.15,11.00	ASIAN	దిల్‌సుఖ్‌నగర్ - 9.00	SVC	ప్రతిమ ఎ/సి - కరీంనగర్

జ్యోతి 70 ఎంఎం ఎ/సి - ఆర్సీపురం 11.00,2.00,6.00,9.00

రంగ 70 ఎంఎం ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00

అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌస్ 11.00,2.00,6.00,9.00

స్వప్న కాంప్లెక్స్ 70 ఎంఎం ఎ/సి - కాటేదాన్ 11.15,6.00PM

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00,6.00,9.00

రాజ్యలక్ష్మి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00

సంపూర్ణ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15

నాగేంద్ర - కర్మన్ ఘాట్ 12.00,3.00,7.00,10.00

సెలక్ట్ 70 ఎ/సి - మచ్చబొల్లారం 12.00,3.00,7.00,10.00

వరంగల్

జెమిని కాంప్లెక్స్ - వరంగల్
విజయ ఎ/సి - హన్మకొండ
అరవింద్ కళామందిర్ - నర్సంపేట
ముకుంద్ - మహబూబాబాద్
స్వర్ణ కళామందిర్ - జనగాం

ఖమ్మం

శ్రీనివాస - ఖమ్మం
మహేశ్వరి - కొత్తగూడెం
విజయభాస్కర్ - భద్రాచలం
బాలాజీ ఎ/సి - సత్తుపల్లి
సీతారామ - ఇల్లందు
వెంకటదుర్గ - అశ్వరావుపేట
లక్ష్మీశ్రీనివాస ఎ/సి - మధిర
సత్యభాస్కర్ - మణుగూరు

కరీంనగర్

మమత - కరీంనగర్
శ్రీరామా - జగిత్యాల
ఊర్వశి - గోదావరిఖని
నటరాజ్ ఎ/సి - సిరిసిల్ల
సాయికృష్ణ - మెట్‌పల్లి
అన్నపూర్ణ - జమ్మికుంట
సంగీత - పెద్దపల్లి
శివరామకృష్ణ - వేములవాడ
కిన్నెర ఎ/సి - కోరుట్ల
నటరాజ్ - హుజూరాబాద్

నిజామాబాద్

నటరాజ్ - నిజామాబాద్
దర్శన్ ఎ/సి - కామారెడ్డి
బృందావన్ - ఆర్మూర్

మహబూబ్‌నగర్

వెంకటేశ్వర - మహబూబ్‌నగర్
సాయిరాజా - షాద్‌నగర్
శ్రీరామ ఎ/సి - వనపర్తి
వెంకటేశ్వర - గద్వాల్
శ్రీ రమణ - నాగర్‌కర్నూలు
సత్యలక్ష్మి - అచ్చంపేట
మనోహర్ - నారాయణపేట
భువనేశ్వరి ఎ/సి - ఐజా

నల్గొండ

తిరుమల - నల్గొండ
శ్రీనివాస - మిర్యాలగూడ
శ్రీనివాస - కోదాడ
వసుంధర - భువనగిరి
నవ్య - సూర్యాపేట
రామకృష్ణ - నకిరేకల్
సాయిబాబా - హుజూర్‌నగర్
అంజిరెడ్డి - చౌటుప్పల్
వెంకటేశ్వర - దేవరకొండ

ఆదిలాబాద్

నటరాజ్ 70 - ఆదిలాబాద్
వెంకటేశ్వర - మంచిర్యాల
రామకృష్ణ - బెల్లంపల్లి
తిరుమల - నిర్మల్

మెదక్

సాగర్ 70 ఎ/సి - మెదక్
గంగినేని ఎ/సి - మెదక్
మోహన్ - జహీరాబాద్
వెంకటేశ్వర - సిద్దిపేట
సీతారా ఎ/సి - సంగారెడ్డి
యాదగిరి ఎ/సి - గజ్వేల్

రంగారెడ్డి

శాంతమహల్ - తాండూర్
Fully Renovate with 2k Digital Projection
శైలజ ఎ/సి - వికారాబాద్
లక్ష్మి ఎ/సి - శంకర్‌పల్లి
సాయికృష్ణ ఎ/సి - పరిగి

రాయచూర్

పూర్ణిమ - రాయ్‌చూర్
శరణుభస్వేశ్వర - సింధనూర్
శరణుబసవేశ్వర - మాన్వి
పద్మావతి - కర్టగి

GLOBAL CINEMAS

SUPER DUPER HIT...
నేడే చూడండి



దేవి 70 ఎంఎం ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.15,5.45,9.15

వెంకటాద్రి 70 ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

ASIAN LAXMIKALA CINEPRIDE లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 11.30,2.30

PVR FROUM MALL ఫోరమ్‌మాల్ - కూకట్‌పల్లి 11.00 AM

T ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.00,2.00,6.00,9.00

ASIAN CINE SQUARE UPPAL సినీస్క్వేర్ మల్టీప్లెక్స్ - ఉప్పల్ 10.30 AM

వెంకటరామ 70 ఎ/సి - వరంగల్

సుందర్ మ్యాక్స్ 70 ఎ/సి - ఖమ్మం

శివ 70 ఎంఎం ఎ/సి - కరీంనగర్

తిరుమల (విఆర్‌డిఆర్) - సూర్యాపేట

శకుంతల 70 ఎంఎం ఎ/సి - కోదాడ

SBK FILM CORPORATION 9550819036 / 9866177475

MASS.. CLASS.. ALL CENTRES BLOCKBUSTER HIT... విజయవంతమైన 2వ వారం



సుదర్శన్ 35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.15,5.45,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00,6.00,9.00 | SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00 | SVC సంగీత్ - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00

PRASADS 10.00,12.45,3.30,4.45,8.30,11.00
PVR 10.00,1.05,4.10,7.15,10.20
PVR బంజారాహిల్స్ 10.15,7.45,11.00
PVR 10.05,1.25,4.20,7.55,10.50
PVR 10.05,11.05,1.10,4.50,7.55,10.30,11.00
INOX 9.30,12.15,4.30,7.30,10.30

INOX 10.00,1.40,4.15,7.20,10.40
Cinemax AMEERPET 11.30,1.30,7.45,10.45
Cinemax 10.00,4.15,7.30,10.30
Cine Planet 10.30,1.20,4.20,7.20,10.10
Cinépolis 10.15,1.50,4.30,7.10,10.45
Cinépolis 9.45,1.10,3.55,7.55,10.15

Cinépolis ATTAPUR 10.20,1.20,4.10,7.50,10.00
TIVOLI సికింద్రాబాద్ 1.50,7.50,10.40
దిల్‌సుఖ్‌నగర్- 1.30,4.30,7.30,11.00
ఎ/సి - 11.00,6.00,9.15
ASIAN 10.30,1.40,4.20,7.30,10.20
ASIAN కూకట్‌పల్లి - 10.30,4.30,7.20,10.20

ASIAN CINEPRIDE మూసాపేట - 11.30,2.30,6.30,9.30
ASIAN 10.45,1.40,4.20,7.35,10.10
ASIAN RADHIKA 10.45,1.40,7.35,10.15
ASIAN ఎ/సి - 11.15,2.00,6.00
Cinetown సినీటౌన్ - 11.00,6.00,9.15

MULTIPLEX 11.00,1.45,4.45,7.45,10.45
ASIAN చింతల్ - 2.15,9.15
ASIAN శ్రీదేవి మాల్ - హన్మకొండ
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
ఎస్2 సినిమాస్ - వరంగల్

మంజు ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
విశ్వనాథ్ ఎ/సి - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
భ్రమరాంబ - కూకట్‌పల్లి 11.00,2.00,6.00,9.00
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
శ్రీరాములు - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00
పద్మావతి - కాచిగూడ 11.00,2.00,6.00,9.00
SVR శివశక్తి - కాప్రా 11.00,2.00,6.00,9.00
భుజంగ - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
గోకుల్ - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15

శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
శ్రీలత - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00
శ్రీకృష్ణ - ఉప్పల్ 11.15,2.15,6.15,9.15
శ్రీలక్ష్మి కళామందిర్ - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.15,2.15,6.15,9.15
సుష్మ - వనస్థలిపురం 11.00,2.00,6.00,9.00
గెలాక్సి - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00
సాయిరంగ - మియాపూర్ 11.00,2.00,6.00,9.00
BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00

SVసినీపార్క్ - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
స్వప్న కాంప్లెక్స్ ఎ/సి - కాటేదాన్ 11.15,2.15,9.00
సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
జగదాంబ - ఘట్‌కేసర్ 11.00,2.00,6.00,9.00
గణేష్ - శంషాబాద్ 11.15,2.15,6.15,9.15
వెంకటేశ్వర - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
వైజయంతి - నాచారం 11.00,2.00,6.00,9.00
కృష్ణ సినిమా - నాగారం 11.00,2.00,6.00,9.00
శివరంజని - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00
జ్యోతి - ఐడిఎ బొల్లారం 11.00,2.00,6.00,9.00
కృష్ణ సినిమా - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00

SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్ | SVC దేవి ఎ/సి - జనగాం | SVC రామకృష్ణ - షాద్‌నగర్ | SVC నటరాజ్ - నల్గొండ

వరంగల్
రాధిక ఎ/సి - వరంగల్
అశోక - హన్మకొండ
సన్ సినిమా - కమలాపురం
ప్రారంభ చిత్రం
లక్ష్మి - మహబూబాబాద్
భవాని - ఖాజీపేట్
జయశ్రీ - నర్సంపేట్
ఊర్వశి - భూపాల్‌పల్లి
జయ డీలక్స్ - పరకాల
రామకృష్ణ - తొర్రూర్
లక్ష్మి - మర్రిపెడ
శ్రీలక్ష్మి - డోర్నకల్
మహాలక్ష్మి - స్టేషన్‌ఘన్‌పూర్

తిరుమల - ములుగు
బాలాజీ - చేర్యాల
వెంకటేశ్వర - ఏటూరునాగారం
సూర్య కెఎం - నెక్కొండ
తిరుమల - పాలకుర్తి
మోహన్ - కేసముద్రం
నారాయణ - హసన్ పర్తి
లక్ష్మీశ్రీనివాస - ములుగుఘన్ పూర్

ఖమ్మం
వినోద - ఖమ్మం
దుర్గా - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
సాయి బాలాజీ - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామా - మణుగూరు
కళాంజలి - ఇల్లందు
శాంతి - మధిర
సాయిసుమన్ - అశ్వారావుపేట
రఘు పిక్చర్‌ప్యాలెస్ - చర్ల
వాసవి - వైరా
సాయిబాలాజి - నేలకొండపల్లి
శివం ఎ/సి - సారపాక
శ్రీదుర్గ ఎ/సి - బోనకల్
జగదాంబ - వెంకటాపురం

కరీంనగర్
తిరందాజ్ - కరీంనగర్
న్యూఅశోక - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ - సిరిసిల్లా
శ్రీనివాస - పెద్దపల్లి
లక్ష్మి - మెట్‌పల్లి
లక్ష్మి ఎ/సి - కోరుట్ల
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళి డీలక్స్ - జమ్మికుంట
శ్రీరాజ రాజేశ్వర - వేములవాడ
మహేశ్వరి - రాయకల్
శారదా పిక్చర్ ప్యాలెస్ - కమలాపూర్
అన్నపూర్ణ - ముల్కనూర్
వెంకటేశ్వర - హుస్నాబాద్
శ్రీనివాస - చొప్పదండి
వెంకటేశ్వర - కమాన్ పూర్

నిజామాబాద్
విజయ - నిజామాబాద్
ప్రియా - కామారెడ్డి
వెంకటేశ్వర - బోధన్
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
వెంకటేశ్వర - పిట్లం
లక్ష్మి ఎ/సి - ఎల్లారెడ్డి
వెంకటేశ్వర - దర్పల్లి
సుదర్శన్ - భీంగల్
కృష్ణ ఎ/సి - నందిపేట
మహేశ్వరి - బాన్సువాడ
పరమేశ్వర - బిచ్ కుంద

మహబూబ్‌నగర్
తిరుమల - మహబూబ్‌నగర్
శ్రీనివాస - వనపర్తి
శ్రీనివాస - గద్వాల్
బాబా - నారాయణ్‌పేట్
శ్రీనివాస ఎ/సి - జడ్చర్ల
శ్రీసాయిరాం - అచ్చంపేట్
రవి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట
నేషనల్ - కల్వకుర్తి
శివసాయి - ఐజా
వెంకటేశ్వర - కొల్లాపూర్
వెంకటరమణ - మక్తాల్
లక్ష్మి ఎ/సి - కోస్గి

హైటెక్ ఎ/సి - ఆత్మకూర్
రాఘవేంద్ర - దేవరకద్ర
వెంకటేశ్వర - పెబ్బేరు

నల్గొండ
వెంకటేశ్వర - మిర్యాలగూడ
2K Projectionతో ప్రారంభం
కిషోర్ - సూర్యాపేట్
వెంకటేశ్వర - కోదాడ
భద్రాద్రి - భువనగిరి
వెంకటేశ్వర - నకిరేకల్
శ్రీనివాస - హుజూర్‌నగర్
మనోజ్ - దేవరకొండ
శ్రీనివాస - చౌటుప్పల్
సుజనా - చిట్యాల
లక్ష్మి ఎ/సి - మాల్
అచ్చిరెడ్డి - హాలియా
మల్లీశ్వరి - తిరుమలగిరి
వెంకటేశ్వర - వలిగొండ
లక్ష్మి - యాదగిరిగుట్ట
వెంకటరమణ - నేరేడుచెర్ల
తారా సినిమా - మోత్కూరు

ఆదిలాబాద్
మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ - నిర్మల్
బాలాజీ - బెల్లంపల్లి
వెంకటరమణ - కాగజ్‌నగర్
లక్ష్మి ఎ/సి - ఖానాపూర్
తిరుమల - సిసి నస్పూర్
కమల ఎ/సి - భైంసా

మెదక్
సినీమ్యాక్స్ - మెదక్
సీతారామా - సిద్దిపేట
రుక్మిణి - సంగారెడ్డి
జ్యోతి - సదాశివపేట్
మల్లేశ్వరి -జహీరాబాద్
సంతోష్ - గజ్వేల్
వెంకటేశ్వర - జోగిపేట
సాయి డీలక్స్ - నర్సాపూర్
సాయిరాం - రామాయంపేట్
సువర్ణ - నారాయణ్‌ఖేడ్
వెంకటేశ్వర - తూప్రాన్
లక్ష్మి - శంకరంపేట
పావని - వెల్దుర్తి
శ్రీనివాస - దుబ్బాక

రంగారెడ్డి
సినిమ్యాక్స్ - వికారాబాద్
చంద్ర ఎ/సి - తాండూర్
శారదా ఎ/సి - పరిగి
సాయిబాబా - శంకర్‌పల్లి
వెంకటేశ్వర - చేవెళ్ళ

రాయచూర్
పద్మనాభ - రాయచూర్
కనకదుర్గా - గంగావతి
కూడలిసంఘమేశ్వర - సింధనూర్
సవిత - దేశాయ్ క్యాంప్
అపర్ణ 70 ఎ/సి - మాన్వి
ఆనంద్ ఎ/సి - దేవదుర్గ

అనారోగ్యంతో డాక్టర్ విశ్వనాథరావు మృతి



డాక్టర్ వొడితెల విశ్వనాథరావు (ఫైల్)

హుజూరాబాద్ రూరల్, జనవరి 1: సింగాపూర్ గ్రామానికి చెందిన డాక్టర్ వొడితెల విశ్వనాథరావు (72) అమెరికాలో అనారోగ్యంతో సోమవారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. విశ్వనాథరావు నలభై సంవత్సరాలుగా వరంగల్ అర్బన్ జిల్లాలోని కాజీపేటలో నర్సింగ్‌హోం నిర్వహిస్తూ పేదలకు వైద్య సేవలు అందిస్తున్నారు. ఈయనకు వరంగల్ ఉమ్మడి జిల్లాలో మంచి పేరుంది. విశ్వనాథరావు రాజ్యసభ సభ్యులు కెప్టెన్ లక్ష్మీకాంతారావు, మాజీ ఎంపీ స్వర్గీయ వొడితెల రాజేశ్వర్‌రావు సోదరుడు. ఆయన మృతి పట్ల రాష్ట్ర ఆర్థిక, పౌరసరఫరాల శాఖ మంత్రి ఈటల రాజేందర్, మాజీ ఎమ్మెల్యే కేతిరి సాయిరెడ్డి, మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి, తెలుగు రాష్ట్రాల ఓసీ సంఘాల సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలాడి రామారావు, గూడూరి స్వామిరెడ్డి సంతాపం వ్యక్తం చేశారు.

రాష్ట్ర స్థాయి మాస్టర్ అథ్లెటిక్స్‌లో రవీందర్‌కు పతకాలు

కరీంనగర్ స్పోర్ట్స్, జనవరి 1: మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలో జరిగిన 5వ తెలంగాణ రాష్ట్ర స్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీల్లో జిల్లాకు చెందిన కామారపు రవీందర్ ప్రతిభ చాటి పలు పతకాలు సాధిచాడు. డిసెంబర్ 29, 30 తేదీల్లో జరిగిన ఈ పోటీల్లో ఆయన 50 + విభాగంలో 10కే రన్ లో బంగారు పతకం, 800 మీటర్ల పరుగులో బంగారు పతకం, 5000 మీటర్ల పరుగులో రజత పతకం సాధించాడు. 4 ఇన్‌టూ 400 మీటర్ల పరుగులో రజత, 4 ఇన్‌టూ 100 మీటర్ల పరుగులో రజత పతకాలను ఆయన ఆగస్టీన్ రొడ్డ శ్రీనివాస్, సంజీవ్‌లతో కలిసి సాధించాడు. ఫిబ్రవరి 22 నుంచి 25వ తేదీ వరకు కర్ణాటక రాష్ట్రంలోని బెంగళూరులో జరిగే జాతీయ పోటీలకు ఎంపికయ్యాడని మాస్టర్స్ అథ్లెటిక్స్ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు మొగిలయ్య గౌడ్, జిల్లా సంఘ కార్యదర్శి ఎ శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయనను సీపీ కమలాసన్ రెడ్డి, వరంగల్ డీసీపీ పి రవికుమార్ అభినందించారు.



కలెక్టర్, సీపీకి ఉద్యోగుల సంఘం నాయకుల శుభాకాంక్షలు



కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న ఉద్యోగుల సంఘం నాయకులు

టవర్‌సర్కిల్, జనవరి 1: తెలంగాణ ఉద్యోగుల సంఘం కరీంనగర్ శాఖ ఆధ్వర్యం లో సోమవారం కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్, సీపీ కమలాసన్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు జక్కోజు వెంకటేశ్, ప్రధానకార్యదర్శి ఎండీ ఫయాజ్‌అలీ, ఉపాధ్యక్షులు తూము రవీందర్, ఉప్పు సుదర్శన్, రాష్ట్ర కార్యదర్శి కత్రోజు రమేశ్, కార్యదర్శులు మాడూరి ప్రవీణ్, పి సత్యనారాయణ, ఎండీ రఫీ, పెద్దపల్లి జిల్లా ప్రధానకార్యదర్శి మందల లక్ష్మీనారాయణ, సిరిసిల్ల జిల్లా ప్రధానకార్యదర్శి నాగరాజు పాల్గొన్నారు.



సర్పంచే సర్వాధికారి

● నూతన చట్టం కోసం ప్రభుత్వం కసరత్తు ● పదో తరగతి అర్హత ● పార్టీ సింబల్‌పై ఎన్నిక ● మారనున్న రాజకీయాలు



వెల్గటూర్, జనవరి 1: రానున్న రోజుల్లో ప్రభుత్వం 1994 పంచాయితీ రాజ్ చట్టాన్ని సవరించి సర్పంచ్ కు సర్వాధికారాలు ఇచ్చేలా సన్నాహాలు చేస్తోంది. ఇంత వరకు పంచాయితీ రాజ్ చట్టం ప్రకారం సర్పంచ్ కు కొన్ని పనులు మాత్రమే నేరుగా చేసే అవకాశం ఉండేది. 73వ రాజ్యాంగ సవరణ 11వ షెడ్యూల్ 243 జీ అధికరణం ప్రకారం పంచాయితీ రాజ్ వ్యవస్థకు 29 అధికారాలు కల్పించారు. ఈ అధికరణం ప్రకారం గ్రామ పంచాయతీ రాజ్యాంగ సంస్థ అయినప్పటికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా స్థానిక సంస్థలకు సంక్రమించిన 29 అధికారాలు బదిలీ కాలేదు. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలను బలోపేతం చేయడానికి ప్రయత్నిస్తోంది. ఇందులో భాగంగా ప్రభుత్వం పంచాయతీరాజ్ చట సవరణకు పూనుకుంటోంది. రాబోయే నూతన చట్టం ప్రకారం పంచాయతీలోని అన్ని ప్రభుత్వ శాఖలకు సర్పంచే అధిపతిగా ఉండబోతున్నాడు. గ్రామాల్లో భూ కబ్జాల విషయంలో క్రిమినల్ కేసులు పెట్టే అధికారం కూడా సర్పంచ్ లకు ఇవ్వనున్నారు. స్థానిక సబ్ ఇన్‌స్పెక్టర్ కూడా సర్పంచ్ ఆదేశాలు పాటించే విధంగా చట్టం తెస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది.

● ఎన్నికలో మార్పు

ఇప్పటి వరకు పంచాయతీరాజ్ సంస్థల్లో మండల పరిషత్ , జిల్లా పరిషత్ ఎన్నికలు పార్టీ పరంగా నిర్వహిస్తుండగా, పంచాయతీలకు పార్టీ రహితంగా ఎన్నికలు నిర్వహిస్తున్నారు. పార్టీ సింబల్‌పై ఎన్నికలు నిర్వహిస్తే ఎలా ఉంటుందనే విషయాన్ని ప్రభుత్వం తీవ్రంగా యోచిస్తున్నట్లు తెలుస్తోంది. సర్పంచ్ గా ఎన్నిక కావాలంటే కచ్చితంగా వార్డు సభ్యునిగా ఎన్నిక కావాలనే నిబంధన రాబోతోంది. ఎన్నికైన వార్డు సభ్యులు సర్పంచ్ ను, ఉప సర్పంచ్ ను ఎన్నుకునే విధంగా చట్టం తేనున్నారు. సర్పంచ్ అభ్యర్థులకు పదో తరగతి పాస్ అయి ఉండాలనే నిబంధనను తీసుకరానున్నట్లు తెలుస్తోంది. కొత్త పంచాయితీరాజ్ చట్ట సవరణకు సమయం పట్టే అవకాశ ఉన్నందున పంచాయతీ ఎన్నికలు కూడా ఆలస్యం అయ్యే అవకాశం ఉన్నది. 500 జనా భా కలిగిన తండాలు, గ్రామాలను గ్రామపంచాయతీలుగా మార్చాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ప్రతిపాదనలు కూడా స్వీకరించింది. కొత్త గ్రామ పంచాయతీలు, ము న్సిపాలిటీల ఏర్పాటులో విలీనమయ్యే తండాలు, గ్రామాల నుంచి కొంత వ్యతిరేకత వస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం ఆచీతూచి అడుగులేస్తోంది. పంచాయతీలకు గడువు 2018 ఆగస్టు 1తో ముగుస్తోంది. గడువుకు మూడు నెలల ముందు ఎన్నికలు నిర్వహించే వీలు ఉండడం వలన 2018 మే 1 తరువాత ఎప్పుడైనా ఎన్నికలు నిర్వహించవచ్చు. ఒకవేళ గడువులోగా ఎన్నికలు నిర్వహించని పక్షంలో ప్రత్యేకాధికారుల పాలన విధించే అవకాశం ఉంది. కొత్త పంచాయితీరాజ్ చట్టాన్ని రాబోయే బడ్జెట్ సమావేశాల్లో ఆమోదించుకోనున్నట్లు సమాచారం.

● పనితీరు సరిగా లేకుంటే చర్యలు

సర్పంచ్ , ఉప సర్పంచ్ ల పనితీరు సరిగా లేకుంటే చర్యలు తీసుకునే అధికారం ఉండేలా ప్రత్యేక కమిటీని ప్రభుత్వం నియమించనున్నది. ఈ ప్రత్యేక కమిటీ ఆధీనంలో సర్పంచ్ లు పని చేయాల్సి ఉంటుంది. సర్పంచ్ లకు ఈ కమిటీ సలహాలు, సూచనలు చేస్తుంది. ఈ కమిటీ సూచనల మేరకే సర్పంచ్ లు నడుచుకోవాల్సి ఉంటుంది.

● క్యాంపు రాజకీయాలకు అవకాశం

ఇంత వరకు ప్రజలే సర్పంచ్ లను ఎన్నుకునే వారు. ప్రభుత్వం తీసుకరానున్న కొత్త పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం ఎన్నికైన వార్డు సభ్యుల నుంచి వారే ఎన్నుకునే అవకాశం ఉంటుంది. దీని వల్ల గ్రామాల్లో క్యాంపు రాజకీయాలు ఎక్కువగా జరిగే అవకాశం ఉన్నది. ఎవరు డబ్బు ఎక్కువ పెడితే వారే సర్పంచ్ అయ్యే అవకాశాలు ఉన్నాయి. అంతే కాకుండా పార్టీ గుర్తుపై ఎన్నికలు నిర్వహించే వీలున్నందున పల్లె రాజకీయాలు మరింత వేడెక్కనున్నాయి. పార్టీ అభ్యర్థులను గెలిపించుకునేందుకు జిల్లా, రాష్ట్ర నాయకులు రంగం లోకి దిగే అవకాశం ఉన్నది. అంతే కాకుండా లక్షల రూపాయలు చేతులు మారే అవకాశం లేకపోలేదు.

● ఆందోళనలో ఆశావహులు

వార్డు మెంబర్‌లు సర్పంచ్ లను ఎన్నుకొనే విధానం పట్ల కొందరు ఆందోళన చెందుతుండగా మరికొందరు మంచిదే అంటున్నారు. దీంతో గ్రామాల్లో రాజకీయ చిచ్చు రగులుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. క్యాంపు రాజకీయాలకు అధిక మొత్తంలో ఖర్చు చేయాల్సి ఉంటుందని, డబ్బు లేని వారు సర్పంచ్ లుగా ఎన్నికయ్యే అవకాశం ఉండదని ఆశావహులు ఆందోళన చెందుతున్నారు. చీటికి మాటికి అవిశ్వాస తీర్మానం బెదిరింపులకు అవకాశం ఉంటుంది. దీని వలన గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడే అవకాశం ఉందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

● ఎలాంటి సమాచారం అందలేదు...

- రాజన్న, జగిత్యాల డీపీవో



సర్పంచ్ ఎన్నికలు పరోక్ష పద్ధతిలో నిర్వహించాలని ప్రభుత్వం నుంచి ఎలాంటి సమాచారం అందలేదు. పంచాయితీ రాజ్ ఎన్నికలకు సంబంధించి ప్రక్రియ ప్రారంభమైంది. ఓటర్ల జాబితా తయారు చేయనున్నాం. పదో తరగతి నిబంధనపై కూడా ఎలాంటి సమాచారం లేదు. ప్రభుత్వం నిర్ణయం మేరకు ఎన్నికలు నిర్వహిస్తాం.

● డబ్బున్న వారికే అధికారం

- గాజుల సతీష్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు



పరోక్ష ఎన్నికల విధానం ద్వారా డబ్బున్న వారికే అధికారం దక్కుతుంది. గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడే అవకాశం ఉంది. నిధులు, విధులపై స్పష్టత మంచిదే.. అయినా పరోక్ష పద్దతి ఎన్నిక వలన మాటి మాటికి అవిశ్వాసం బెదిరింపులకు లోను కావాల్సి వస్తుంది. గ్రామాల్లో గ్రూపు రాజకీయాలతో అశాంతి నెలకొంటుంది.

● వార్డు సభ్యులకు గుర్తింపు వస్తుంది..

- గుంత సంతోష్, నాయకుడు



సర్పంచ్ ఎన్నికలు పరోక్ష పద్ధతిలో నిర్వహించడం వల్ల వార్డు సభ్యులకు గుర్తింపు వస్తుంది. సర్పంచ్ గా ఎన్నికైన వారికి కాస్త భయం ఉంటుంది. సేవ చేయాలనే జవాబుదారీ తనం పెరుగుతుంది. గ్రామాల్లో పారదర్శక పాలన వస్తుంది. ఎస్సైలు సర్పంచ్ ఆదేశాలు పాటించాలనే నిబంధన సబబు కాదు.

'పల్లె వెలుగుల్లో టిమ్స్ రద్దు చేయాలి'

టవర్‌సర్కిల్: జనవరి 1: ఆర్టీసీలోని పల్లెవెలుగు బస్సుల్లో డ్రైవర్లు టిమ్స్ ద్వారా టిక్కెట్లు ఇవ్వాలనేది అధికారులు రద్దు చేయాలని తెలంగాణ ఆర్టీసీ డ్రైవర్స్ ఫెడరేషన్ అధ్యక్షుడు వీబీ రెడ్డి, కార్యదర్శి జానీలు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. పల్లెవెలుగు బస్సుల్లో టిమ్స్‌తో టిక్కెట్లు ఇవ్వని డ్రైవర్లను డిపో అధికారులు వేధింపులకు గురిచేస్తున్నారని, బదిలీ చేస్తామని బెదిరిస్తున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా అధికారులు ఈ వైఖరిని మార్చుకోకపోతే డ్రైవర్లంతా ఐక్యపోరాటాలకు సిద్ధం అవుతామని తెలిపారు. ఈ విషయంలో ఆర్టీసీలోని పలు యూనియన్లు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం శోచనీయమన్నారు.

డీసీసీ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడిగా రాంచందర్

హుజూరాబాద్, జనవరి 1: హుజూరాబాద్‌కు చెందిన మేకల రాంచందర్‌ను కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడిగా కాంగ్రెస్ కమిటీ జిల్లా అధ్యక్షుడు ఉప్పరి రవి నియమించినట్లు సోమవారం తెలిపారు. ఈ మేరకు టీపీసీసీ అధికార ప్రతినిధి తుమ్మేటి సమ్మిరెడ్డి నియామక పత్రాన్ని అందజేశారు.

కరీంనగర్ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి..

కరీంనగర్ టౌన్, జనవరి1: కరీంనగర్ అన్ని రంగాల్లో అభివృద్ధి చెంది రాష్ట్రంలోనే నెంబర్-1 స్థానంలో నిలువాలని, ప్రజలంతా సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అన్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని కరీంనగర్ ఆయన కార్పొరేటర్లు, టీఆర్ఎస్ నాయకులతో కలిసి సోమవారం తిరుమలలో శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. ఆయన అక్కడి నుంచి ఫోన్‌లో మాట్లాడుతూ కొత్త సంవత్సరం అంతా శుభమే జరగాలని కోరుకున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే వెంట కార్పొరేటర్లు ఏవీ రమణ, బోనాల శ్రీకాంత్, బండారి వేణు, సీతారాంపూర్ సర్పంచ్ జంగిలి సాగర్, టీఆర్ఎస్ నాయకులు చల్ల హరిశంకర్, కర్ర సూర్యశేఖర్, ఒంటెల కృష్ణ ఉన్నారు.


తిరుమలలో ఎమ్మెల్యే, కార్పొరేటర్లు..

ఈవెంట్..

అభివృద్ధి కోసం ఐక్యంగా ముందుకు రావాలి

● సీపీ వీబీ కమలాసన్‌రెడ్డి


మాట్లాడుతున్న సీపీ

కరీంనగర్ క్రైం, జనవరి1: సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు సోదరభావంతో మెదులుతూ ఐక్యంగా అభివృద్ధి కాంక్షతో ముందుకు రావాలని కరీంనగర్ పోలీస్ కమిషనర్ విబి కమలాసన్‌రెడ్డి అన్నారు. శాంతి సామరస్యాలతో సమాజం వర్ధిల్లినప్పుడే సాధ్యమవుతుందన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం కమిషనరేట్ కేంద్రంలోని ఉమేష్‌చంద్ర కాన్ఫరెన్స్‌హాల్‌లో శాంతి, సంక్షేమ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రతినిత్యం నగరం శాంతియుతంగా ఉండాలనే ఉద్దేశంతో శాంతికమిటీని ఏర్పాటు చేశామన్నారు. మతాలకకు సంబంధించి ఎలాంటి చిన్న సంఘటనలు జరిగినీ వెంటనే పోలీసులకు సమాచారం అందించి సమస్య పరిష్కారంలో తమ వంతు పాత్రను పోషించాలన్నారు. సమాజ శ్రేయస్సు కోరే మేధావుల ఆలోచనలను పరిగణలోకి తీసుకొని సందర్భాలకు అనుకూలంగా అమలు పరచాలని సూచించారు. శాంతికమిటీ సభ్యులు నూతనోత్సాహంతో ముందుకు సాగడం అభినందనీయమన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీలు ఎస్ శ్రీనివాస్, పి సంజీవ్‌కుమార్, ఎసీపీలు పి వెంకటరమణ, టి ఉషారాణి, టి కృపాకర్, శ్రీనివాస్, శాంతి కమిటీ సభ్యులు మహమూద్, ఘన్‌శ్యాంఓజా, జనార్ధన్‌రెడ్డి, రమేశ్‌రెడ్డి, మధుసూధన్ రెడ్డి, నిరంజనాచారి, ముర్తుజా, శకుంతల, నదీం, అబ్దుల్, తదితరులు పాల్గొన్నారు.

● పోలీసు క్యాలెండర్ ఆవిష్కరణ...

కరీంనగర్ పోలీస్ అసోసియేషన్ రూపొందించిన 2018 క్యాలెండర్‌ను సోమవారం పోలీసు కమిషనర్ ఆవిష్కరించారు. మల్టీకలర్‌లో రూపొందించిన ఈ క్యాలెండర్‌లో వివిధ రకాల సెలవులు, పర్వదినాలను పేర్కొన్నారు. పోలీస్ అసోసియేషన్ ప్రతినిధులు పోలీస్ కమిషనర్, కరీంనగర్ రేంజ్ డీఐజీ పి ప్రమోద్‌కుమార్‌లను కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీలు ఎస్ శ్రీనివాస్, పి సంజీవ్‌కుమార్, ఎసీపీలు పి వెంకటరమణ, టి ఉషారాణి, టి కృపాకర్, శ్రీనివాస్, అసోసియేషన్ అధ్యక్షుడు ఎం సురేందర్, ఉపాధ్యక్షుడు సిహెచ్ సాగర్, కార్యదర్శి తుల శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్ రవికాంత్, సభ్యులు శ్రీనివాస్, పండరి, మధు, తదితరులు పాల్గొన్నారు.

జంక్షన్లకు కొత్తరూపు

● ట్రాఫిక్ సిగ్నల్ వ్యవస్థ పునరుద్ధరణ


నగరంలోని గీతాభవన్ జంక్షన్

కరీంనగర్ టౌన్, జనవరి 1: స్మార్ట్‌సిటీ, నగర సుందరీకరణలో భాగంగా రోడ్లతోపాటు డివైడర్లు, ఫుట్‌పాత్‌లు, జంక్షన్లను కూడా అభివృద్ధిచేసేందుకు ప్రణాళిక సిద్ధం చేశారు. 2018లో కరీంనగర్ రూపురేఖలు మార్చే విధం గా అభివృద్ధి చేస్తామని నేతలు చెబుతుంటే అందుకు అనుగుణంగా పనులను చేపట్టేందకు అధికారులు కార్యాచరణ రూపొందిస్తున్నారు. ఇప్పటికే నగరంలోని 14.4 కిలోమీటర్ల ప్రధాన రహదారుల విస్తరణ, అభివృద్ధి పనులను వేగవంతం చేసిన అధికారులు, ఫుట్‌పాత్‌లను కూడా నిర్మిస్తున్న విషయం తెలిసిందే. ఈ పనులన్నీ మార్చి, ఏప్రిల్‌లోగా పూర్తిచేయాలని లక్ష్యాన్ని నిరేకధశించడంతో జంక్షన్లనుకూడా ఆధునీకరించేందుకు చర్యలు చేపడుతున్నారు.

● నిట్ విద్యార్థులతో డిజైన్లు

ఇందుకోసం వరంగల్ ఎన్ఐటీ (నిట్) ఇంజనీరింగ్ విద్యార్థులు నగర జీవనశైలిపై అధ్యయనం చేసి జంక్షన్ల విస్తీర్ణాన్ని తగ్గించడంతోపాటు మరికొన్ని కూడళ్ళవద్ద అందంగా జంక్షన్లను అభివృద్ధిచేస్తే బాగుంటుందని, అందుకు అవసరమైనడిజైన్లను కూడా తయారుచేసి నగరపాలక సంస్థకు అప్పగించారు. ఆ డిజైన్లను పరిశీలించిన అధికారుల వాటిలో కొన్ని మార్పులు, చేర్పులు చేసి ప్రస్తుతం ఉన్న జంక్షన్ల విస్తీర్ణాన్ని తగ్గించడంతోపాటు కొత్తవి కూడా ఏర్పాటుచేసేందుకు ప్రణాళిక రూపొందించారు. గతంలో మాదిరిగా ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ సిగ్నల్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. 2012లో అప్పటి కలెక్టర్ స్మితా సబర్వాల్, నగరపాలక సంస్థ కమిషనర్ అమయ్‌కుమార్ నగరసుందరీకరణలో భాగంగా పీపీపీ మోడ్‌లో 13 ప్రధాన కూడళ్లను అభివృద్ధిచేశారు. అప్పటి వరకు ఆయా కూడళ్లలో ఉన్న ట్రాఫిక్ సిగ్నళ్లను తొలగించి రిటైర్డ్ ఇంజనీరింగ్ చీఫ్ పిచ్చయ్య సూచనల మేరకు జంక్షన్ల విస్తీర్ణాన్ని పెంచారు.

● కొత్తగా 25 జంక్షన్లు

ప్రస్తుతం నగరంలో ఉన్న 13 జంక్షన్లతోపాటు కొత్తగా మరో 25 జంక్షన్లను కూడా ఏర్పాటు చేస్తే నగరం సుందరంగా కనబడటమే కాకుండా ట్రాఫిక్ ఇబ్బందులు తొలగుతాయని ఎన్ఐటీ విద్యార్థులు సూచన చేశారు. దీంతో మొత్తం 38 కూడళ్లను ఆధునీకరించేందుకు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. బస్టాండ్ ఇన్‌గేట్, అవుట్‌గేట్, వన్‌టౌన్ పోలీస్ స్టేషన్, కమాన్, బద్ధం ఎల్లారెడ్డి జంక్షన్, ఎన్టీఆర్ విగ్రహం, అల్గునూర్ జంక్షన్, తెలంగాణ చౌక్, టుటౌన్ పోలీస్ స్టేషన్, రాంనగర్ చౌరస్తా, పద్మనగర్ బైపాస్, చింతకుంట బైపాస్, మల్కాపూర్ వై జంక్షన్, శాతవాహన యూనివర్సిటీ, రేకుర్తి, కొత్తపల్లి, వెలిచాల జంక్షన్లు, ఎస్సారార్ కళాశాల, చైతన్యపురి ఎక్స్‌రోడ్, కోర్టు చౌరస్తా, సన్‌రైజ్ హాస్పిటల్ చైరస్తా, మంచిర్యాల చౌరస్తా, ఆదర్శనగర్ రోడ్, ఆదర్శనగర్ టీ జంక్షన్లలో కొత్తగా కూడళ్లు అభివృద్ధి చేయాలని ప్రతిపాదించారు. సుభాష్‌నగర్ టీజంక్షన్, ఎస్టీ హాసటల్, తీగలగుట్టపల్లి టీ జంక్షన్, గాంధీ చౌక్, నాకా చౌరస్తా, బొమ్మకల్ టీ జంక్షన్, దుర్శేడ్, లారీ అసోసియేషన్ చౌరస్తా, క్యాన్సర్ ఆసుపత్రి ఎక్స్‌రోడ్, రాజీవ్ చౌక్, ఫారెస్ట్ ఆఫీస్, ఐటీ జంక్షన్, సెవెన్‌హిల్స్ చౌరస్తాతోపాటు రెండో విడతలో మరికొన్ని జంక్షన్లను కూడా తయారు చేయవచ్చని ఎన్ఐటీ విద్యార్థులు చేసిన సూచనలను పరిగణలోకి తీసుకొని ప్రతిపాదనలను తయారు చేస్తున్నారు. రోడ్డు నిర్మాణ పనులు పూర్తికాగానే డివైడర్లు, ఫుట్‌పాత్‌ల నిర్మాణాల తోపాటు జంక్షనను కూడా అభివృద్ధి చేస్తారు.

● ఏప్రిల్‌లోగా పనులు పూర్తి

ఏప్రిల్ లోగా రోడ్లతోపాటు జంక్షనను కూడా అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ప్రకటించడంతో జంక్షన్లను కొత్త శోభ సంతరించుకుంటుందని భావిస్తున్నారు. జంక్షన్ల అభివృద్ధికి లక్షల రూపాయలను వెచ్చిస్తున్న అధికారులు ఆ తర్వాత వాటి నిర్వహణను గాలికివదిలేయడం, కొద్ది రోజుల తర్వాత డిజైన్లను మార్చడంతో ప్రజాధనం దుర్వినియోగమవుతుందని, ఈసారైనా ప్రజాధనం దుర్వినియోగం కాకుండా నగర సుందరీకరణ పనులు చేపట్టాల్సిన అవసరముందని నగర వాసులు అభిప్రాయపడ్డారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు


కలెక్టర్‌కు మొక్కను అందజేస్తున్న మేయర్ రవీందర్‌సింగ్


డీఐజీ ప్రమోద్‌కుమార్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న సీఐ లక్ష్మిబాబు


కేక్ కట్‌చేసిన జైలర్ విజయ్‌డేని

కరీంనగర్, జనవరి 1 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో సోమవారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. రెవెన్యూ ఉద్యోగుల సంఘం ఏర్పాటు చేసిన కేక్‌ను కలెక్టర్ సర్పరాజ్ అహ్మద్ కట్ చేశారు. జాయింట్ కలెక్టర్ బద్రి శ్రీనివాస్, నగర మేయర్ సర్దార్ రవీందర్ సింగ్, పోలీసు కమిషనర్ కమలాసన్ రెడ్డి, నగరపాలక సంస్థ కమిషనర్ కె.శశాంక, ఆర్డీఓ రాజాగౌడ్, తహసీల్దార్ శ్రీనివాస్, పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్‌కు పుష్పగుచ్ఛాలు, మొక్కలను అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం 2018 క్యాలెండర్‌ను కలెక్టర్ అధికారులు, ఉద్యోగులతో కలిసి ఆవిష్కరించారు.

కరీంనగర్ క్రైం: కరీంనగర్ కమిషనరేట్ కేంద్రంలో వేడుకలు ఘనంగా జరిగాయి. సీపీ కమలాసన్‌రెడ్డి కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. కమిషనరేట్ కార్యాలయం, సిటి స్పెషల్ బ్రాంచి కార్యాలయం, సిటి ఆర్మడ్ రిజర్వ్ హెడ్‌క్వార్టర్స్‌లో జరిగిన కార్యక్రమాల్లో కమిషనర్ పాల్గొన్నారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీలు ఎస్ శ్రీనివాస్, పి సంజీవ్‌కుమార్, ఎసీపీలు పి వెంకటరమణ, టి ఉషారాణి, టి కృపాకర్, శ్రీనివాస్, ఎస్‌బిఐ సంతోష్‌కుమార్, ఆర్ఐలు జానీమియా, మల్లేశం, చంద్రశేఖర్, పోలీసు అధికారుల అసోసియేషన్ ప్రతినిధులు, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

● డీఐజీ కార్యాలయంలో..

కరీంనగర్ రేంజ్ పరిధిలోని పలువురు పోలీసు అధికారులు సోమవారం డీఐజీ పి ప్రమోద్‌కుమార్‌ను కలిసి పుష్పగుచ్ఛాలు అందించారు. డీఐజీ మాట్లాడుతూ వేడుకల సందర్భంగా సమర్ధవంతంగా పని చేశారని అధికారులను అభినందించారు. కార్యక్రమంలో కరీంనగర్, రామగుండం కమిషనర్లు విబి కమలాసన్‌రెడ్డి, విక్రమ్‌జిత్‌దుగ్గల్, సిరిసిల్ల ఎస్పీ విశ్వజిత్ కంపాటి, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

కరీంనగర్ క్రైం: కరీంనగర్ జిల్లా జైలులో వేడుకలను జైలు అధికారులు ఘనంగా నిర్వహించారు. జైలు ఆవరణలో ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో జైలర్ విజయ్‌డేనీ, గొట్టె రామకృష్ణలు కేక్‌కట్ చేసి జైలు సిబ్బంది, ఖైదీలకు స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ జైలర్ బాలకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

కరీంనగర్ కల్చరల్: సోమవారం 2018 నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. డిసెంబర్ 31ని ఎంజాయ్ చేయనివారితోపాటు యువత విందులు వినోదాల్లో మునిగితేలారు. పొరుగు జిల్లాల్లోని ఆధ్యాత్మిక, పవిత్ర పుణ్యక్షేత్రాలను సందర్శించి ఈ యేడంతా శుభాలు ప్రసాదించాలని పూజలు జరిపారు. విదేశాల్లో ఉన్న బంధువులు, స్నేహితులకు శుభాకాంక్షలు చెబుతూ ఆనందంగా గడిపారు.


హైదరాబాద్‌లోని ప్రగతిభవన్‌లో సోమవారం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ తుల ఉమ, టీఆర్ఎస్‌నాయకుడు తుల రాజేందర్ ముఖ్యమంత్రి కేసీఆర్‌ని కలిసి పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

కరీంనగర్, (ఆంధ్రజ్యోతిప్రతినిధి):

దుర్గాభవానీ ఆలయంలో ప్రత్యేక పూజలు

కరీంనగర్ రూరల్, జనవరి 1: నగునూర్‌లోని దుర్గాభవానీ ఆలయంలో పుష్యపౌర్ణమి సందర్భంగా సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పురాణం మహేశ్వర శర్మ పర్యవేక్షణలో అమ్మవారికి పల్లకీసేవ, సహస్రదీపాలంకరణ సేవ, ఉయ్యాల సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



ప్రత్యేక అలంకరణలో అమ్మవారు

రాష్ట్ర సైన్స్ పరీక్షకు సరస్వతీ విద్యావిహార్ విద్యార్థి



కొత్తపల్లి, జనవరి 1: మండలంలోని ఆసిఫ్ నగర్ సరస్వతి విద్యావిహార్ విద్యార్థి గాండ్ల అనూష రాష్ట్రస్థాయి సైన్స్ పరీక్షకు ఎంపికయింది. సోమవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కరస్పాండెంట్ గాజుల తిరుపతి మాట్లాడుతూ గత నెలలో నిర్వహించిన వీవీఎం ఆన్‌లైన్ పరీక్షలో ప్రతిభ కనబరిచారన్నారు. విద్యార్థిని కరస్పాండెంట్ అభినందించారు. జిల్లాస్థాయిలో ఎంపికైన 9 మందిని గోల్డ్‌మెడల్‌తో సన్మానించారు.

'ఇంటింటికి టీడీపీ'..

కరీంనగర్ టౌన్: తెలుగుదేశం పార్టీని బలోపేతం చేసేందుకు రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు జిల్లాలో త్వరలో చేపట్టనున్న ఇంటింటికి టీడీపీ కార్యక్రమాన్ని కలిసికట్టుగా విజయవంతం చేయాలని ఆ పార్టీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా కన్వీనర్, మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు మహ్మద్ తాజొద్దీన్ కోరారు. సోమవారం స్థానికజిల్లా పార్టీ కార్యాలయంలో పార్టీ నగర అధ్యక్షుడు ఆగయ్య ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఆయన మాట్లాడుతూ నగరంలోని సమస్యలను పరిశీలించి, వాటి పరిష్కారానికి కృషిచేస్తూ ప్రజలకు చేరువకావాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు శివరామకృష్ణ, నాయకులు బాలగౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్, రాజేశం, సలీం, హైగ్రీవాచారి, రాజమల్లయ్య, రమేశ్, సదానందం, ఆనందం, నిజాముద్దీన్, వాణి, యూసూఫ్ పాల్గొన్నారు.

జోరందుకున్న వరి నాట్లు

» పొలం పనుల్లో రైతులు బిజీబిజీ » వరి సాగు చేసేందుకు ఎక్కువగా మొగ్గు

మండలంలోని గ్రామాల్లో యాసంగి పనులు మొదలయ్యాయి.. అన్నదాతలు పొలం పనుల్లో బిజీఅయ్యారు.. వరినాట్లు జోరందుకోవడంతో పొలాల్లో వ్యవసాయ కూలీల సందడి కనిపిస్తోంది..



పొలాల్లో నాట్లు వేస్తున్న వ్యవసాయ కూలీలు

కరీంనగర్ రూరల్, జనవరి 1: మండలంలోని గ్రామాలోని రైతులు వరినాట్లు మొదలుపెట్టారు. గత నెల 25న అధికారులు ఎస్సారెస్పీ నీటిని విడుదల చేయడంతో మొగ్దుంపూర్, చెర్లబూత్కూర్, ఇరుకుల్ల, జూబ్లీనగర్, నగునూర్, చామనపల్లిలతో పాటు ఇతర గ్రామాల్లో రైతులు పొలం పనుల్లో బిజీ అయ్యారు. మండలంలో 10 వేల హెక్టార్ల సాగు భూమి ఉండగా ఈ రబీ సీజన్‌లో 71 వేల హెక్టార్లలో పంట సాగు చేస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు.

రబీ సీజన్ పంటలకు ప్రభుత్వం ఏడు తడులకు మాత్రమే సాగు నీరు అందించేందుకు చర్యలు తీసుకోవడంతో రైతులు వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు.

● వరి సాగుకు మొగ్గు..

గత ఖరీఫ్ సీజన్‌లో సాగుచేసిన పత్తి, వరి పంటలకు దోమపోటు, గులాబీ రంగు పురుగు సోకింది. ప్రకృతి వైపరిత్యంతో రైతులు నష్టపోయారు. దీంతో ప్రభుత్వం వ్యవసాయ పనులను ముందుగా ప్రారంభించి పంట నష్టపోకుండా చూసేందుకు చర్యలు తీసుకుంది. రైతులు రబీ సీజన్‌లో ఎక్కువగా వరి సాగుకు మొగ్గుచూపుతున్నారు. ఈ సీజన్‌లో 3,800 ఎకరాలలో సాగు చేస్తారని అధికారులు తెలిపారు. ఇప్పటికే 800 ఎకరాలలో నాట్లు వేశారు. 24 గంటల కరెంట్ ఇచ్చేందు కు అధికారులు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

చింతకుంటలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

కొత్తపల్లి, జనవరి 1: మండలంలోని చింతకుంట శాంతినగర్ షాలోమ్ చర్చిలో సోమవారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గందె మాధవి ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో పాస్టర్ సుధాకర్, క్రిష్టఫర్, పాల్ నాయక్, మాజీ ఎంపీటీసీ మోహన్ చారి, దశ్మిబాయి, శ్రావణ్‌నాయక్ పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న గంధెమాధవి

తెలంగాణ రజక సంఘం జిల్లా అధ్యక్షుడుగా కొమురయ్య



టవర్‌సర్కిల్: తెలంగాణ రజక సంఘం జిల్లా అధ్యక్షుడిగా కరీంనగర్ మండలం ఎలబోతారంకు చెందిన పైడి కొమురయ్య ఎన్నికయ్యారు. సోమవారం తెలంగాణ రజక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పూసాల సంపత్ కుమార్ ఉత్తర్వులు జారీచేశారు.

స్పోర్ట్స్ వార్తలు



జాతీయ స్థాయి పోటీలకు సీఎస్‌కెఐ క్రీడాకారులు

కరీంనగర్ స్పోర్ట్స్, జనవరి 1: ఢిల్లీలోని ఛత్రశీల స్టేడియంలో ఈ నెల 3 నుంచి 7వ తేదీ వరకు జరుగనున్న 63వ జాతీయ స్థాయి జిత్‌కోన్‌డో మార్షల్ ఆర్ట్స్ పోటీలకు జిల్లా కేంద్రంలోని సీఎస్‌కెఐ అకాడమి క్రీడాకారులు ఎంపికయ్యారు. అండర్ 17 విభాగంలో ఎస్ శ్రీకరణ్, ఎస్ మనోజ్, ఎన్ కళ్యాణ్ మోరియా, వి వర్షిత్, బి తరుణ్‌తేజలు, అండర్ 19 విభాగంలో నుస్రత్‌లు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారని కాంటినెంటల్ షోటోకాన్ డో ఇండియా అకాడమి చీఫ్ ఈ శ్రీనివాస్ తెలిపారు. వీరు జాతీయ పోటీలో రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నారని తెలిపారు.



క్రికెట్ పోటీలకు ట్రినిటి విద్యార్థినులు

కరీంనగర్ స్పోర్ట్స్, జనవరి 1: ఉత్తరప్రదేశ్‌లోని బరేలిలో ఈ నెల 3 నుంచి 6వ తేదీ వరకు జరిగే జాతీయ స్థాయి అసోసియేషన్ క్రికెట్ పోటీలకు జిల్లా కేంద్రంలోని ట్రినిటీ జూనియర్ కళాశాల విద్యార్థినులు ఎంపికయ్యారు. ఎంపికైన వారిలో జి.ధనశ్రీ, ఎ.పావని, బి అక్షిత, పి శృతి, శ్రేయో పాండేలు ఉన్నారని ట్రినిటి కళాశాల వ్యాయామ ఉపాధ్యాయుడు ఎం నారాయణ తెలిపారు. వీరిని ట్రినిటి విద్యా సంస్థల వ్యవస్థాపకుడు దాసరి మనోహర్‌రెడ్డి, చైర్మన్ డి ప్రశాంత్‌రెడ్డి, తదితరులు అభినందించారు.

క్రికెట్ పోటీల్లో వాగేశ్వరీ విద్యార్థుల ప్రతిభ

కరీంనగర్ స్పోర్ట్స్, జనవరి 1: విశాఖపట్నంలోని ఆంధ్ర యూనివర్సిటీలో డిసెంబర్ 26 నుంచి 30 వరకు జరిగిన దక్షిణ భారత అంతర యూనివర్సిటీ పోటీల్లో స్థానిక వాగేశ్వరి డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రతిభచాటారు. ఈ పోటీల్లో క్రికెట్ జట్టుకు ప్రాతినిధ్యం వహించిన విద్యార్థులు ఎ సంతోష్‌కుమార్, ఎండి వసీమ్‌లు ప్రతిభ చాటారని ప్రిన్సిపాల్ బి వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. వీరిని కరస్పాండెంట్ బీవీఆర్ గోపాల్‌రెడ్డి, అప్‌టెక్ మేనేజర్ ఎస్‌డి నిజామొద్దీన్, కళాశాల పీడీ గంగయ్య అభినందించారు.

రైతు బజార్ ధరలు



పేరు	కిలో ధర. రూ.
టమాటలు	10.00
బెండకాయలు	40.00
పచ్చిమిర్చి	35.00
బీరకాయలు	60.00
కాకరకాయలు	45.00
ఉల్లిగడ్డ(తెల్లది)	40.00
క్యాబేజీ	40.00
వంకాయలు	30.00
బీన్స్	50.00
దొండకాయలు	40.00
గోరుచిక్కుడు	50.00
కూర అలసంద	30.00
చిక్కుడు కాయలు	55.00
కాలిఫ్లవర్	50.00
క్యారెట్	55.00
గంగవాయిలికూర	20.00
పుల్లకంద	40.00
చామగడ్డ	45.00
పాలకూర	30.00
కొత్తిమీర	40.00
ములగ కాయ	110.00
బీట్‌రూట్	50.00
వెల్లులి	60.00
మటన్ (పొట్టేలు)	500.00

పప్పులు

శనగ పప్పు	60.00
కందిపపప్పు	62.00
పెసరపప్పు	65.00
మినప పప్పు	73.00
గోధుమ పిండి	26.00
గోధుమ రవ్వ	30.00
అటుకులు	38.00
శనగ పిండి	80.00
చింతపండు	135.00
ఎల్లిగడ్డలు	60.00
అల్లం	55.00
చక్కెర	36.00

బియ్యం ధరలు (క్వింటాలుకు రూ.)

రకాలు	పాతవి	కొత్తవి
బీపీటీ	3800	3600
హెచ్‌ఎంటి	4400	3400
స్వర్ణమసూరి	2800	2400
జైశ్రీరాం	4800	3900





-గణేష్‌నగర్

సినిమా

శివ	మిడిల్ క్లాస్ అబ్బాయి
వెంకటేశ్వర	ఒక్క క్షణం
రాజా డీలక్స్	కుటుంబ కథా చిత్రం
సాయిక్రిష్ణ	10
తీరందాజ్	మిడిల్ క్లాస్ అబ్బాయి
శ్రీ తిరుమల	టైగర్ జిందాహై (హి)
మమత	హలో
వెంకటసాయి	2 కంట్రీస్

ప్రతిమ మల్టిప్లెక్స్

స్ర్కీన్-1: ఎంసీఎ మిడిల్‌క్లాస్ అబ్బాయి (తె): 11ఉ, 1.45మ, 7.30రా, 10.15రా, టైగర్ జిందాహై (హి): 4.30సా, **స్కీన్-2:** ఒక్క క్షణం (తె): 11.10ఉ, 2 కంట్రిస్ (తె): 2.10మ, హలో (తె): 5.10సా, 7.45రా, టైగర్ జిందాహై (హి): 10.30రా.

-గణేష్‌నగర్

బ్రాయిలర్ ధరలు



	వెన్‌కాబ్	సుగుణ
ఫారం ధర	108.00	113.00
విత్‌స్కిన్	148.00	162.00
స్కిన్‌లెస్	178.00	190.00
బోన్‌లెస్	390.00	450.00

కోడిగుడ్ల ధరలు

రైతు ధర (100) 420.00
రిటైల్ (100) 480.00

-గణేష్‌నగర్

అత్యవసరం

ఎమర్జెన్సీ	108
సివిల్ ఆసుపత్రి	2243580
ప్రతిమ అంబులెన్స్	2235465
అంతిమ సంస్కార్ అంబులెన్స్	2241208
బ్లడ్ బ్యాంకులు..	
సివిల్ ఆసుపత్రి	2240337
ప్రతిమ మెడికల్ కాలేజి	2216500/2216555
చల్మెడ మెడికల్ కాలేజి	2285565/2285130
సంజీవిని బ్లడ్ బ్యాంక్	2232343
లైఫ్ లైన్ బ్లడ్ బ్యాంక్	2265843
రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంక్	08786451199
	2233077

బంగారం ధరలు

బంగారం
(24క్యారెట్లు) : 30,800
(22క్యారెట్లు) : 28,210
వెండి(కిలో) : 40,100

-గణేష్‌నగర్

గ్యాస్ సమాచారం

భారత్ గ్యాస్ : ఉదయం 8 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు

ఇండేన్, హెచ్‌పీ : ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు. తిరిగి 3 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు

ఏజన్సీ పేరు	ఫోన్ నంబర్లు	ఆన్‌లైన్ బుకింగ్ నెంబర్లు
గంగా(హెచ్‌పీ)	2228274	9666023456
భార్గవి (హెచ్‌పీ)	2240751	9666023456
ప్రశాంత్(ఇండేన్)	2240764	9848824365
నిర్మల(భారత్)	2229144	9440156789
ఓం శ్రీ సాయిరాం(భారత్)	2225222	9440156789
వసుంధర(భారత్)	2259599	9440156781

ఆన్‌లైన్‌లో బుకింగ్ చేసుకునేందుకు అన్ని ఏజెన్సీలలో 24 గంటల సౌకర్యం

-కరీంనగర్, క్రైం

అయ్యప్ప ఆలయంలో పూజలు

చొప్పదండి, జనవరి 1: చొప్పదండిలోని అయ్యప్ప ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని భక్తులు భారీ సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాగా మండల ఆర్డీవో పద్మయ్య, జడ్పీటీసీ సొంబ య్యలతోపాటు గురుస్వామి గొల్లపల్లి శ్రావణ్‌కుమార్, అయ్యప్ప దీక్షాపరులు ఈ కార్యక్ర మంలో పాల్గొనగా పడిపూజను వైభవంగా నిర్వహించారు.

నాడు లక్షల్లో.. నేడు వేలల్లో

- చొప్పదండి మార్కెట్‌లో పడిపోతున్న క్రయవిక్రయాలు
- మొక్కజొన్న మినహా అన్ని సరుకుల దూరం



మార్కెట్‌లో ధాన్యం రాశులు(ఫైల్)

చొప్పదండి, జనవరి 1: చొప్పదండి వ్యవసాయ మార్కెట్‌లో ఒకప్పుడు ధాన్యంతో పాటు ఇతర సరుకులు పోసుకోవడానికి స్థలం సరిపోయేది కాదు. ఐదేళ్ల క్రితం ఒక దశలో మార్కెట్‌ను విస్తరించేందుకు పొరుగున ఉన్న స్థలాన్ని కొనుగోలు చేయాలని పాలకవర్గం భావించింది. ఆ పరిస్థితులు నేడు కనుమరుగ య్యాయి. లక్షలాది క్వింటాళ్ల సరుకులు క్రయ విక్రయాలు జరిగిన చోటే ప్రస్తుతం వేలల్లో మాత్రమే జరుగుతున్నాయి. ధాన్యానికి సంబం ధించి ఐకేపీ కొనుగోలు కేంద్రాల్లో రైతులు వి క్రయించుకుంటుండగా, పత్తి, మొక్కజొన్న, కందులను అధికంగా రైతులు ఈ మార్కెట్‌లో విక్రయిస్తుంటారు. చొప్పదండితో పాటు పొరుగు మండలాలైన జూలపల్లి, ఎలిగేడు, ధర్మారం, వెల్గటూర్, పెగడపల్లి, రామడుగు నుంచి రైతులు తమ దిగుబడులను మార్కె ట్‌కు తీసుకువస్తుంటారు. ధాన్యం మినహా యిస్తే మొక్కజొన్న విక్రయాలు పర్వాలేదనిస్తు ంది. విక్రయాలు లేక మార్కెట్ వెలవెలబోతుం డగా ఆదాయం గణనీయంగా పడిపోతుంది. 2007 నుంచి 2015 వరకు ప్రతి ఏటా ఆదాయ లక్ష్యాన్ని దాటిపోగా, 2016, 2017లో లక్ష్యం సగం కూడా చేరుకోలేదు. 2016లో 3 కోట్ల 76 లక్షల ఆదాయం టార్గెట్‌కాగా నిర్ణయించగా, కేవలం 27.72 శాతం మేరకు కోటి 2 లక్షల 59 వేల ఆదాయం మాత్రమే పొందింది. ఈ సంవ త్సరం కేవలం 49 శాతం మేరకు కోటి 11 లక్షల 76 వేల ఆదాయం లభించగా, మార్చి వ రకు 2 కోట్ల 28 లక్షల టార్గెట్ అందుకోవడం సాధ్యం కాదు. జనవరి, ఫిబ్రవరి, మార్చిలో క్ర యవిక్రయాలు పెద్దగా జరగవు. 2007లో 108 శాతం టార్గెట్ సాధించగా 2008లో 166, 2009లో 104, 2010లో 126, 2017లో 86.46, 2012లో 112, 2013లో 64, 2014లో 122 శాతం టార్గెట్‌ను అధిగమించింది.

సంవత్సరాలల వారిగా కొనుగోలు చేసిన సరుకులు...

సంవత్సరం	సరుకులు(క్వింటాళ్లలో)
2007-08	7,92,297
2008-09	7,43,489
2009-10	6,49,170
2010-11	5,25,575
2011-12	4,47,026
2012-13	6,72,172
2013-14	4,73,412
2014-15	7,97,744
2015-16	2,65,119
2016-17	2,12,991

సంక్షిప్తంగా

డబుల్ బెడ్ రూం ఇళ్లు పేదలకు వరం

- ఎమ్మెల్యే బొడిగె శోభ



భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే

రామడుగు, జనవరి 1: డబుల్‌బెడ్ రూం ఇళ్లు పేదలకు వరమని ఎమ్మెల్యే శోభ అన్నారు. రామడుగు మండలం గోపాల్‌రావుపేటలో సోమవారం డబుల్‌బెడ్ రూం ఇళ్ల నిర్మా ణానికి భూమి పూజ చే శారు. గ్రామంలో మొదటి విడత 20 మం ది లబ్ధిదారులను ఎంపిక చేశామని రెండో విడతో మరో 28ఇళ్లకు మంజూరు వచ్చిం దన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మార్కొండ కిష్టారెడ్డి, మార్కెట్ చైర్మెన్ పుడురి మణెమ్మ, సర్పంచ్ దాసరి సత్తమ్మ, ఎంపీటీసీ దాసరి లక్ష్మీ ఉప సర్పంచ్ రాజు తహసీల్దార్ ముబీన్ అహ్మద్ పాల్గొన్నారు. గోపాల్‌రావుపేట పీహెచ్‌సీలోని వైద్యు లను ఇబ్బందులకు గురిచేస్తే రోగులకు సరై న వైద్యం అందదన్నారు. వైద్యులను ఇబ్బం దు లకు గురిచేయవద్దని సూచించారు.

దుస్తుల పంపిణీ

మండలంలో నూతన సంవత్సర వేడు కలు అంబరాన్ని అంటాయి. గోపాల్ రావుపేటలో సర్పంచ్ దాసరి సత్తమ్మ ఆధ్వ ర్యంలో నిర్వహించిన వేడుకల్లో ఎమ్మె ల్యే బొడిగె శోభ పాల్గొని కేక్ చేశారు. ఎంపీ టీసీ దాసరి లక్ష్మీ ఆధ్వర్యంలో నూతన సం వత్సర వేడుకలను నిర్వహించారు. ఈ సం దర్భంగా దాసరి బానయ్య స్మారకంగా ఆయ న కుమరుడు బాబు 30 మంది నిరు పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. అలాగే ఆర్యన్‌ట్రేడర్స్ ఆధ్వర్యంలో నూతన సం వత్సర వేడుకలు నిర్వహించి స్వీట్లు పంపిణీ చేశారు. అన్ని గ్రామాల్లో వేడుకలను నిర్వ హించి సంబరాలు చేసుకున్నారు.

నూతన సంవత్సర వేడుకలు

రామడుగు(గంగాధర), జనవరి 31: మండలంలో నూతన సంవత్సర వేడు కలు అంబరాన్ని అంటాయి. మండల కేం ద్రంలో మున్నూరుకాపు యూత్, క్రీస్తు సం ఘం ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడు కలను నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో నాయకులు బేతి గంగాధర్, కోల లింగారెడ్డి, వైద భరత్ ,కిరణ్ కుమార్ పాస్టర్ కొలెపాక వినోద్, కొలెపాక స్వామి పాల్గొన్నారు.

ఎంపీటీసీ స్థానాలకు మూడు నామినేషన్లు

రామడుగు:(గంగాధర), జనవరి 1: మండలంలోని రెండు ఎంపీటీసీ స్థానాలకు మూడు నామినేషన్లు వచ్చాయి. గంగాధర స్థానానికి బీజేపీ నుంచి శ్రావణ కుమార్, ఆచంపల్లి స్థానానికి టీడీపీ అభ్య ర్థిగా నర్సింగ గోజు సతీష్ రంగా చారి ,స్వంతంత్ర అభ్యర్థిగా కోనబోయిన లక్ష్మన్‌లు నామినేషన్లు వేశారు.

నవోదయ వ్యవస్థాపక దినోత్సవం

చొప్పదండి,జనవరి 1: నవోదయ విద్యా లయ వ్యవస్థాపక దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించగా, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు కేక్‌ను కట్ చేసి సంబరాలను జరుపుకున్నారు. నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్ర మాలు ఎంతగానో అలరించాయి. కార్యక్రమం లో ప్రిన్సిపాల్ మంగతాయారు, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్ర సైన్స్ పరీక్షకు సరస్వతీ విద్యావిహార్ విద్యార్థి

కొత్తపల్లి, జనవరి 1: మండలంలోని ఆసిఫ్ నగర్ సరస్వతి విద్యావిహార్ విద్యార్థి గాండ్ల అనూష రాష్ట్రస్థాయి సైన్స్ పరీక్షకు ఎంపికయింది. సోమవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కరస్పాండెంట్ గాజుల తిరుపతి మాట్లాడుతూ గత నెలలో నిర్వహించిన వీవీఎం ఆన్‌లైన్ పరీక్షలో ప్రతి భ కనబరిచారన్నారు. విద్యార్థిని కరస్పాండెం ట్ అభినందించారు. జిల్లాస్థాయిలో ఎంపికైన 9 మందిని గోల్డ్‌మెడల్‌తో సన్మానించారు.

'ఇంటింటికి టీడీపీ'..

కరీంనగర్ టౌన్: తెలుగుదేశం పార్టీని బలోపేతం చేసేందుకు రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు జిల్లాలో త్వరలో చేపట్టనున్న ఇంటింటికి టీడీపీ కార్యక్రమాన్ని కలిసికట్టుగా విజయవంతం చేయాలని ఆ పార్టీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా కన్వీనర్, మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు మహ్మద్ తాజొద్దీన్ కోరారు. సోమ వారం స్థానికజిల్లా పార్టీ కార్యాలయంలో పార్టీ నగర అధ్యక్షుడు ఆగయ్య ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకు న్నారు. ఆయన మాట్లాడుతూ నగరంలో ని సమస్యలను పరిశీలించి, వాటి పరిష్కారానికి కృషిచేస్తూ ప్రజలకు చేరువకావాలన్నారు.

రబీ సాగుకు రైతుల సన్నద్ధం



రామడుగు, జనవరి 1: మండలంలో రబి సాగుకోసం రైతాంగం సన్నద్ధం అవుతున్నారు. మండలంలో 13వేల హెక్టర్ల వ్యవసాయ భూ ములుండగా రబీలో 11,520 ఎకరాల్లో వివిధ పంటలు సాగుచేయడానికి రైతాంగం సిద ్ధమైయ్యారు. వరదా కాలువ నీటిని విడుదల చేయమని ప్రభుత్వం స్పష్టం చేయడంతో షానగర్, శ్రీరాములపల్లి, కిష్టాపూర్ తదితర గ్రామాల్లో వరి సాగు చాలవరకు తగ్గే అవకాశం ఉంది. వివిధ గ్రామాల్లో వరి మొక్కజొన్నతో పాటు తదితర పంటల సాగు చేయడానికి రైతులు ఇప్పటికే పనులను వ్యవసాయ పనుల్లో బిజిబిజిగా ఉన్నారు. గోపాల్‌రావ ుపేట, గుండి ,చిప్పకుర్తి, లక్ష్మీపూర్ ,దత్తోజీపేట, వెదిర ,వెలిచాలల్లో కొంత మేర వరినాట్లు కూడా పడ్డాయి. మండలంలోని వివిధ గ్రామాలో160 ఎక రాల్లో వరి, 262 ఎకరాల్లో మొక్క జొన్న సాగు చేస్తున్నారు. మండలంలోని చెరు వులు కుంటలల్లో నీరు లేనందున ఆరు తడి పంటలు సాగుచేయాలని వ్యవసాయ అధికారులు చెపుతున్నారు.

ఐదెకరాల్లో వరిసాగు చేశాను

బీనయ్య రైతు,గోపాల్‌రావు పేట



ఐదు ఎకరాల్లో వరి ససాగుచేస్తున్నా.. బావుల్లో నీరు ఇంకిపోతాయనే ఉద్దేశ్యంతో ముందుగానే వరిసాగు సిద్ధమైన వరినాట్లు పడ్డాయి. వ్యవసాయ బావి పై ఆదారపడి సాగు చేస్తున్నా.

ఆరుతడిపంటలు వేసుకోవాలి

ఏవో యాస్మీన్



ప్రస్తుతం మండలంలో తగినంత నీటి వనరులు లేనందున రైతాలు ఆరు తడిపంటలను సాగు చేయాలి. నీరు ఉన్న వారు వరిసాగుచేసుకోవచ్చని, లేని వారు వేరే పంటల సాగు చేయాలి.

అమరులకు దళిత సంఘాల నివాళి



నివాళులర్పిస్తున్న దళిత నాయకులు

సుభాష్‌నగర్, జనవరి 1: మహా రాష్ట్రలోని భీమ్‌గోరేగావ్ వద్ద 1818లో పీష్వాలు మెహర్‌లకు జరిగిన యుద్ధంలో అమరులైన వారికి సోమ వారం దళిత సంఘాల నాయకులు నివాళులర్పించారు. స్థానిక కోర్టు చౌర స్తాలోగల అంబేద్కర్‌విగ్రహం వద్ద నిర్వహించిన ఈ కార్యక్రమంలో అమ రుల స్థూపాన్ని ఏర్పాటు చేసి నివాళుల ర్పించారు. వారు మాట్లాడుతూ శివ నాక్ అనే నాయకుని సారధ్యంలో 500 మంది మహర్ సైనికులు, 250 మంది అశ్వకదళం, 24 గన్నర్లతో కూడిన బెటాలియన్ పీష్వా సైన్యంతో యుద్ధం చేయడానికి సుమారు 150 కిలోమీటర్ల దూరం ప్రయాణించారని తెలిపారు. యుద్ధంలో అమరులైన వారికోసం 1821లో కోరేగావ్ గ్రామంలో యుద్ధం జరిగిన చోట స్థూపాన్ని ఏర్పాటు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు మేడి అంజయ్య, రాష్ట్ర అధ్యక్షుడు నల్లల కనకరాజు, మెండి చంద్రశేఖర్, గంట శ్రీనివాస్, మేడి రాజవీరు, జూనపట్ల స్వామి, మేడి మహేశ్, బొగ్గుల మల్లేశం, అంబటి నర్సింగరావు, గోపాల పాల్గొన్నారు.

జనాభా సిద్ధాంతాలు - భారతదేశ జనాభా



సందీప్ కంభంపాటి
డైరెక్టర్,
డైమెన్షన్స్ కోచింగ్ సెంటర్, గుంటూరు.

పోటీ పరీక్షల ప్రత్యేకం - ఇండియన్ ఎకానమి

జనాభాకు సంబంధించిన సిద్ధాంతాలపై చర్చ అతి పురాతనమైనది. ప్రాచీన తత్వవేత్తలైన కన్‌ఫ్యూషియస్, కౌటిల్యుడు, ప్లేటో, నవీన ఆర్థికవేత్తలైన ఆడమ్ స్మిత్, డేవిడ్ రికార్డో కూడా తమ రచనల్లో జనాభా గురించి ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ప్రస్తావించారు. కౌటిల్యుడు తన అర్థశాస్త్రంలో 'అధిక జనాభా రాజకీయ, ఆర్థిక, సైనిక శక్తికి నాంది' అని పేర్కొన్నారు. కన్‌ఫ్యూషియస్ మాత్రం జనాభా, పర్యావరణానికి మధ్య సమతౌల్యం ఉండాలని సూచించారు. అతడే మొట్టమొదటిసారి Optimum Population ప్రస్తావన తెచ్చారు. ప్లేటో కూడా జనాభా పెరుగుదలపై నియంత్రణ ఉండాలని తెలిపారు. జనాభా సిద్ధాంతానికి ఒక పరిపూర్ణత తెచ్చింది మాత్రం థామస్ రాబర్ట్ మాల్థస్. ఆయన 1798లో Principle of Population అనే వ్యాసంలో జనాభా ప్రతి 25 సంవత్సరాలకు ఒకసారి రెట్టింపు అవుతుందని, తద్వారా ఆహార భద్రత విషయంలో సమస్యలు తలెత్తుతాయని పేర్కొన్నారు. మాల్థస్ ప్రకారం జనాభా గుణశ్రేణిలో పెరుగుతుంటే, ఆహార సరఫరా మాత్రం అంకశ్రేణిలో పెరుగుతుందని తద్వారా తీవ్రమైన కరువుకాటకాలు సంభవించడం ద్వారా జనాభా తగ్గి తిరిగి జనాభాకి, పర్యావరణానికి మధ్య సమతౌల్యం ఏర్పడుతుంది. ఆయన తన వ్యాసంలో జనాభా నియంత్రణకు బ్రహ్మచర్యం, ఆలస్యంగా వివాహం చేసుకోవడం వంటి పద్ధతులను సూచించాడు. తరవాతికాలంలో ఆర్థికవేత్తలు మాల్థస్ సిద్ధాంతాలను తీవ్రంగా వ్యతిరేకించారు. వారిలో కార్ల్‌మార్క్స్ ఒకరు. మార్క్స్ ప్రకారం ఆర్థిక సమ పంపిణీ జరగకపోవడం వల్ల కరువుకాటకాలు ఉద్భవిస్తాయని, అధిక జనాభా వల్ల కాదని పేర్కొన్నారు. అయితే జె.ఎస్.మిల్, కీన్స్‌లు మాత్రం మాల్థస్‌ను సమర్థించారు.

Demographic Transition Theory

ఈ పదాన్ని మొదటిసారిగా వారిన్ థామ్సన్, ఫ్రాంక్ నోట్‌స్టిన్ ప్రయోగించారు. ఈ సిద్ధాంతం ప్రకారం ఒక దేశంలో జనాభా మొదటి దశలో జనన, మరణ రేటు అధికంగా ఉండి జనాభా పెరుగుదల శాతం తక్కువగా ఉంటుంది. రెండో దశలో జననరేటు పెరుగుతున్నప్పటికీ వైద్య రంగంలో వస్తున్న మార్పుల వల్ల మరణాల రేటు తగ్గుతుంది. దీంతో జనాభా విస్ఫోటనం జరుగుతుంది. మూడో దశలో అక్షరాస్యులైన జనాభా పెరుగుదల వల్ల జనన రేటు కూడా తగ్గుతుంది. దీంతో జనాభా వృద్ధిరేటు ఒక సమతౌల్యం పొందుతుంది.



భారతదేశ జనాభా

జనాభపరంగా భారతదేశం ప్రపంచంలో రెండో స్థానంలో ఉంది 2016-17 అంచనాల ప్రకారం భారతదేశ జనాభా సుమారు 132 కోట్లు. 2016 అంచనాల ప్రకారం భారతదేశంలో జననరేటు 19.3 కాగా, మరణరేటు 7.3, 2009 అంచనాల ప్రకారం ఆయుర్దాయం 68.89 సంవత్సరాలు, ఇందులో పురుషుల ఆయుర్దాయం సగటున 67.46 సంవత్సరాలు, మహిళల్లో 72.61 సంవత్సరాలు. 2016 అంచనాల ప్రకారం శిశు మరణరేటు ప్రతి వెయ్యి జననాల్లో 41 మరణాలుగా నమోదయ్యాయి. 2009 అంచనాల ప్రకారం 63.6% జనాభా 15-64 సంవత్సరాల మధ్య వయసున్నవారు. 1998లో భారత జనాభా 100 కోట్లకు చేరుకుంది. కొన్ని అంచనాల ప్రకారం 2022 నాటికి భారత్ జనాభాలో చైనాను మించవచ్చు. 2050 నాటికి భారతదేశ జనాభా 170 కోట్లకు చేరవచ్చు. 2020 నాటికి సగటు భారతీయుడి వయసు 29 సంవత్సరాలని అంచనా. అదే చైనాలో 37, జపాన్‌లో 48 సంవత్సరాలు.

భారతదేశ జన గణన

1871 నుంచి ప్రారంభించి 2011 మధ్య 15 సార్లు భారతదేశంలో జన గణన నిర్వహించారు. దీన్ని కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో Registrar General and Census Commissioner నిర్వహిస్తుంది. ఇందుకోసం Census of India చట్టం చేశారు. 1921 సంవత్సరాన్ని భారతదేశ జనాభా లెక్కల్లో 'The year of great divide' అంటారు. ఆ సంవత్సరంలోనే మొదటిగా మరణాల రేటు తగ్గి జనాభా పెరుగుదల రేటు విస్ఫోటన స్థాయికి చేరుకుంది. 1961-81 మధ్య భారతదేశ జనాభా వృద్ధి రేటు అత్యధికంగా సంవత్సరానికి 2.2%గా నమోదయింది. 2011 జన గణనలో మొదటిసారి బయోమెట్రిక్ విధానాన్ని ప్రవేశపెట్టారు. ఈ జన గణనకు సుమారుగా రూ.2200 కోట్లు ఖర్చు అయింది. 1931 తరవాత మొదటిసారి 2011 జనగణనలో కుల ప్రస్తావన చోటు చేసుకుంది. 2011 గణనలో మొదటిసారి హిజ్రాలను కూడా గణించారు. భారత్ లో 68.84% ప్రజలు గ్రామీణ ప్రాంతాల్లో, మిగిలినవారు పట్టణాల్లో నివసిస్తున్నారు. మతపరమైన గణాంకాన్ని పరిశీలిస్తే హిందువులు 79.80%, ముస్లింలు 14.23%, క్రైస్తవులు 2.30% ఉన్నారు. 2011లోనే మొదటిసారి ఏ మతం కాదు అనే ఒకకొత్త అంశాన్ని చేర్చారు.

- భారతదేశ అక్షరాస్యత - 74.04%
- పురుషుల అక్షరాస్యత శాతం - 82.14%
- మహిళల అక్షరాస్యత శాతం - 65.46%
- అక్షరాస్యతలో మొదటి స్థానంలో నిలిచిన రాష్ట్రం - కేరళ
- అక్షరాస్యతలో చివరి స్థానంలో నిలిచిన రాష్ట్రం - బీహార్
- అత్యధిక జనాభా కలిగిన రాష్ట్రం - ఉత్తరప్రదేశ్
- అత్యల్ప జనాభా కలిగిన రాష్ట్రం - సిక్కిం
- భారతదేశ జనసాంద్రత ప్రతి చదరపు కిలోమీటర్‌కు - 382 మంది.
- జనసాంద్రతలో మొదటి స్థానంలో నిలిచిన రాష్ట్రం - బీహార్(చదరపు కిలోమీటర్‌కు 1102 మంది)
- జనసాంద్రతలో చివరి స్థానంలో నిలిచిన రాష్ట్రం - అరుణాచల్ ప్రదేశ్ (చదరపు కి.మీటర్‌కు 17 మంది)
- లింగ నిష్పత్తి - ప్రతి 1000 మంది పురుషులకు 943 మంది స్త్రీలు
- లింగ నిష్పత్తిలో మొదటి స్థానంలో నిలిచిన రాష్ట్రం - కేరళ(ప్రతి 1000 మంది పురుషులకు 1084 మంది స్త్రీలు), చివరి స్థానంలో నిలిచిన రాష్ట్రం - హర్యాన(ప్రతి 1000 మంది పురుషులకు 879 మంది స్త్రీలు)

స్వాతంత్ర్యానంతరం విద్యా కమిషన్లు

టిఆర్‌టి - 2017

పర్‌స్పెక్టివ్స్ ఇన్ ఎడ్యుకేషన్

ఈశ్వరీభాయి పటేల్ కమిటీ

1977లో జనతా ప్రభుత్వం గుజరాత్ విశ్వవిద్యాలయ వైస్ చాన్స్‌లర్ అయిన ఈశ్వర్‌భాయ్ పటేల్ కమిటీని నియమించింది. ఈ కమిటీ అధ్యక్షతన సెకండరీ స్థాయి విద్యాకోర్సులు, సిలబస్, పాఠ్యపుస్తకాలు సమీక్షించారు.

కమిటీ ముఖ్య సిఫారసులు

- విద్యను నియత, అనియత విధానాల ద్వారా అందించాలి
- విద్యార్థుల వ్యక్తిగత అవసరాలు తీరే విధంగా పాఠ్యప్రణాళికను రూపొందించాలి.
- పాఠ్యప్రణాళిక స్థానిక పరిస్థితుల ప్రకారం తయారు చేయాలి
- మౌళిక పాఠ్యప్రణాళిక కనిష్ఠంగా ఉండాలి
- పని విద్యకు ముఖ్యస్థానం ఉండేలా కొఠారి కమిషన్ సహితం ఆమోదించిన గాంధీజీ రూపొందించిన విద్యా సూత్రాలకు విద్యా విధానంలో ముఖ్య స్థానం కల్పించాలి.
- పిల్లలకు తరగతి గది ఒక్కటే అభ్యసనాధారం కాకూడదు. విద్యా కార్యక్రమాలను పిల్లలు అనేక మార్గాల ద్వారా విషయాలను నేర్చుకునేలా రూపొందించాలి
- సమాజోపయోగ ఉత్పాదక కార్యక్రమాన్ని అమలు చేయాలి
- మాధ్యమిక దశలో SUPW కార్యక్రమాన్ని పటిష్ఠంగా అమలు చేయడానికి ఎన్‌సిఇఆర్‌టి ఫ్రేమ్ వర్క్ సిఫారసు చేసినట్లు వారానికి 3 గంటలు కాకుండా 6 గంటలు కేటాయించాలి.
- విద్యా స్వరూపం ఇలా ఉండాలి
  1) ప్రాథమిక తరగతులు 1 నుంచి 4/5 వరకు
  2) ప్రాథమికోన్నత తరగతులు 4/5 నుంచి 7/8 వరకు
  3) మాధ్యమిక తరగతులు 8/9 నుంచి 10 వరకు
- 1 నుంచి 4/5 తరగతి వరకు టైంటేబుల్ ధృడంగా ఉండనక్కరలేదు
- ఉపాధ్యాయులకు మార్గదర్శక పుస్తకాలను, బోధనోపకరణాలను ఇవ్వాలి
- 1 నుంచి 4/5 తరగతి వరకు హోం వర్క్‌ను నిషేధించాలి.
- విద్యార్థుల్లో స్వీయ అధ్యయన అలవాటును అభివృద్ధి చేయాలి
- స్థానిక అవసరాలకనుగుణంగా పాఠశాల సమయాలను నిర్ణయించాలి
- ఉపాధ్యాయుల లభ్యత, పిల్లల అవసరాలను, ప్రయోగశాల సౌకర్యాలు, ఇతర పరికరాల లభ్యతను బట్టి లెక్కలు, సైన్స్ కోర్సులను రూపొందించాలి
- అలా కానప్పుడు ఈ సబ్జెక్టులకు ప్రత్యామ్నాయ కోర్సులను రూపొందించాలి.
- అనేక సబ్జెక్టులు కలిసి ఉండటం వల్ల 'సోషల్ స్టడీస్' అధ్యయనం భారంగా తయారైంది. అందుకని దీన్ని చరిత్ర, పౌర శాస్త్రం, భౌగోళిక శాస్త్రం, సబ్జెక్టు అంశాలతోనే తయారు చేయాలి. వాణిజ్యశాస్త్రం మనోవిజ్ఞాన శాస్త్రం సబ్జెక్టు అంశాలను ఇందులో చేర్చకూడదు.
- బోధన పరికరాలను తయారు చేయడంపై ఎన్‌సిఇఆర్‌టి దృష్టి సారించాలి. రాష్ట్ర ప్రభుత్వాలకు పరీక్ష బోర్డులకు, పాఠశాలలకు, ఇతర విద్యాసంస్థలకు ఈ పరికరాలను స్వీకరించి వాటిని తమ అవసరాలకు అనుగుణంగా మార్పు చేసుకునే స్వేచ్ఛను ఇవ్వాలి.
- బడిమానివేసిన పిల్లలు మళ్లీ బడిలో చేరేందుకు ఉపయోగపడే బహుళ ప్రవేశ విధానాన్ని అమలు చేయాలి.
- ప్రాంతాల వారీ అవసరాలు గుర్తించి అదనంగా ఉపాధ్యాయులను నియమించాలి.

మాల్కం ఆదిశేషయ్య కమిటీ

ఈ కమిటీని 1977లో నియమించారు. అధ్యక్షుడిగా మాల్కం ఆదిశేషయ్య వ్యవహరించారు. 1978లో నివేదికను సమర్పించారు. దాని పేరు లెర్నింగ్-టు-డు.

కమిటీ ముఖ్య సిఫారసులు

ఉన్నత మాధ్యమిక విద్యా స్థాయి(+2స్టేజి)లో రెండు విధాల విద్యా ప్రణాళికలుండాలి. అవి..

1. సాధారణ విద్యా ప్రణాళిక(General education spetrum)
2. ఔద్యోగిక విద్యా ప్రణాళిక(Vocationalised spetrum)

సాధారణ విద్యా ప్రణాళికలో 15 శాతం సమయాన్ని ఒక భాషాధ్యయనానికి, 15 శాతం సమయాన్ని ప్రతి ఒక్కరు తప్పని సరిగా పాల్గొనే SUPW(Socially Useful Productive Work) ప్రణాళికలో కార్యక్రమానికి కేటాయించాలి.

- 70 శాతం సమయాన్ని సాధారణ విద్యా ప్రణాళికలో ఎలక్టివ్స్‌కు కేటాయించాలి. మొత్తం 16 ఎలక్టివ్స్ ఉంటాయి.
- ఔద్యోగిక లేదా వృత్తి విద్యా ప్రణాళికలో కోర్సు నిర్వహణ ఈ కింది విధంగా ఉంటుంది.

1. ఒక భాషను/అధ్యయనం చేసేలా 15 శాతం సమయాన్ని భాషాధ్యాయనానికి కేటాయించాలి.
2. 15 శాతం సమయాన్ని ప్రతి విద్యార్థి జనరల్ ఫౌండేషన్ కోర్సుకు వెచ్చించాలి
3. 70 శాతం సమయాన్ని వొకేషనల్ ఎలక్టివ్స్‌కు కేటాయించాలి. వొకేషనల్ ఎలక్టివ్స్‌లో రెండు రకాల కోర్సులుంటాయి. అవి
   1) వ్యవసాయ సంబంధిత వొకేషనల్ ఎలక్టివ్స్
   2) వ్యవసాయేతర సంబంధిత వొకేషనల్ ఎలక్టివ్స్

- ఉన్నత మాధ్యమిక పాఠశాల అధికారులు అప్పుడప్పుడు ఈ కార్యక్రమాలను సమీక్షిస్తుండాలి.
- ఈ దశలో విద్యానిర్వహణను సాధారణ విద్యా ప్రణాళికగా, ఔద్యోగిక విద్యా ప్రణాళికగా విభజించడం అనేది ధృడంగా ఉండకూడదు.
- ఎలక్టివ్స్‌ను అందించే స్కూళ్లు మూడు రకాలు...

1. సాధారణ విద్యా ప్రణాళికను అమలు చేసే స్కూళ్లు
2. ఔద్యోగిక విద్యా ప్రణాళికను అమలు చేసే స్కూళ్లు
3. రెండు ప్రణాళికలను అమలు చేసే స్కూళ్లు

- వృత్తి విద్యా కోర్సులను నిర్ణయించి వాటిని నిర్వహించే పాఠశాలలను గుర్తించడానికి వొకేషన్ సర్వేలను చేపట్టాలి.
- మంచి సౌకర్యాలు ఉన్న ప్రస్తుత వృత్తి/సాంకేతిక పాఠశాలలో డబుల్ షిఫ్ట్‌లను నిర్వహించడం ద్వారా, డిమాండ్‌ను బట్టి ఐటిఐ, పాలిటెక్నిక్‌లలో అదనపు కోర్సులను నిర్వహించడం ద్వారా ఉన్న సౌకర్యాలనే ఉపయోగించి వృత్తి విద్యను అమలు చేయవచ్చు.
- గ్రామీణ ప్రాంతాల్లో వృత్తి విద్యావకాశాలు దాదాపు లేకపోవడం వల్ల కొత్త స్కూళ్లను నిర్మించి అవసరమైన సౌకర్యాలను కల్పించాలి.
- 3,4 స్కూళ్లకు కలిపి ఒక కౌన్సెలింగ్, ప్లేస్‌మెంట్ అధికారిని నియమించాలి
- +2 స్థాయిలో వృత్తివిద్య అమలుకు విశ్వవిద్యాలయాలు వృత్తి పూర్వక, వృత్యంతర ఉపాధ్యాయ విద్యా కార్యక్రమాన్ని నిర్వహించాలి.
- పాఠ్య ప్రణాళికను, పాఠ్యపుస్తకాలను నిపుణులైన విద్యావంతులు రూపొందించాలి
- ఔద్యోగిక ఉన్నత మాధ్యమిక విద్యాస్థాయిని పూర్తిచేసిన వారికి అప్రెంటిస్‌షిప్ కార్యక్రమాన్ని నిర్వహించాలి. ప్రభుత్వం ఉద్యోగవకాశాల్లో వీరికి ప్రాధాన్యం ఇవ్వాలి.
- ఈ స్థాయిలో వృత్తి విద్యా కార్యక్రమాల సమన్వయానికి, సహకారానికి, మూల్యాంకనానికి జాతీయ స్థాయిలో జాతీయవృత్తి విద్యా కౌన్సెల్‌ను, రాష్ట్ర స్థాయిలో వృత్తి విద్యా కౌన్సెల్‌ను ఏర్పాటు చేయాలి.



తీగల జాన్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

Jitu Rai is associated with which sports?

General Awareness

1. **The 105th Indian Science Congress (18-22 March 2018) will be held in…**
   1) Jammu 2) Mumbai 3) Mysore
   4) Tirupati 5) Imphal
2. **The 78th session of Indian History Congress (28-30 December 2017) was held in…**
   1) S.V.University, Tirupati
   2) Osmania University, Hyderabad
   3) Jadavpur University, Kolkata
   4) Anna University, Chennai
   5) None of the above
3. **Who has won the World Rapid Chess Championship-2017 by defeating Russia's Vladimir Fedoseev in Riyadh, Saudi Arabia on December 28, 2017?**
   1) Magnus Carlsen
   2) Vladimir Kramnik
   3) Fabiano Caruana
   4) Viswanathan Anand
   5) None of the above
4. **Who is the new President of Liberia?**
   1) Ellen Johnson Sirleaf
   2) George Weah
   3) Emmerson Mnangagwa
   4) Muhammadu Buhari
   5) Jacob Zuma
5. **Who is the Deputy Chief Minister of Gujarat?**
   1) Manish Sisodia
   2) Nirmal Kumar Singh
   3) Sushil Kumar Modi
   4) Keshav Prasad Maurya
   5) Nitinbhai Patel
6. **Name the founder and executive chairman of the world Economic Forum (WEF)?**
   1) Antonio Guterres
   2) Jim Yong Kim
   3) Christine Lagarde
   4) Roberto Azevedo
   5) Klaus Schwab
7. **Which of the following state got the maximum compensation to make up for revenue loss on account of Goods and Service Tax (GST) implementation?**
   1) Andhra Pradesh 2) Telangana
   3) Karnataka 4) Tamil Nadu 5) Kerala
8. **Real Madrid player Cristiano Ronaldo has bagged the Globe Soccer's Best Player for the second year in a row. He hails from which country?**
   1) Switzerland 2) Argentina 3) Brazil
   4) Portugal 5) Germany
9. **Who has been named PETA's Person of the Year by animal rights organization People for Ethical Treatment of Animals?**
   1) Priyanka Chopra
   2) Deepika Padukone
   3) Anushka Sharma
   4) Parineeti Chopra
   5) None of the above
10. **25th National Children's Science Congress (27-31 December 2017) was held in…**
    1) Ahmedabad, Gujarat
    2) Mumbai, Maharashtra
    3) Jaipur, Rajasthan
    4) Bhopal, Madhya Pradesh
    5) None of the above
11. **Who is the next Secretary General of Amnesty International and will succeed Salil Shetty, who currently serves as Secretary General since 2010?**
    1) Kumi Naidoo (South Africa)
    2) Takehiko Nakao (Japan)
    3) Jin Liqun (china)
    4) K.V.Kamath (India)
    5) None of the above
12. **Who is the new President of the Indian Council of Cultural Relations (ICCR)?**
    1) Vinay Sahasrabuddhe
    2) Banwarilal Purohit 3) Vajubhai Vala
    4) P. Sathasivam 5) C.Vidyasagar Rao
13. **Jitu Rai is associated with which sports?**
    1) Badminton 2) Hockey 3) Cricket
    4) Tennis 5) None of the above
14. **Which of the following countries is NOT a member countries of BIMSTEC?**
    1) India 2) Nepal 3) China
    4) Myanmar 5) Bhutan
15. **Who was appointed as Joint Secretary in Prime Minister's Economic Advisory Council (PMEAC)?**
    1) Bibek Debroy 2) Rajiv Kumar
    3) N.K.Singh 4) Sumita Misra
    5) None of these

FOR ALL COMPETITIVE EXAMS



16. **Which of the following country is the biggest producer, as well as the largest consumer and importer of pulses?**
    1) China 2) India 3) Brazil
    4) Russia 5) None of the above
17. **Who is Jai Ram Thakur?**
    1) The Chief Minister of Gujarat
    2) The Chief Minister of Jharkhand
    3) The Chief Minister of Haryana
    4) The Chief Minister of Assam
    5) The Chief Minister of Himachal Pradesh
18. **Who is the author book "Age of Anger: A History of the Present"?**
    1) Salman Rushdie 2) Arundhati Roy
    3) Vikram Seth 4) Pankaj Mishra
    5) None of the above
19. **Which of the following is NOT one of the official languages of United Nations?**
    1) English 2) Chinese 3) Hindi
    4) French 5) Russian
20. **In OPEC, E stands for…**
    1) Economic 2) Energy 3) Exporting
    4) Essential 5) None of the above
21. **Which country uses "Baht" as its currency?**
    1) Japan 2) Thailand 3) South Korea
    4) Malaysia 5) None of the above
22. **Which of the following is related to Chess?**
    1) ATP Rankings 2) FIFA Rankings
    3) ICC Rankings 4) FIDE Rankings
    5) None of the above
23. **Who is Thomas Bach?**
    1) The President of ICC
    2) The President of FIFA
    3) The President of IOC
    4) The President of FIH
    5) The President of FIDE
24. **Find the incorrect pair?**
    (International Organization and Head Quarters)
    1) UNICEF : New York
    2) UNESCO : Paris
    3) UNCTAD : Geneva
    4) UNEP : Nairobi
    5) UNIDO : Brussels
25. **The World Inequality Report 2018 published by**
    1) World Economic Forum
    2) International Monetary Fund
    3) World Bank Group
    4) World Inequality Lab
    5) None of the above
26. **Who is the new Director General of Police of Andhra Pradesh?**
    1) J.V.Ramudu
    2) N.Sambasiva Rao
    3) Dr M.Malakondaiah
    4) R.P.Thakur 5) None of the above
27. **Keoladeo National Park is located in which state?**
    1) Gujarat 2) Rajasthan
    3) Madhya Pradesh 4) Karnataka
    5) None of these
28. **Find the incorrect one?**
    1) National Doctors Day : July 1
    2) National Teachers Day : September 5
    3) National Engineers Day : September 15
    4) National Farmers Day : December 23
    5) National Voters Day : January 26
29. **National Democratic Alliance (NDA) was founded in**
    1) 1998 2) 1999 3) 2000
    4) 2001 5) None of these
30. **Audrey Azoulay (France) is the Director General of …**
    1) United Nations Development Programme (UNDP)
    2) United Nations Environment Programme (UNEP)
    3) United Nations Childrens' Fund (UNICEF)
    4) United Nations Industrial Development Organization (UNIDO)
    5) United Nations Educational, Scientific and Cultural Organization (UNESCO)
31. **National Dairy Research Institute (NDRI) is located in which state?**
    1) Uttar Pradesh 2) Gujarat
    3) Haryana 4) Madhya Pradesh
    5) None of these
32. **Which of the following is not a capital city of a country?**
    1) Buenos Aires 2) Rio de Janeiro
    3) Santiago 4) Caracas 5) Havana
33. **The world's tallest and longest glass bridge has opened in which country?**
    1) Russia 2) China 3) Japan
    4) Brazil 5) None of the above
34. **The National Association of Software and Services Companies (NASSCOM) is a trade association of Indian Information Technology(IT) and Business Process Outsourcing (BPO) industry. The Headquarters of NASSCOM is in…**
    1) New Delhi 2) Mumbai 3) Kolkata
    4) Chennai 5) Bengaluru
35. **Which of the following is NOT an Indian Private Sector Bank?**
    1) Yes Bank 2) Bandhan Bank
    3) IDFC Bank
    4) DBS Bank
    5) DCB Bank



A.Ravi Prakash Reddy
Senior Faculty

36. **Which state became the first state in the country to offer free power to farmers 24 hours a day?**
    1) Andhra Pradesh
    2) Tamil Nadu
    3) Kerala
    4) Karnataka 5) Telangana
37. **Which of the following organization published the 'Crime in India 2016' report?**
    1) Central Bureau of Investigation (CBI)
    2) Central Industrial Security Force (CISF)
    3) National Crime Records Bureau (NCRB)
    4) National Investigation Agency (NIA)
    5) None of the above
38. **Jayant Rikhye is the CEO of…**
    1) HSBC India
    2) Citigroup India
    3) Standard Chartered India
    4) BNP Paribas India
    5) None of the above
39. **The current member countries of World Trade Organization (WTO)?**
    1) 193 2) 189 3) 168 4) 164
    5) None of these
40. **Winter Olympic Games 2018 will be held in**
    1) Vancouver, Canada
    2) Sochi, Russia
    3) Pyeongchang, South Koprea
    4) Tokyo, Japan
    5) None of the above

Answers

1) 5	9) 3	17) 5	25) 4	33) 2
2) 3	10) 1	18) 4	26) 3	34) 1
3) 4	11) 1	19) 3	27) 2	35) 4
4) 2	12) 1	20) 3	28) 5	36) 5
5) 5	13) 5	21) 2	29) 1	37) 3
6) 5	14) 3	22) 4	30) 5	38) 1
7) 3	15) 4	23) 3	31) 3	39) 4
8) 4	16) 2	24) 5	32) 2	40) 3

స్కాలర్‌షిప్స్

న్యూఢిల్లీలోని సెంటర్ ఫర్ కల్చరల్ రీసోర్సెస్ & ట్రైనింగ్ స్కాలర్‌షిప్స్ కోసం దరఖాస్తులు కోరుతోంది.

కల్చరల్ టాలెంట్ సెర్చ్ స్కాలర్‌షిప్ స్కీమ్-2018

స్కాలర్‌షిప్స్ సంఖ్య: 650

జనరల్ స్కాలర్‌షిప్స్: 375, ట్రెడిషనల్ ఆర్టిస్ట్ ఫ్యామిలీస్: 125, ట్రైబల్ కల్చర్/ ఎస్టీ స్టూడెంట్స్: 100, డిఫరెంట్లీ ఏబుల్డ్: 20, క్రియేటివ్ రైటింగ్/లిటరసీ ఆర్ట్స్: 30

స్కాలర్‌షిప్: సంవత్సరానికి రూ.3,600. ప్రత్యేక శిక్షణ ట్యూషన్ ఫీజుల కింద సంవత్సరానికి రూ.9,000 రీయింబర్స్ చేసుకోవచ్చు.

విభాగాలు: మ్యూజిక్, డాన్స్, డ్రామా, పెయింటింగ్, స్కల్ప్చర్, క్రాఫ్ట్స్, లిటరరీ ఆర్ట్స్ ....

దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్

చివరి తేదీ: 2018 జనవరి 31

ఉచిత దరఖాస్తు ఫారం, ఇతర వివరాలకు: CCRT Regional Centre, Opp CII, New Google Office, Madhapur to Kondapur Main Road, Madhapur, Hyderabad - 500084

చిరునామా: Centre For Cultural Resources And Training, Plot No. 15 A, Sector - 7, Dwarka, New Delhi - 110075

వెబ్‌సైట్: www.ccrtindia.gov.in

మున్సిపల్ ఉద్యోగుల

వినూత్న ప్రచారం

▸▸ రోడ్లపై చెత్త వేయకూడదని ముగ్గులు వేసిన సిబ్బంది

కరీంనగర్ టౌన్: స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమంలో భాగంగా నగరపాలక సంస్థ ఉద్యోగులు చెత్తను రోడ్లపై వేయకూడదంటూ వినూత్న ప్రచారాన్ని నిర్వహిస్తోంది. గతంలో రోడ్ల పక్కన చెత్త వేయకూడదంటూ ముగ్గులు వేసిన మున్సిపాలిటీ, జనవరి 1వ తేదీన పలు చోట్ల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూనే చెత్త వేయకూడదంటూ వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకునే ప్రయత్నం చేసింది. 47, 50 డివిజన్లలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ జి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో పలు చోట్ల వేసిన ముగ్గులు ప్రజలను ఆకట్టుకున్నాయి.



నూతన సంవత్సర శుభాకాంక్షలతోపాటు చెత్త వేయకూడదని ముగ్గులు వేసిన సిబ్బంది

రాజన్న క్షేత్రం.. భక్తజన సంద్రం..

వేములవాడ,జనవరి1 : దక్షిణ కాశీ వేములవాడ శ్రీరాజరాజేశ్వర క్షేత్రం సోమవారం నాడు భక్తజనసంద్రంగా మారింది. వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులు ఆలయ కల్యాణకట్టలో తలనీలాలు సమర్పించి ధర్మగుండంలో పవిత్ర స్నానాలు ఆచరించారు. అనంతరం ధర్మదర్శనం, ప్రత్యేక దర్శనం, శీఘ్రదర్శనం క్యూలో ఆలయంలోకి ప్రవేశించి తమ ఇష్టదైవమైన శ్రీరాజరాజేశ్వరస్వామివారిని దర్శించుకుని తన్మయత్వం చెందారు. ఈ సందర్భంగా భక్తులు శ్రీస్వామివారికి ప్రీతిపాత్రమైన కోడెమొక్కు చెల్లించుకున్నారు. ఒకవైపు మేడారం జాతర భక్తులు, మరోవైపు నూతన సంవత్సరం సందర్భంగా రాజన్న దర్శనం కోసం వచ్చిన భక్తులు వెరసి దాదాపు 25 వేలకు పైగా భక్తులు సోమవారం స్వామివారిని దర్శించుకున్నట్లు ఆలయ అధికారుల అంచనా. రద్దీ ఎక్కువగా ఉండడంతో ముందుగా ప్రకటించిన విధంగా లఘుదర్శనం అమలు చేశారు. అభిషేక పూజలను నాగిరెడ్డి మండపంలోని శ్రీసోమేశ్వరాలయంలో నిర్వహించారు. ఏఈవో డి.ఉ మారాణి నేతృత్వంలో సూపరింటెండెంట్‌లు వరి నర్సయ్య, సిరిగిరి శ్రీరాములు, ఈఈ రాజయ్య, డీఈ రఘునందనర్, పరిశీలకులు గుండి నర్సింహమూర్తి, దేవయ్య, రామయ్యశర్మ, విద్యాసాగర్, పీఆర్వో చంద్రశేఖర్ ఏర్పాట్లు పరిశీలించారు.



స్వామివారిని దర్శించుకుంటున్న భక్తులు